Reg. No. H. 373


ప్రథమ అఖిల భారత తెలుగు రచయితల మహాసభ
సందర్భాన వెలువడిన ప్రత్యేక సంచిక


ఆంధ్రప్రదేశ్

సంపుటం 4


మే 1960
వైశాఖం 1882 శక

సంచిక 7





ఆడవేషం హంగామా: హైదరాబాదులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాల (7-4-60) సందర్భంలో జరిగిన ఊరేగింపు విశేషాలలో ఒకటి.



రాష్ట్ర ముఖ్యమంత్రి 1-4-60 న ప్రైజ్‌బాండ్ పథకాన్ని ప్రారంభించారు

ఆంధ్ర ప్రదేశ్

సంపుటి 4 — మే, 1960 — సంచిక 7

వైశాఖం, 1882 శక

విషయసూచిక

1. రెండు కులములు (సి. నారాయణరెడ్డి) 1
2. ఛందస్సు, కవిత్వము (చామర్తి కనకయ్య) 2
3. హైదరాబాదుకు ఇతోధిక పాల సరఫరా 6
4. మధు మాధురి (ప్రణవ శ్రీ) 8
5. సాహిత్య ద్రోణుడు (వ్యాస శ్రీమతి) 9
6. నవలా రచన (త్రిపురనేని గోపీచంద్) 11
7. ఉద్యోగ సాధక కేంద్రాలు 16
8. "అల్లసాని............" (జంధ్యాల వేంకటేశ్వరశాస్త్రి "శాంతిశ్రీ") 19
9. నవ్య సాహితీ సమితి- అఖిల భారత తెలుగు రచయితల మహా సభలు (బోయి భీమన్న, పోతుకూచి సాంబశివరావు) 21
10. శబ్దాశ్రయ హాస్యము- అస్తవ్యస్త పద ప్రయోగము (ముని మాణిక్యం నరసింహారావు) 24
11. వసంత ప్రకృతి (సంపత్కుమార) 29
12. ఆంధ్ర వాఙ్మయము: అందలి కావ్య ప్రక్రియలు (దివాకర్ల వేంకటావధాని) 32
13. 'చంద్రిగాడు' ("మురారి") 38
14. తెలుగు నవల: వాస్తవికత (అడపా రామకృష్ణరావు) 41
15. సాయప వేంకటాద్రి నాయకుడు (బి. రామరాజు) 44
16. శారిక (దాశరథి) 50
17. దేశమూ, మనుషులూ, కవితా! (శ్రీ వాత్సవ) 52
18. కథకుడి అంతరంగికం (బుచ్చి బాబు) 58
19. గుణపాఠము (జి. జాషువ) 64
20. గ్రామ ప్రజల ఆదర్శ కృషి 67
21. ఆదిలాబాదు జిల్లా జలపాతాల నుంచి విద్యుచ్ఛక్తి 68
22. ఆంధ్ర వచన పరిణామము (బొడ్డపాటి కుటుంబరాయ శర్మ) 69
23. జిల్లాల వార్తలు 76
24. రచయితలు 79
25. పాఠకుల లేఖలు 80

ముందు అట్ట:- తెలుగు సాహిత్యం.

వెనుక అట్ట:- వైమానిక దళం కార్నివాల్: 2-4-60న సికింద్రాబాదులో భారతీయ వైమానికదళం 27వ వార్షికోత్సవాలు జరిగినవి. ఆ సందర్భంలో పైనుంచి పడవేసిన మిఠాయిలను ఏరుకుంటున్న పిల్లలు

చందా వివరాలు :

సంవత్సరానికి ... 2 రూపాయల 16 నయాపైసలు.

విడిప్రతి వెల . 18 నయాపైసలు.

Printed and Published by the Director of Information and Public Relations, Hyderabad
[illegible]

కథానికల పోటీ

"ఆంధ్ర ప్రదేశ్" తెలుగు, ఉర్దూ సంచికలకై కథానికల పోటీ నిర్వహించబడుతుంది.

ఒక్కొక్క భాషలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలను పొందిన కథలకు వరుసగా రూ. 200, రూ. 100, రూ. 50 బహుమతులు యివ్వబడుతాయి.

కథలను టైపు చేయించి లేక చక్కని దస్తూరీలో అక్షరాలు తెలిసేట్టు వ్రాసి నాలుగు ప్రతులలో పంపాలి. అవి స్వతంత్ర రచనలయి ఉండాలి, అనువాదాలు, అనుసరణలు అంగీకరించబడవు. కథ స్వతంత్ర రచన అనీ, అది మరెక్కడా ప్రచురించబడలేదని తెలిపే రచయిత సర్టిఫికెట్టు కథతో పాటు జతచేసి పంపబడాలి.

కథ 4,000 మాటలకు మించ కూడదు. ఇతివృత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఏదో ఒక జిల్లా జీవితానికి సన్నిహితమయి, స్థానిక సంప్రదాయాలకు సంబంధించి ఉండాలి.

ఈ విషయంలో యిందు నిమిత్తం నియమించబడిన సంఘం నిర్ణయమే తుది నిర్ణయం.

కథల సమర్పణకు 1960 జూన్ 15 తేదీ ఆఖరురోజు, ఆ తేదీ తరువాత వచ్చే కథలు పరిశీలించబడవు.

రచయిత పేరు, పూర్తి చిరునామా విడిగా ఒక కాగితంపై వ్రాయబడాలే గాని కథ ప్రతులలో యెక్కడా ఉండకూడదు.

పోటీకి పంపే కథలను ఆంధ్ర ప్రదేశ్ సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టరు, హైద్రాబాద్-1. చిరునామాకు పంపాలి.

'రెండు కులములు'

— సి. నారాయణరెడ్డి

స్వార్థ పూజలకై కులమ్ములు
సాధనములైనవి ఇటీవల.
చెట్టు పేరున కాయలమ్ముట
సిగ్గు చేటగునట్టి కార్యము.

కులము పేరున తెలివితేటల
విలువ కట్టుట వెర్రితనమగు.
పంచములలో నాడు నేడును
బ్రహ్మవేత్తల చూడ బోరా?

కవుల గూడ కులాల వారిగ
గణన సేయుట బుద్ధి మాంద్యము.
వెన్నెలందే కులమొ తేల్చిన
వెన్క కవులది తేల్చవచ్చును.

తొల్లి నాళుల లక్ష్యసిద్ధికి
సారమైనది వర్ణ పద్ధతి.
పసితనమ్మనగల పవిత్రత
పండు వయసున నుండునామరి?

మన 'మహాకవి' చెప్పినట్లుగ
'మంచి చెడ్డలు రెండె కులములు.'
రెంటి లోపల మంచినే గు
ర్తించు వారే అగ్రవర్ణులు.

——'సమదర్శనం' నుంచి

ఛందస్సు - కవిత్వము

— చామర్తి కనకయ్య

"అపాదః పద సంఘాతో గద్యం పద్యం చతుష్పదమ్"- పాదరహితమయిన పదముల సమూహము గద్యము. నాలుగు పాదముల 'నియతి' ఉన్నచో పద్యము. పద్యము నియమబద్ధమయిన ఛందోరూపము. భావాను బంధియైన అక్షరముల నాశ్రయించుకొన్న నాదము యొక్క గతియే ఛందస్సు.

ప్రాచీనులు సల్పిన మంత్ర గానము తొలుత ఛందోబద్ధమగు ఋక్కుల రూపమున నుండి రానురాను పద్య వృత్త గేయ రూపములుగా పరిణమించినది. షడంగములలో ఛందస్సొకటి. ఛందస్సనిన వేదమను అర్థమున్నది. జానపదుల గీతములను పరిశీలించినచో అందుకూడ ఛందోరీతి పాటింపబడినది.

ఆదికవి వాల్మీకి వదనము నుండి శోకము ఛందోబద్ధమగు 'అనుష్టుప్' శ్లోక రూపమున అప్రయత్నముగ వెలువడెనని. అట్టి 'అనుష్టుప్' ఛందముయొక్క ప్రస్తారములే అనంతములైన ఛందములగుచున్నవని చెప్పుదురు.

ఛందో నియమమును పాటించిన ప్రతిపద్యము కవిత్వము కాదు. కవిత్వము పద్యరూపముననే ఉండవలెనని 'షాస్పక్ మలామ్' అను నతడు వాదించుచు ఛందస్సు సహజముగనే ఉండవలెను కాని 'సృష్టము' కాకూడదనెను. (The cover of poetry like the poet, is born not made) ఆంగ్ల కవులలో పలువురు ఛందో నియమము పాటించిన పద్యము, కావ్యమునకు ముఖ్యమని కావ్యమునకు ప్రత్యేక వైలక్షణ్యము నాపాదించు గుణములలో పద్యము, ఛందస్సు ప్రధానములనిరి. అరిస్టాటిలు, వర్డ్సువర్తు మొదలగు వారు కావ్యమునకు పద్యము ప్రధానము కాదనినారు. "ఛందస్సు వినాకవిత్వము ఉండవచ్చును" అని కార్లయిల్ అనినాడు. అట్లనుటలో ఛందస్సు కవిత్వము వ్రాయుట కవరోధముగా నిలుచునేమో యను భయము మాత్రమే కనుపించుచున్నది. కాని తదన్యము గోచరించుట లేదు. నిజమయిన కవితకు ఛందస్సు ఎంతమాత్రము అవరోధము 'అభ్యంతరము కాజాలదు.

కవిత్వమునకు ఛందస్సు విధిగా నుండవలెను. అది ఏ ఛందస్సయినను కావచ్చును. ఔచిత్యము నెఱిగి ఏ ఛందస్సును పాటించినను కవిత్వమున అంగీకార్యమే. కవిత్వమనిన అన్నిటి కూడిక. కవిత్వము సంపూర్ణమయినది. కవిత్వము లేని ఛందస్సు అపరిపూర్ణము. కవిత్వము 'అంగి' ఛందస్సు 'అంగము' ఒకటి ఆధారము, మఱి యొకటి అధేయము.

నాద సహితమయిన దేనియందైనను ఛందస్సుండును. ఛందస్సు ఒకరేర్పరచునదే కాదు. అది తానై ఏర్పడును కూడ. మన మొక్కొక్కసారి మామూలుగా మాట్లాడుకొనునప్పుడు మనకు తెలియకనే విచిత్రముగా కొన్నికొన్ని పదములు ఒకచో వచ్చి చేరుటచే చిత్రమైన ఛందోబద్ధమేర్పడి మనము మాట్లాడు మాటలకు ప్రత్యేకమయిన వేగము. ఆ వేగముతో ననుప్రాణితమయిన 'నాదము' ఏర్పడి ఒక చక్కని మేళనము (Tune) కుదిరి ఛందోబద్ధమయిన రచనను మించి అందముగా పరువెత్తును. ఆ సమయమున ప్రయత్నపూర్వకముగా ఛందస్సును పాటించినామా! లేదు. అయినను అది ప్రకృతి సిద్ధముగా సిద్ధించినది. కొందరు శుద్ధ వచనము వ్రాసినను అది ఛందోబంధమయిన పద్యమువలె పరువులు తీయును. అందలి పదముల కూర్పు ఛందస్సహితమైనది.

చంపకమాల, శార్దూలము, సీసము, గీతము, కందము ఇవి మాత్రమే ఛందస్సా?— కాదు. నేటి అభ్యుదయ నవ భావుకుల అధినాయకుడగు శ్రీ శ్రీ "ఛందో బందోబస్తులు ఛెట్ పట్ మని తెంపేస్తా"నని "ఛందస్సు సర్ప పరిష్వంగము విడలి వడిపడిగా వెలువడినై నా యెడ నడుగిడినై''..... (కవితా ఓ కవితా!) అంటూ తన ఆవేశమున కనుగుణమైన ఔచితీ రుచిరమయిన అందమగు మాత్రారీతి ఛందస్సులోనే పలుకుచున్నాడు.

సూర్య చంద్రగణముల కనుగుణముగ మాత్రా ప్రధానములయిన ఛందోరీతులున్నవి. వీని ప్రస్తారము విశేషముగ నుండును. ఈ మాత్రా ఛందములు పద్యము యొక్కయు, పాట యొక్కయు లక్షణములు కలిగియుండును. పాటకు ముఖ్యమయిన గతి వైభవము నడక సొంపు హాయియే గాక పద్యములందు లభించు అర్థ వ్యాప్తి, వైవిధ్యము కూడ పై మాత్రాచ్ఛందో నిబద్ధమయిన రచనములందు మనకు గోచరించును. దీనినిబట్టి ఛందస్సహితమయిన గానమే పద్యము, కవిత్వము అని నిర్ధారణయగుచున్నది.

శ్రీ శ్రీ విరచితమయిన ప్రశస్తోజ్జ్వల కావ్య ఖండికగా పేర్కొనదగిన "మరో ప్రపంచం" గీతములో తాళలయాన్వితమయిన ఒక విశిష్ట మాత్రాచ్ఛందోరీతి పాటింపబడెను. ఒకప్పుడు ఆయనే విశదీకరించినట్లు 'భజ గోవిందం, భజ గోవిందం, భజ గోవిందం మూఢమతే'' అనుదాని ననుసరించి కొలది మార్పులతో మరో ప్రపంచ గీతమును వ్రాయుటలో నతనికి తెలిసియో తెలియకయో ఉపయోగించెను. ఛందస్సు పాటింపవలెనని అనుకొనక పోయినను అది అనివార్యమయినది.

ఎప్పటికప్పుడు గణములు సరిపడినవో లేదో చూచుకొను దురవస్థయే ఉన్నచో నిక కవిత్వము వ్రాయుట సాధ్యమా? ఎంత భావ తైక్ష్ణ్యము లేనిది వాల్మీకి సంబంధము లేని క్రౌంచము విషయమయి తనలో జనించిన కరుణ నినాలోచితముగ పద్యః కావ్యముగ పలుకగలిగియుండును. ఆంగ్ల కవి 'కొలరిడ్జి' కూడ తానొక రాత్రి కలలో గాంచిన విషయములను ఏ ప్రయత్నము లేకుండ నిద్దుర మంచము నుండి లేచుచు కావ్యముగా వ్రాసినాడట (అదే 'కబ్లాఖాన్' కావ్యము) ఇట 'కొలరిడ్జి' గాని అట వాల్మీకి గాని అప్రయత్నముగ పద్యమునో శ్లోకమునో చెప్పినారనిన ఇదివరలో స్థిరపడియున్న ఒక ఛందోబంధమును (ప్రక్రియను) ఆశ్రయించి తద్వారా వెలువరించినా రనవలెను. వాల్మీకి తాను 'అనుష్టుప్' ఛందస్సునే పాటింపవలెనని అనుకొనకపోయిన పోవచ్చును. అనుకొనక పోయినను సిద్ధమయిన దానిని పాటించుట అనివార్యమయినది కదా!

సాధారణముగా కవి తాను ఉత్పలమాలనో, తేటగీతినో, కంద పద్యమునో వ్రాయుచున్నానను భావ మాతనిలో పని చేయకున్నను ఆ 'ప్రక్రియ'ను గూర్చిన 'స్పృహ' ఉండును. వృత్తముల నాశ్రయించిన బాగుండునా, జాత్యుపజాతుల నాశ్రయించిన మేలా? ఏది ఉచితముగా నుండును? అను ప్రశ్నలకు వ్యవధికూడ ఔచితీ దృష్టి కలవాని కవసరమగును.

ఒక 'భంగి'లో నొక భావమును చెప్పిన నొక యందము వచ్చును. భంగ్యంతరమున మరియొక భావావేశమున కాకృతి కల్పించుటలో ప్రత్యేకత సిద్ధించును. ఒక్కొక్క 'భంగి' యందొక్కొక్క ప్రత్యేకత కలదు. దీనిని ఆంగ్ల ఛందో లాక్షణికులు, విమర్శకులు 'ఫారమ్' అనినారు. ఈ 'ఫారమ్' అనుదానికి స్పష్టమయిన సమగ్రమయిన అర్థమును చెప్పలేము. ఇది ప్రకరణమునుబట్టి భిన్నభిన్నములగు నర్థముల నిచ్చుటయేగాక వివాదాస్పదముగా కూడ కనిపించుచున్నది. ఛందస్సంబంధిగా దీనినే యర్థములో వాడినను సమర్థనీయమే.

ఈ "ఫారమ్" ను మనము రూపము, ఆకృతి, మూర్తి, ఛందోబంధము, అనుటకంటే 'ప్రక్రియ'గా వ్యవహరించిన బాగుండునేమో! కవి తన భావమును చంపకమాలలో చెప్పవలెనా శార్దూల విక్రీడితములో క్రీడింపజేయవలెనా యని యోచించినాడనుకొందము. ఆయా ఛందోబంధము లాతనికి రూప సహితములు స్పష్టములైనను అతడప్పటికింక నేదియు చేపట్టలేదు కనుక అవి యాతనికప్పటికి రూప రహితములు, అస్పష్టములే యగును. ఆయా వృత్తములలో నాతడెన్నియో మారులు వ్రాసియుండవచ్చును. అతనికా 'ప్రక్రియ' కొట్టిన పిండి నల్లేరు మీది బండియయి ఉండవచ్చును. దాని ద్వారా పలుకనంత కాలము అవి తెలియని వానిగనే భావింపవలెను.

ఒకే భావమును కవులిద్దరు వేరువేరు వృత్తములలో వ్రాసినను, ఒక కవి అదే భావమును వేరువేరు వృత్తములలో వ్రాసినను వేరు ప్రత్యేకత దానిదే! శయ్య, రీతి పాక

ముల సంగతి యటుంచిన ఛందోబంధములోని వైలక్షణ్యమే కొంత అందులకు కారణమగుచున్నది. ఒకే వృత్తములో ఒకే భావమును కవులిద్దరు వ్రాసిన రెండు పద్యములను పోల్చి చూచిన పై విషయము విశదమగును. నన్నయగారు "విపరీత ప్రతిభాషవేమిటికి.—పద్యములో—" సాంద్ర పరాగ ప్రసరంబు చందనము చంద్రజ్యోత్స్నయున్" వలె పుత్రగాత్ర పరిష్వంగ సుఖము జీవులకు హృద్యమనెను. నన్నయగారి ననుసరించిన ఆంధ్ర పురాణ కర్త శ్రీ మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రిగారు నన్నయగారివలె మత్తేభ వృత్తమున అదే భావమును- "నీతీయని కోర్కె చంద నము పూయం జంద్రికల్వోయు నెమ్మన మెంతేఁదనివోయె" ననుటలో భావ విషయమున నన్నయగారికి మెరుగుపెట్టుటే గాక ఒకే వృత్తములో వైలక్షణ్యమును సాధించినారు.

ఒకే భావము ఒకే వృత్తములో ప్రక్రియలో అనేక గతముగా ననేకులగు కవులచే వ్రాయబడినప్పటికిని క్రియా రూపముగా గుణరూపముగా నొకేవిధముగా నుండును. ఒక 'వృత్తము' లో చెప్పినను దేని కది ఆ 'వృత్తము' తన ఆకృతిని కల్పించుకొనుటలో తనను తను విడంబించుకొని, విస్తీర్ణతను ప్రకటించుకొను టలో ప్రత్యే కతను పొందును.

కవి తనభావములకు కవితారూప (Poetical Shape) మిచ్చినాడందుము. 'షేప్ 'అనిన రూపమునిచ్చుట లేక ఆకృతిని కల్పించుట యగును. అయిన 'ఫారమ్'(ప్రక్రియ) ఏమగును?—రెండును ఒకటే. కవి తన భావములను ఏదియో ఒక వృత్తమో, జాతియో పేరు చెప్పి దానిలో అమర్చినాడనిన సరిపోదు ద్రవరూపములో వేడిగా నున్నది చల్లారిన కాని ఘనము కాదు గనుక కవిత్వ భావము 'ద్రవ స్థితి' లో నున్నప్పుడు దానికొక యాకృతిని కల్పించుటకు ఏదో ఒక ఛందోబంధమనెడి 'మూస' తెచ్చి అందు పోసినా డనినట్లగును. ఆకార నిర్మాణములో అదియొక పద్ధతి యగునే గాని అంతయు నదికాదు. కవితలో భావ వ్యక్తీ కరణ కుపయోగించు శబ్ద సముదాయము కంటె భిన్న మయినది. అనుభవమున కందనిదేదో అగోచర స్థితిలో నొక విశేషముండును.

ఒక వృత్తములో చెప్పిన భావమును ఆ వృత్తములో మరియొక రీతిని గూడ చెప్పవచ్చును. ఈ పద్ధతి కూడ 'కవితా ప్రక్రియ' గా పరిగణింపబడుచున్నది. 'ప్రక్రియ', 'ఆకృతులు'గా వ్యవహృతములగునవియే క్రమముగా పద్య మగుచున్నవి. 'పద్యమునకు ప్రత్యేకత నిచ్చినప్పుడు పద్యము ప్రక్రియ సర్వస్వమును అగుచున్నది. పద్యములో 'ఆకృతి' నందినది కవిత్వమగుట లేదు.

'కవిత్వ పరిశ్రుతి' గ్రంథములో వర్డ్సు వర్తు 'కావ్యవ్యక్తీ కరణ'ను గురించి ప్రస్తావించుచు-'కొలరిడ్జి' కవిత్వ ప్రక్రి యకు వస్తువుకు గల సంబంధమును, పద్యమునకు గద్య మునకు గల తేడాను నిర్ణయింప బూనుకొనెను. కొలరిడ్జి తన పద్యములోని కొంత భాగమును గద్యములోనికి మార్చి వ్రాసి గద్య పద్యములకున్న భేదమును ఉదాహరణ పూర్వ కముగా జూపినాడు.

గద్యము ప్రత్యేక సంవిధాన చతురమయిన కళాత్మక సృష్టి. పద్యమునకు 'ఆకృతి' ఎంత ముఖ్యమో గద్యము నకు గూడ నంతే. గద్యము కథనపరముగా పద్యముతో సమమయినప్పటికిని పద్యమునకున్న అర్థమే వేరు. తన కున్న ఆ ఒక్క ప్రత్యేకత వలననే అది వర్ధిల్లుటలేదు. శబ్ద సముదాయము, సమానములుండుట సమానములు లేక పోవుట వంటి మరెన్నియో విషయములపై దాని ప్రత్యేకత ఆధారపడి యుండును. ఇటువంటి వెన్నియో విశేషము లుండగా పద్యమును అందరివలెనే కవిత్వమనిన తగునా? ఛందోలాక్షణికులు ఇంతింత చిన్న విషయములకు సైతము అర్థనిరూపక పారిభాషిక పదావళితో తలలు బ్రద్దలు కొట్టు కొనుట దేనికి?

ఏ ప్రక్రియ' అయినను దాని స్వస్వరూపముతో కవి యందు కొంత కాలము నివాసమేర్పరచుకొనిననే గాని దానిని కవి అప్రయత్నముగా నుపయోగింపలేడు. ఛందో బంధము తనకు తానై యగు ఒక ఉజ్జ్వల భావము. ఛందో బంధము అందలి సంగీత రీతితో నర్తించును. 'ప్రక్రియ' పరిధిలో వస్తు విస్తృతుల నియమములో ఆ భావము వినయ వినమితమగును. ఇన్ని విధములలుగా 'ప్రక్రియ' అనునది స్పష్టమై బాహిరమయి కనుపించు 'కృతకనిర్మితి' కాదని తేలుచున్నది. గణబద్ధమయిన ఛందస్సు పద్యము లోని శబ్ద సముదాయము జారిపోకుండ కాపాడు సాధనము కాదు. ఛందస్సు బుద్ధి నియలవరచుకొనునది. అదే విధ ముగా నర్తన స్వరరీతి నర్తకులకు తాళలయా విద్ధముగా మారుచున్నది.

నేడు కొందరు సాహిత్యకులు ఛందశ్శాస్త్ర పఠనమును ఛందస్సును అర్థములేని తికమకగా నెంచి హీనముగా చూచుచున్నారు. శాస్త్ర విముఖులకు అది ఒక బెడదయే అయినను అది లేకుండ కవిత్వమును పూర్తిగా అర్థము చేసికొనుట కుదరని పని.

కవి తాను పద్యమునకెన్నుకొను ప్రక్రియ (ఛందస్సు) ఎదుట సిద్ధముగా కనుపించు నమూనాగా ఎన్నడు ఎంచ కూడదు. వ్రాయుటకు ముందు ఒక రాగము భావము నంటు పెట్టుకొని స్పష్టాస్పష్టముగా తిరుగాడుచుండును. ఆ సమయమున కవిలో నెన్నియో కంఠములు వినబడుచుండును. వెంటనే యాతని కవితా చైతన్యము వికసించి ఎన్నియో కవితా కలరుతాలకు ధ్వనులకు స్పందించుచు మారు పలుకుచుండును. పదములు వెలువడకపోయినను అతనిలో నవి విభావాదికముచే పోషింపబడి స్థాయీ భావముగ కవియందు నిలచియుండును. కొంత కాలము పిమ్మట అవి గణబద్ధము లయిన పదములుగా మారి యొక క్రమములో పరువు లెత్తుచు ముందునకు వచ్చును.

పై విషయములను బట్టి చూడ ఛందస్సనగ కేవలం గురులఘుగణములతోడి కూర్పు మాత్రము కాదు. పద్యము వ్రాయుటకు ముందు కవి భావనలో ఛాయగా ఆకారము లేకుండ లీలగా తోచు గానము కూడ ఛందస్సు అగును.

(ఈ వ్యాసరచనకు దీపనము కలిగించి సర్వవిధముల తోడ్పడిన 'ఫారమ్ అండ్ స్టయిల్ ఇన్ పొయట్రీ' గ్రంథమునకు తత్కర్త W·P Ker కు కృతజ్ఞతతో)

భూషలు గావు మర్త్యులకు భూరి మయాంగద తారహారముల్
భూషిత కేశపాశ మృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్
భూషలుగావు పూరుషుని భూషితుజేయుఁ బవిత్ర వాణి వా
గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్.

* * *

క్షమ కవచంబు క్రోధమది శత్రువు జ్ఞాతి హుతాశనుండు మి
త్రము దగు మందు దుర్జనులు దారుణ పన్నగములీ సువిద్య వి
త్త ముచిత లజ్జ భూషణము దాత్త కవిత్వము రాజ్యమీ క్షమా
ప్రముఖ పదార్థముల్ కలుగు పట్టున దత్కవచాదు లేటికిన్.

పశుపోషణ పథకాలు:

హైదరాబాదుకు ఇతోధిక పాల సరఫరా

హైదరాబాదు, సికిందరాబాదు, విజయవాడ నగరాలకు పాల సరఫరాకై ఉద్దేశించ బడిన ఏకీకృత పాల సరఫరా పథకాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రెండూ ఆమోదించినవి. దీనిని యిప్పుడు యునిసెఫ్ పరిశీలిస్తున్నది. ఈ పథకానికి యీ సంవత్సరానికి 26 లక్షల రూపాయలు కేటాయించ బడినవి.

విజయవాడకు 30 మైళ్ల దూరంలో గల ప్రాంతాల నుంచి పాలను సేకరించి, అందులో సగభాగాన్ని విజయవాడ ప్రజలకు సరఫరా చేసి మిగిలిన వాటిని హైదరాబాదు తెప్పించాలని సంకల్పం. అలాగే హైదరాబాదుకు 30 మైళ్ల దూరంలో గల పాలు, హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో పంపిణీకై సేకరించ బడతాయి. ఈ పథకానికి యునిసెఫ్ 78 లక్షల విలువ ధన సహాయం చేయగలదని భావించ బడుతున్నది.

కరీంనగరం, రాజేంద్రనగర్, విశాఖపట్నాలలో గల పాడి పరిశ్రమ కేంద్రాలకు భవనాలు, పరికాలు వగైరా సమకూర్చ బడుతున్నవి. ఇందువల్ల ఆ కేంద్రాలు మరింత బలపడగలవు. ఇందుకు 4.34 లక్షలు ఖర్చు కాగలవు.

సహకార శాఖ అమలు జరుప వలసిన ''పట్టణ ప్రాంతపుపాల సరఫరా పథకం'' పై 5.14 లక్షలను ఖర్చు చేయాలని సంకల్పించ బడింది.

ఈ సంవత్సరం రాష్ట్రంలో పశుపోషణ, పాడి పరిశ్రమ అభివృద్ధి సాలుసరి ప్రణాళిక పై 137.38 లక్షలు ఖర్చు పెట్ట వలసి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని రూపొందించేటప్పుడు, రాష్ట్రంలోని పశుగణం ప్రస్తుత పరిస్థితి అభివృద్ధి, పశు చికిత్సకు అవకాశాలు కల్పనల పట్ల, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో తలపెట్టిన లక్ష్యాలలో గరిష్ఠ పరిమితి సాధన పట్ల కూడా శ్రద్ధ తీసుకొన బడింది. మొత్తం కేటాయింపులో, 45.44 లక్షల రూపాయలు పాత పథకాల కొనసాగింపుకి అవసరం కాగలవు. మిగిలిన 91.94 లక్షలు కొత్త పథకాల అమలుకి ఉద్దేశించ బడినవి. ఈ కార్యక్రమం ముఖ్యాంశాలు దిగువ యివ్వబడినవి.

పశుగణాభివృద్ధి

పాడి పశువులు, దుక్కి-టెద్దల ప్రాముఖ్యం గుర్తించ బడింది. కాబట్టి సాధ్యమయినంత తక్కువ వ్యవధిలో స్థానిక పశువుల అభివృద్ధిని సాధించే వివిధ పథకాలు సంకల్పించ బడినవి. పశు పోషణలో ఆసక్తిగల అర్హులయిన రైతులకు వివిధ జాతుల ఆంబోతులు ఆంధ్రలో సగం ధరకు, తెలంగాణాలో ఉచితంగాను యివ్వ బడతాయి. ఈ పథకాలపై 4 15 లక్షల్ని ఖర్చు చేయాలని సంకల్పం.

ఈ సంవత్సరం మరి (3) జిల్లా కోళ్ల పెంపకం కేంద్రాలు, (6) గొఱ్ఱె, ఉన్ని విస్తరణా కేంద్రాలు, (3) పందుల అభివృద్ధి కేంద్రాలు, (4) కోళ్ల విస్తరణా కేంద్రాలు తెరువబడతాయి.

అన్ని పశుగణాభివృద్ధి కేంద్రాలు, కోళ్ల పెంపకం, గొఱ్ఱెల పెంపకం కేంద్రాలు బలపరచబడతాయి. ఇందు నిమిత్తం దాదాపు 8.88 లక్షలను ఖర్చు చేయాలని సంకల్పించబడింది.

ఒక భారీ కోళ్ల అభివృద్ధి ప్రాజెక్టును చేపట్టాలని కూడా సంకల్పించబడింది. దీని క్రింద రెండు ప్రాంతీయ కోళ్ల పెంపకం యూనిట్లు ఉంటాయి. ఈ కార్యక్రమం విస్తృత పౌష్టికాహార కార్యక్రమం క్రింద జరుగుతుంది. ఇందుకు యునిసెఫ్ పరికరాలు వగైరా రూపంలో తోడ్పడగలనని వాగ్దానం చేసింది.

మరి అయిదు గోశాలలు అభివృద్ధి బరచ బడతాయి. నుగాలీలు, లంబాడీల వంటి సంచార పశుపోషకుల పునరావాసానికై అయిదు కేంద్రాలు తెరువ బడుతాయి.

పశుపోషణలో రైతులకు సరయిన విధానాలను బోధించుటకై రాష్ట్ర, జిల్లా, తాలుకా స్థాయిలలో పశు ప్రదర్శనలు జరుగుతాయి.

పశు చికిత్సా సదుపాయాలు

ప్రస్తుతం ఉన్న పశు వైద్య సంస్థలకు తోడు 20 చిన్న వెటరినరీ డిస్పెన్సరీలను, 37 పశువుల ప్రథమ చికిత్సా కేంద్రాలను, (మొదటి తరగతి) 4 క్లినికల్ లేబొరేటరీలను తెరవాలని సంకల్పం. పల్లె ప్రాంతాలలో పశు చికిత్సా సౌకర్యాల అభివృద్ధికై వివిధ సంస్థలకు డీప్ ఫ్రీజ్ కేబినెట్లు, మందులు వగైరా ముఖ్య పరికరాలను సరఫరా చేయాలని కూడా సంకల్పించబడింది.

వ్యాధి నిరోధం

ఇప్పుడు తెలంగాణాలో పారుడు వ్యాధి నిర్మూలనకు జరిగే కార్యక్రమం 1960 సెప్టెంబరు ఆఖరు వరకు కొనసాగించ బడుతుంది. అన్ని జిల్లాలలోను "ఫాలోఅప్" పని కూడా జరిపించ బడుతుంది ఇతర ప్రాంతాల నుంచి యీ వ్యాధి వ్యాపించ కుండా అరికట్టడానికై రాష్ట్ర సరిహద్దులలో 10 చెక్ పోస్టులను ప్రారంభించాలని కూడా సంకల్పించ బడింది. అదనపు భవనాలు, పరికరాలు వగైరా సరఫరాతో సీరం సంస్థ మరి కొంత బలపరచ బడుతుంది. ఇందుకు $2\frac{1}{2}$ లక్షలు ఖర్చు పెట్ట బడతాయి 1960-61 లో భా. వ్య. ప. సం. ఆమోదించిన వివిధ క్రొత్త ప్రణాళికల అమలుకై $1\frac{1}{2}$ లక్షల రూపాయలు కేటాయించ బడినవి.

పశు వైద్య విద్య, పరిశోధన

పశు వైద్య సిబ్బంది కొరత తీర్చేందుకై బి. వి. ఎస్. సి. కోర్సులో 80 మంది విద్యార్థులకుల మరొక బ్యాచ్‌ను, వెటర్నరీ అండ్ లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టర్ల కోర్సులో 100 మందిని చేర్చుకోవాలని సంకల్పించ బడింది. ఈ సంవత్సరంలో తిరుపతిలోని ఆంధ్ర పశు వైద్య కళాశాల భవనాలు, వసతిగృహం, ఆస్పత్రి భవనాల పూర్తికై 7.85 లక్షల రూపాయలు కేటాయించ బడినవి. నిపుణుల తయారీకై వివిధ విషయాలలో శిక్షణకై పశు వైద్యపట్ట భద్రులను దేశంలో యితర ప్రాంతాలకు, విదేశాలకు పంపాలని సంకల్పించబడింది.

ప్రాథమిక చర్య, తృతీయ ప్రణాళిక

ప్రాంతీయ జాతుల పెంపకం కేంద్రం. ప్రాంతీయ పందుల పెంపకం కేంద్రం—బేకరీ ఫ్యాక్టరీ, కొత్త కీలక గ్రామ కేంద్రాలు, పాల పథకాలు వగైరా, తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద సంకల్పించ బడినవి. ఇందుకు ఆయా ప్రాంతాలను పూర్తిగా పరిశీలించాలి. సుశిక్షితమయిన సిబ్బందిన్నీ అవసరం. కాబట్టి ప్రాంతాల పరిశీలన, విస్తరణ కృషికి సిబ్బంది, శిక్షణకు సంబధించిన ప్రాథమిక చర్యలను గైకొనమని కేంద్ర ప్రభుత్వం సలహా ఇచ్చింది. ఆ ప్రకారం యిందు నిమిత్తం 2.30 లక్షల రూపాయలు కేటాయించ బడినవి.

ఎల్ల శరీరధారులకు నిల్లను చీకటి నూతిలోపలన్
ద్రెళ్ళక మీరు మేమను మతి భ్రమణంబున భిన్నులై ప్రవ
ర్తిల్లక సర్వమున్ నతని దివ్య కళామయ మంచు విష్ణు సం
దుల్లము జేర్చి తారడవి నుండుట మేలు నిశాచరాగ్రణీ.

మధు మాధురి

— ప్రణవశ్రీ

మాధవీ కుసుమాంగి మాకందతరురాజుఁ
గరపల్లవమ్ములఁ గౌఁగిలించె;
మాలతీ సుకుమారి మలయానిలుఁ దొనర్చు
చక్కిలిగింతలఁ జొక్కనేర్చె;
పద్మాలయమ్మునఁ బ్రణయ వేణువు నూఁది
పసిడిపుప్పొడి దోఁచె భ్రమరవరుఁడు;
పంచమస్వరమునఁ బ్రకృతి నూఁగింపఁగాఁ
గలకంఠపతి మీటె గళవిపంచి;

కీర శారిక లొక కొమ్మఁ జేరి నిలిచి,
చదువు సంధ్యలు నేర్చుకో సాగె వేడ్క;
జలధర కుమారునిం జూచి, సమ్మదమున
నృత్యమొనరింపఁ దొడఁగెను నెమలికన్నె;
'స్నేహమే తీయని' దటంచుఁ జెప్పఁదలఁచి
ముద్దుఁగొనెను వసంతుండు పుష్పవనిని;
వరుస గలిసిన వనితలపైఁ బురుషులు
సరసమున కని రంగులు చల్లుచుండ్రి;
'నీవు-నే'-నను భేదమున్ విస్మరింప
నీశ్వర విలీనతం గోరె విశ్వకాంత! —
ఎంత మహిమాన్వితం బీ వసంతకాల! —
మెంత యానందకరము వాసంతశోభ !!

సాహిత్య ద్రోణుడు

— 'వ్యాస శ్రీమతి'

"అల నన్నయ్యకు లేదు
తిక్కనకు లేదా భోగ
మస్మాదృశులం గలుగుస్వాదు
రసావతారధిషణాహంకార
సంభార దోహల బ్రాహ్మీమయమూర్తి
శిష్యుడయినాడన్నట్టిది.........."

అంటారు కవిసమ్రాట్ విశ్వనాథ రామాయణ కల్పవృక్షావతారికలో—తమ గురువులయిన శ్రీ చెళ్ళపిళ్ళను గురించి.

అవధానాలతో, ఆశుకవితతో ఆంధ్రదేశపుమూలమూలలకూ కవితా సౌరభాలను వెదజల్లినవిఖ్యాతితిరుపతివెంకటేశ్వరులదే సందేహం లేదు. వారు కవితాకన్యకు గజ్జెలు కట్టి వాడవాడలా ప్రదర్శనా లిప్పించారు. వారి నాటకాలు పల్లె, పల్లెలో ఆడుకుని ఆనందిస్తున్నారు ఆంధ్రులు. వారి శ్రవణానందం శ్రవణపేయంగా శిష్టులు కూడా ఆకర్షిస్తున్నారు నేటికీ.

ముద్రా రాక్షస, మృచ్ఛకటికాదులు పాఠ్య గ్రంథాల చిట్టాలో చేర్చబడ్డాయి. అసలివి కాదు—వారి జీవనాడిని పట్టి ఇచ్చేవి వారి జాతక చర్య, కథలూ గాథలూనూ. శాస్త్రిగారిని జగమెరుగు. అయినా జంధ్యం తెంపుకోలేదు, బొట్టు చెరప లేదు, దేవీ పీఠాన్ని వదల లేదు. అంత మాత్రం చేత వారు మారేకాలాన్ని గమనించ లేదను కోవటానికి వీల్లేకుండా కథలూ గాథలూ వెలువడ్డాయి. అవేమి జానపదగాథావల్లరులూ కావు, కాశీ రామేశ్వర యాత్రాకథలూ కావు. ఆయన కనిన, వినిన, ఎరిగిన విషయాలే అవి. శాఖా చంక్రమణం జాస్తిగా ఉంటుంది వాటిలో. అదే ఆ సంపుటాలకు రాణింపు తెచ్చింది. మహాభారతంలో ఎన్ని ఉపాఖ్యానాలు మధ్యగా నడిచినా కథ ఎక్కడా గాడి తప్పకుండా అందుకొనేటట్లు, ఎన్ని విషయాలు మధ్యగా నడిచినా బీజంగా ఉన్న అంశం ఉపసంహార వేళకు వచ్చి తీరవలసిందే. శాఖా చంక్రమణం జరుగుతున్నా మూలసూత్రాన్ని బిగించి పట్టుకోవడంలో ఉంది వారి నేర్పు. ఈ కథలూ-గాథలూ చాల భాగం వ్యావహారికంలో సాగించారు. విషయానికి అనుకూలమైన భాష వాడడం ఆయన అభిమతానికి అంగీకారంగా ఈ సంపుటి సాక్ష్యమిస్తుంది.

జాతక చర్య. ఇటీవలి చర్య అనే పేరుతో స్వీయ చరిత్ర పద్య గద్యాత్మకంగా ప్రసాదించారు శ్రీ శతావధాని. దానిలో ఆయన ఏ మహాదశలో ఏ అంతర్దశలో ఏ విదశలో ఏవి జరిగాయో వివరిస్తారు. అయితే చాలా స్వీయచరిత్రల వలె దీనిలో స్వీయ సుషిరస్వనాలు అట్టే వినిపించవు. అవన్నీ "శానారాజ సందర్శనం"లోనే.

జాతక చర్యలో మాత్రం విశేషమేమంటే తన కాలంలో జరుగుతున్న విప్లవాలనూ, వచ్చే సంస్కారాలనూ బాగా పరిశీలించి వాని పరిణామాలను చక్కగా ఊహించి బహు చమత్కారంగా ప్రతిపాదించారు. దున్నే వానిదే భూమి అనే దాని మీద "పండే వానిదే తిండి" అని చమత్కరిస్తారు. మద్యపాన నిషేధం మీద కూడా ఓ విసురు విసిరారు. గాంధీ గారిని సర్వజ్ఞుడను కొనే వారిని చూస్తే నవ్వు వస్తుం దన్నారు. స్వవిషయంలో కూడా ఆయనేమీ దాచుకో లేదు. తన వ్యసనాలూ, ధర్మభ్రష్టత హాయిగా వ్రాశారు. ఎప్పుడు ఏది ఊహవస్తే అది కాగితం మీద కెక్కవలసిందే. అనారోగ్యం ఆయన దేహానికే కాని ఊహకూ, మనస్సుకూ మాత్రం కాదు. కలం పట్టింది మొదలు కన్ను మూసే వరకూ కవితా తపస్సు సాగించిన మహాపురుషుడాయన.

ఆయనలో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గవి, తన శిష్యులు

తనంతటి వాళ్ళు కావాలనే గాఢవాంఛ. తనను మించిన శిష్యులను తయారించుకొన్న ద్రోణాచార్యుని వంటి వారు శ్రీ శాస్త్రి.

మాటలా !

జగాజెట్టీలవంటి శిష్య కుటుంబి శ్రీ శాస్త్రి. వేలూరి, విశ్వనాథ. పింగళి. కాటూరి....ఈ వృక్క దిగ్గజాలువారి శిష్యులు. నేటికీ వీరు శాస్త్రిగారి పేరుచెపితే తలవంచుతారు. అందుకే ఆయన సాహిత్యద్రోణుడు.

ఏనుగు నెక్కినారు—

ధరణీంద్రులు మ్రొక్కంగనిగక్కినారు—

ఉమ్మడి రాష్ట్రంలో ఆస్థాన కవులయినారు—

శిష్యులు బ్రహ్మరథం పట్టి పట్టపగలు కాగడాలు వేసి కవిరాజ భోగం నడిపించారు. ఇంకేమి కావాలి—ఆయన కేమి జరుగ వలెనో అది జరిగినది. జరుగనినాడు జరిపించు కొన్నాడాయన. ఆయన నిజమైన కవి.

కవనార్థమ్ముద యించినవాడు.

ఇలవేలుపయన కామేశ్వరిని స్మరిస్తూ, వేదఘోష వింటూ మహాశివరాత్రినాడు ఆది శక్తిలో ఐక్యమయిన అక్షర పరబ్రహ్మో పాసకునికి నమోవాకాలు.

———:0:———

ఆపదలందు ధైర్యము సమంచిత సంపదలందు దాల్మియున్
భూప సభాంతరాళముల బుష్కల వాక్చతురత్వమాజి బా
హా పటు శక్తియున్ యశము నందను రక్తియు విద్యయందు వాం
ఛా పరివృద్ధియున్ బ్రకృతి సిద్ధ గుణంబులు సజ్జనాళికిన్.

* * *

న బంధుర్యోహితేషుస్స్యా త్సపితాయస్తు పోషకః।
స సఖా యత్ర విశ్వాసస్సా భార్యాయత్ర నిర్వృతిః॥

తా॥ హితము గోరినవాడే బంధువు, పోషించినవాడే తండ్రి, విశ్వాసముగలవాడే స్నేహితుడు. సుఖము గలుగ చేయు నట్టిదే భార్య :

నవలా రచన

— త్రిపురనేని గోపీచంద్

ఆంగ్లేయ సాహిత్య సంపర్కంవల్ల వృద్ధిచెందిన సాహిత్య రూపాల్లో నవల వొకటి. గత శతాబ్దం వరకు, తెలుగు వారికి గద్యం మీద కంటే పద్యం మీదే మక్కువ ఎక్కువ. అందువల్ల ఆంగ్లేయ సాహిత్య సంపర్కానంతరం కూడా నవలా రచన తెలుగు నాట వృద్ధి చెందలేదు. ఇటీవల చెదురు బదురుగా కొన్ని నవలలు ప్రచురించబడుతున్నా, ఇంకా అనేక నవలలు రావలసిన అవసరం వున్నదనే నేను అనుకుంటున్నాను.

కవితా సాహిత్యం మాట అటుంచి ఆధునిక వచన సాహిత్యంలో నవలకున్న స్థానం చాలా విశిష్టమైనది. ఈ విశిష్టతను రాల్ఫ్ ఫాక్స్ అనే ఆయన 'నవల—ప్రజలు' అనే తన గ్రంథంలో ఈ విధంగా ప్రస్తావించాడు. ''నవల కల్పితమైన వచన రచన మాత్రమే కాదు. అది మానవ జీవితాన్ని సమగ్రంగా ప్రదర్శించే వచన రచన. అది మానవ జీవితాన్ని పరిపూర్ణంగా ప్రతిబింబిస్తూ, దానికి రూపకల్పన చేసి మనస్సులను రంజింపజేసే కళాస్రష్ట యొక్క ప్రముఖ ప్రయత్నం." అని ఉద్ఘాటించాడు. ప్రముఖ రచయితయైన ఇ. యం. ఫాస్టర్‌ని గురించి మీరు వినే వుంటారు. ఆయన నవలకూ, మిగిలిన వచన రీతులకూ వున్న భేదాన్ని స్పష్టం చేస్తూ, "నవలకు, మానవుని హృదయంలో మరుగుపడి వున్న విస్తృత శక్తులను బహిర్గతం చేసే శక్తి ఉన్నది. అందుకని, కవిత్వం, నాటకం, సినిమా, చిత్రలేఖన, సంగీతం మొదలైన లలిత కళలు సూచించే వాస్తవిక దృష్టికంటే భిన్నమైనదానిని ఇది సూచించ గలదు" అన్నాడు. "వాస్తవికత యొక్క కొన్ని కొన్ని దృక్కోణాలను, ఇవి నవల కంటే స్పష్టంగా చిత్రించగలవు. నవలకు అందని దృక్కోణాలను చూపగలవు. కాని ఇవి ఏవీ, నవల చేసినట్లు సమగ్ర జీవిత చిత్రణకు పూనుకోలేవు.''

వ్యక్తి యొక్క జీవితాన్ని సమగ్రంగా చిత్రించటం నవల యొక్క పని. మిగిలిన వచనరీతులు తాము పరిశీలించే వ్యక్తుల లక్షణాలను ఏ కొన్నిటినో తీసుకొని తమ పబ్బం గడుపుకు పోయే స్వభావం గలవి. అందువల్ల మానవుణ్ణి ముక్కల క్రింద విభజించి, ఏ ముక్కకి ఆ ముక్కే సత్యం, నిత్యం అనుకునే ఈ రోజుల్లో, నవల యొక్క అవసరం చాలా ఎక్కువైందని మనం అంగీకరించ వచ్చు. నవల బుద్ధి పెద్దది. అందువల్ల విరుద్ధంగా కనబడే అనేక సంఘటనలను పొదిగి, సమన్వయ పరచి, ఒక సమగ్ర జీవితంగా చిత్రించగలదు. తన బుద్ధి పెద్దది గనుక చదువరుల బుద్ధిని విశాలపరచగలదు.

నవల పుట్టినది ఎప్పుడు? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే చరిత్రలో చాలా పేజీలు తిరుగ వెయ్యవలసి వుంటుంది. చాలా వెనుకకు నడువవలసి వుంటుంది. ట్రిమాల్చియోన్ బాన్క్వెట్, డాఫ్నిస్ అండ్ ఖోల్ అనే గ్రంథాలలో నవల యొక్క ఛాయలు గోచరిస్తయి. వెతుక గలిగిన వారికి హెరొడోటస్‌లో కూడా ఈ ఛాయలు కనుపిస్తయి. కాని ఈ ప్రక్రియ ప్రత్యేకతను సంపాదించుకున్నది మాత్రం ఇటీవలే అని చెప్పవచ్చు. ముద్రణాలయంతో పాటు ప్రచారంలోకి వచ్చింది ఈ ప్రక్రియ. సాహిత్యంలో ఇది వొక శాఖే అయినా వొక ప్రత్యేకతను గడించుకున్నది.

ఈ ధోరణిలో ఆలోచిస్తే, సామ్యూల్ రిఛర్డ్‌సన్ వ్రాసిన 'పామెల' మొట్టమొదటి నవల అని మనం నిర్ణయించుకోవచ్చు. తరువాత హెన్రీ ఫీల్డింగ్, సర్ వాల్టర్ స్కాట్, హెచ్. జి. వెల్స్, థామస్ హార్డీ, జాన్ గాల్స్‌వర్దీ, డి. హెచ్. లారెన్స్, చార్లెస్ డికెన్స్ మొదలైన మేధావుల రచనల వల్ల ఈ ప్రక్రియకు పుష్టి చేకూరింది.

ఇందులో వ్యక్తి జీవితాలనూ తరగతి జీవితాలనూ. వ్యక్తుల సాహస కృత్యాలనూ సెక్స్ జీవితాలనూ చిత్రించిన వారు వున్నారు. వొక్కొక్కరి చేతులలో వొక్కొక్క లక్షణం ప్రాధాన్యత వహించినా, జీవితాన్ని సమగ్రంగా పరిశీలించడానికే ఈ మేధావులందరూ ప్రయత్నించారు.

వీరి తర్వాత వచ్చిన నవలా రచయితల్లో నిస్పృహ ఎక్కువగా కనిపిస్తూ వుంటుంది. ఆల్డస్ హక్స్‌లే, క్రిష్టఫర్ ఇషర్‌వుడ్, జీన్‌పాల్‌సార్త్రే మొదలైన వారు ఈ కోవకు చెందిన వారిలో ముఖ్యులు. దృష్టిలో వచ్చిన మార్పుతో పాటు, వీరివల్ల రచనా విధానంలో కూడా పెద్ద మార్పు వచ్చింది.

'ఈ ప్రపంచానికి ఏ ఆదర్శం వున్నట్లు కనపడదు', అనే స్వభావం గలవాడు హక్స్‌లే....జీవితంలో ఏ నిర్ణయం తీసుకునే ధైర్యం లేకపోవటం ఇషర్‌వుడ్ ప్రత్యేకత. ఈ ప్రపంచంలోని ప్రతి జీవితానికీ ప్రాముఖ్యత గానీ, అర్థం గానీ వుండవలసిన అవసరం లేదని సార్త్రే వాదం. సార్త్రే అస్తిత్వ వాదాన్ని ఇటీవల ప్రచారంలోకి తెచ్చిన వారిలో అగ్రగణ్యుడు. అతను ఫ్రెంచ్ దేశస్తుడు.

వీరేకాక, విక్టర్‌హ్యూగో, బాల్జాక్, డ్యూమాస్, ఫ్లాబే, మపాసా వంటి ప్రముఖ రచయితలు అనేక మంది నవల యొక్క అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారు.

2

ఇంతవరకు పాశ్చాత్య దేశాలలోని నవలారీతులను పరామర్శించాం. ఇప్పుడు ప్రాచ్య దేశాల్లో ముఖ్యంగా రష్యాలో ఈ ప్రక్రియ ఏ విధంగా అభివృద్ధి చెందిందో, ఏయే ఆదర్శాలను సాధించిందో పరిశీలిద్దాం. గొగోల్ మొదలుకొని షోలకోవ్ వరకూ వచ్చిన నవలలను నిశితంగా పరిశీలించి చూస్తే, పాశ్చాత్య నవలలకూ, రష్యా నవలలకూ, విషయంలోనూ, విన్యాసంలోనూ కూడా భేదం వున్నట్లు కనుపిస్తుంది. రష్యా దేశపు నవలలు పాశ్చాత్య దేశాల నవలల కంటే బలంగా వున్నట్లు కనుపిస్తాయి. జీవితానికి దగ్గరో వున్నట్లు కనుపిస్తాయి. ఏదో ఆదర్శ సాధనకు తహతహలాడుతూ వుంటాయి. ఈ లక్షణాలకు ఆనాటి రష్యా పరిస్థితి ముఖ్య కారణం కావచ్చు తమ రచనల్లో ప్రచారం ప్రధానంగా వున్నట్లు కనుపించినప్పటికీ టాల్‌స్టాయ్, టర్జినీవ్, చెకోవ్, డాస్టవిస్కీ గోర్కీ మొదలైన రష్యన్ రచయితలు అపూర్వ కళా ఖండాలను సృష్టించారనేది జగద్విఖ్యాతి పొందిన విషయం దీనికి టర్జినీవ్ వ్రాసిన 'ఫాదర్స్ అండ్ సన్స్', డాస్టవిస్కీ వ్రాసిన 'క్రైమ్ అండ్ పనిష్‌మెంట్' గోర్కీ వ్రాసిన 'మదర్' 'ది మాన్ హు వజ్ ఎఫ్రెయిడ్' టాల్‌స్టాయ్ వ్రాసిన 'వార్ అండ్ పీస్' 'అన్నా కెరినీనా' షోలొకోవ్ వ్రాసిన 'ది డాన్ ఫ్లొస్ హోమ్ టు ది సి' అనే నవలలను ఉదాహరణగా తీసుకోవచ్చు. పైగా వీరందరూ రష్యా విప్లవ విజయానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దోహదం చేసిన వారే.

ఈ సందర్భంలో చైనా ప్రజల జీవితాన్ని తన రచనల్లో ప్రతిబింబించిన పెరల్‌బక్‌ని గురించి ప్రస్తావించడం సముచితం అనుకుంటాను. పెరల్‌బక్ రచనల్లో, మరే ఇతర రచనల్లోనూ లేని ఆర్ద్రత కనుపిస్తుంది. ఆమె వర్ణించిన కుటుంబ జీవితం, భూమికీ రైతుకీ వుండే అనిర్వచనీయమైన సంబంధం, స్త్రీలయొక్క ఔదార్యం మనకు ఎంతో దగ్గరగా వుండి మనస్సులను కరిగిస్తయి. ఆమెది నిష్కళంకమైన మాతృ ప్రేమ. ఆ మాతృ ప్రేమ సోకిన చోటల్లా వెన్నెలలు కురుస్తయి

3

ఈ సాహిత్య ప్రక్రియ, ఈ విధంగా విశ్వవ్యాపకం అయింది. విశ్వవ్యాపకం అవటమే కాక, విశ్వపురోగమనానికి ఈ ప్రక్రియ ఎంతో దోహదం చేసింది కూడాను. ఇంగ్లండులో జరిగిన మార్పులకూ, ఫ్రాంసు రష్యాలలో జరిగిన విప్లవాలకూ ఈ సాహిత్య ప్రక్రియ చేసిన సేవ అపారం ప్రజలకు చైతన్యం కలిగించి, ప్రజలను సంఘటిత పరచి, విప్లవోన్ముఖులను చెయ్యటంలోనూ, దీన జనోద్ధరణకు ప్రాణాలను సైతం సరకు చెయ్యకుండా పోరాడే మనోధైర్యం కలిగించటంలోనూ, నవలలు చేసినంత పని మరే ఇతర ప్రక్రియ చెయ్యలేదనటంలో అతిశయోక్తిలేదు.

ఇక మన దేశం సంగతి, ఆంగ్లేయ పాలనతో పాటు ఆంగ్ల సాహిత్య ప్రభావం మనమీద పడింది. అంతకు ముందు కవిత్వానికి వున్న గౌరవం మన దేశంలో వచనానికి వుండేదికాదు. ప్రమాణానికి వున్న గౌరవం హేతు వాదానికి వుండేదికాదు. వీటన్నిటికీ క్రమ క్రమేణా మేధా

వుల మనస్సుల్లో గౌరవం హెచ్చింది. ప్రజలకు నమ్మకం కుదిరింది.

రచయితలు అనేకులు నవలా రచనకు పూనుకున్నారు. ఈ రచనా విధానంలో ప్రసిద్ధికెక్కిన వారిలో రవీంద్రనాథ్ టాగూరు, శరశ్చంద్రుడు, ప్రేమచంద్ ముఖ్యులు. శరశ్చంద్రుడు పరిష్కరించదలచిన సమస్యలూ, సృష్టించిన పాత్రలూ మధ్య తరగతి కుటుంబాలకు చెందినవి. ప్రేమచంద్ క్రింది తరగతుల జీవితాలను చిత్రించారు; వారి కష్టాలనూ సంఘర్షణలనూ కన్నులకు కట్టినట్లు వర్ణించాడు. అందువల్ల శరశ్చంద్రుని పాత్రల్లో సంస్కార నిగ్రహం వుంటే, ప్రేమచంద్ పాత్రల్లో నిరాడంబరతా, నిజాయితీ వుంటాయి. ఈ ఇద్దరూ ప్రతిభా వంతులే. అయితే వారి వారి ప్రతిభ వారు తీసుకున్న ఇతివృత్తాలను బట్టి రూపం తాల్చింది. ఇక రవీంద్రుని ప్రతిభను గురించి ఎక్కువగా చెప్పవలసిన పనిలేదు అనుకుంటాను. ఆయనకు ఇతివృత్తం కన్నా, పాత్రలకన్నా భావం ముఖ్యం. అందుకని ప్రతి ఇతివృత్తాన్నీ వొక రసగుళికగా చేసి, ఇవ్వగలిగిన ప్రతిభాశాలి. 'గోరా', 'రెక్' మొదలైన ఆయన నవలలు చదువుతూవుంటే, అందులోని పాత్రలన్నీ ఒకే భావం యొక్క అనుభూతులే అని అనిపిస్తుంది. భావం వూదిన వూపిరి రూపాలే ఈ పాత్రలు అని అనిపిస్తుంది.

ఇక తెలుగు దేశంలో కందుకూరి వీరేశలింగం పంతులు గారితో నవలా రచన ప్రారంభం అయిందని చెప్పుకోవచ్చు రాజశేఖర చరిత్ర అనే వారి నవల 1868 లో ప్రచురించబడింది. అంతకు పూర్వమే కొక్కొండ వేంకటరత్నం పంతులుగారు 'మహాశ్వేత' అనే నవలను ప్రచురించారు. 'మహాశ్వేత' సంస్కృతంలో బాణభట్టుడు వ్రాసిన కాదంబరి కథను ఆధారంగా తీసుకొని వ్రాయబడిన నవల. పూర్తి తెలుగు వాతావరణంతో సృష్టించబడిన నవల రాజశేఖర చరిత్ర, అందువల్ల మొదటి తెలుగు నవల అనే గౌరవం రాజశేఖర చరిత్రకు దక్కటమే సమంజసం. తరువాత న్యాయపతి సుబ్బారావు. వీరేశలింగం పంతులుగార్లు నడిపిన పోటీలలో 1863 లో ఖండవల్లి రామచంద్రుడుగారు వ్రాసిన ధర్మవతీ విలాసానికీ, చల్లాప్రగడ సూర్యనారాయణరావు గారు రచించిన సంజీవరాయ చరిత్రకూ, 1864 లో చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు రచించిన రామచంద్ర విజయానికీ, గోటేటి కనకరాజు రచించిన వివేక విజయానికీ బహుమతులు లభించినవి. ఇదే విధంగా విజ్ఞాన చంద్రికా గ్రంధమాల వారు కొన్ని చారిత్రక నవలలను ప్రచురించారు. అందులో విజయనగర సామ్రాజ్యమూ, రాయచూరు ముట్టడీ పేర్కొనదగ్గవి.

క్రమంగా పరిణామం చెందుతూ వస్తున్న నవలా సాహిత్య రంగంలో, ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారి 'మాలపల్లి'తో నూతన శకం ఆరంభం అయింది. మాలపల్లి వొక మహోన్నత రచన. అందులోని పాత్రలు తెలుగు నాటి ప్రతి గ్రామంలోనూ కనబడే సజీవ పాత్రలు. అటు తెలుగువారి నిత్యజీవనాన్ని ఇటు తెలుగువారిని ఉత్తేజపరచిన వేదాంతాన్నీ అద్భుతంగా సమన్వయం చేసిన కళాఖండం ఇది. ఈ నవలలో చిత్రించబడని తెలుగు జీవితం అంటూ లేదు. భాష గ్రామాలలో వాడే వాడుక భాష. మరపున పడిన ఎన్నో అచ్చ తెనుగుమాటలు ఈ గ్రంధంలో అడుగడుగునా కనుపించి అందాలను చిమ్ముతుంటై. వీరి తర్వాత విశ్వనాథ సత్యనారాయణగారు, 'వేయి పడగలు' 'చెలియలి కట్ట' 'ఏక వీర' 'మా బాబు' మొదలైన అనేక నవలలు వ్రాశారు. లక్ష్మీనారాయణ పంతులుగారికి వలె సత్యనారాయణగారు కూడా ప్రాచీన హిందూ ధర్మాన్ని పునరుద్ధరించటానికే రచనలు చేశారు. కాని పంతులుగారి రచనలో వున్న ఆర్ద్రత వీరి రచనలో లేదు. పంతులుగారి దృష్టి అందరినీ కలుపుకు పోగలిగిన శక్తి గలది. సత్యనారాయణగారు ప్రతిభగలవారు. కాని వారి ప్రతిభ, విరోధ భావంతో వున్నవారిని రెచ్చగొడుతుంది. శతృత్వం పెంచుతుంది. తన ఆదర్శాన్ని నెరవేర్చుకోలేనిది. ఇదే కాలంలో అడవి బాపిరాజుగారు, గోన గన్నారెడ్డి, హిమబిందు, నారాయణరావు మొదలైన నవలలనూ, నోరి నరసింహశాస్త్రిగారు, 'నారాయణభట్టు' 'రుద్రమదేవి' 'మల్లారెడ్డి' వంటి చారిత్రక నవలలనూ వ్రాశారు. ఈ నవలలు కూడా ప్రశంసించ దగినవే.

అయితే తెలుగునాట ఈ ప్రక్రియ రాజశేఖర చరిత్రతో ప్రారంభమై క్రమక్రమేణా మారుతూ వచ్చినా, ఈ మార్పు పాశ్చాత్య దేశాల్లో వచ్చి నమార్పుని ఈనాటి వరకూ అందుకోలేక పోయిందనే చెప్పాలి ఎక్కువ నవలలు రామాయణ భారతపద్ధతినే నడచినై. దీర్ఘ వర్ణనలూ మొదలైన అక్షణాలనుఅటుంచి, నవల నవరస భరితంగావుండాలనే వాంఛ

పొకటి వుంటూనే వుండేది. గుడిపాటి వెంకటచలంగారు ఈ పద్ధతినుంచి పైదొలగి నవలలను వ్రాశారు. వారి రచనా విధానం పూర్తిగా ఇంగ్లీషు పద్ధతి. పైగా ఆయన ఇతివృత్తం స్త్రీ. అందుకని ఇంగ్లీషు చదువుకున్న వారినీ, యువకులనూ ఆయన గ్రంథాలు బాగా ఆకర్షించినై. ఈ సందర్భంలో బుచ్చిబాబుగారి 'చివరకి మిగిలేది,' బుర్రా సుబ్రహ్మణ్యంగారి విజయ'ను ఉదహరించటం సముచితం.

ఇటీవల వచ్చిన నవలలో శ్రీదేవిగారి 'కాలాతీత వ్యక్తులు' భాస్కరభట్ల కృష్ణారావుగారి 'వెల్లువలో పూచిక పుల్లలూ' చెప్పుకోదగ్గవి.

'వెల్లువలో పూచిక పుల్లలు' అస్తిత్వవాద దృష్టితో వ్రాసిన నవల. ఈ వాదానికి పితామహుడు కీర్కెగార్డ్. ఇటీవల ఈ సృష్టి. నవలల రూపంలోనూ నాటకాల రూపంలోనూ ఫ్రాన్స్‌లో చాలా ప్రచారం లోకి వచ్చింది. ఈ ప్రచారకుల్లో ముఖ్యుడు జీన్ పాల్ సార్త్రే.

వీరికి మనిషి ముఖ్యం. ఏ మనిషికి ఆ మనిషే యునీక్. అందుకని వీరి రచనల్లో నమూనా పాత్ర అనేది అసలు వుండటానికి వీల్లేని పాత్ర. అంతే కాదు. ఏ పాత్ర ఏ క్షణం, ఏ నిర్ణయం తీసుకుంటుందో కూడా ముందుగా మనం చెప్పలేం. ఎందుకో తెలుసా? నిర్ణయం తీసుకునే వరకూ ఏ నిర్ణయం తీసుకోబడుతుందో ఆ పాత్రలకే తెలియదు గనుక. అంటే మనిషిని సిద్ధాంతం నెపంతో కుదించటానికి చేసే ప్రయత్నానికి ప్రతిగా ఈ సృష్టి వృద్ధి చెందింది అని మనం చెప్పుకోవచ్చు. ఏ నిర్ణయం ముందుగా నిర్ణయింపబడి వుండదు. ఒక విషమ పరిస్థితి ఎదురొన్నప్పుడు మానవుడు అదో ఇదో నిర్ణయించుకుంటాడు.

భాస్కరభట్ల కృష్ణారావుగారి 'వెల్లువలో' 'పూచిక పుల్లలు' ఈ దృష్టితో వ్రాసిన నవల. నలిగిన దారులను వొదులుకొని నడిచినప్పటికీ ఈ నవల విసుగు పుట్టించదు పైగా సంఘటనలనూ, పాత్రలనూ మించిన జీవన ప్రవాహం పొకటి మనలను స్పృశించి ఉత్తేజపరుస్తుంది. ఇది నిజంగా మెచ్చుకోదగ్గ విషయం.

ఈ అస్తిత్వవాద సాహిత్య ప్రభావం ఇటీవల ఇంగ్లండులోనూ అమెరికాలోనూ తీవ్రస్థాయిలో కనిపించింది. ఇంగ్లండులో ఈ సాహిత్యాన్ని సృష్టించిన వారిని "కోపిష్ఠి యువకులు" అన్నారు. ఈ రచనల్లో "కోపంతో వెనుకకు తిరిగి చూడు" అనే జాన్ ఆస్‌బర్న్ నాటకం, కిన్గ్‌లే ఎమిస్ వ్రాసిన 'లకీజిమ్' అనే నవలా ముఖ్యమైనవి. అమెరికాలో ఈ పద్ధతిని వ్రాసే రచయితలను 'బీట్' తరం వారు అని అంటారు. వీరిలో 'రోడ్డు మీద' అనే గ్రంథం వ్రాసిన జాక్ కెరొనే ముఖ్యులు.

వీరందరికీ పూర్వ సాంప్రదాయాల మీదా, పూర్వ సిద్ధాంతాల మీద, పూర్వ జీవిత దృక్పథం మీదా పూర్తిగా ఏవగింపు. జీవించటం ముఖ్యం. జీవించటం అంటే ఎవ్వరి స్వభావానికి వారు సత్యబద్ధులై జీవించాలి. అంతకు మించిన సత్యంగానీ, సిద్ధాంతం గానీ లేదు. ఉంటే అవన్నీ ఏదో హానికరమైనవేనని వారి ఉద్దేశం.

ఇదీ నవల చరిత్ర. ఇతర దేశాల చరిత్రతో పోల్చి చూస్తే మన సాహిత్యరంగంలో వీరు బాగా వృద్ధి చెందలేదనే చెప్పుకోవలసి వస్తుంది. ఈ ప్రక్రియ ఏ తెలుగు రచయిత చేతుల్లోనూ పొక వువ్యమంగా నడువ లేదు. ఒకప్పుడు చలంగారు ఆ స్థాయిని అందుకుంటారేమో అనిపించింది. కొంతవరకు విశ్వనాథసత్యనారాయణగారు సాహిత్యవ్యాసంగాన్ని ఒక ఉద్యమ స్థాయిలో నడుపగలుగుతున్నారు

నవలా రచయిత కొన్ని సంఘటనలను క్రోడీకరించేవాడు మాత్రమే కాదు ఆ సంఘటనల వ్యాఖ్యాత కూడా. అసలు సంఘటనలనుగు దిగుచ్చిన తీరులోనే ఒక విశిష్టదృక్పథానికి కర్త అవుతున్నాడు. ఆ మేరకు సృష్టికర్త అవుతున్నాడు. అంతమాత్రాన అతను మామూలు ప్రచారకుడు అనుకోటానికి కూడా వీల్లేదు.

నవలా రచయిత సృష్టించవలసింది చీమూ నెత్తురూ వున్న మనుష్యుల్ని. ఇందులో సందేహం లేదు. రాల్ఫ్ ఫాక్స్. 'నవల-ప్రజలు' అనే గ్రంథంలో ఈ విషయం సమర్థవంతంగా విపులీకరించాడు. "రచనల్లోక స్త్రీ పురుషులకు బదులు నమూనా పాత్రలను దింపటం తేలికే, చీమూ నెత్తురికి బదులు అభిప్రాయాలనూ సిద్ధాంతాలనూ దింపటం తేలికే. అనుమానాలతో, విరుద్ధభావాల సంఘర్షణతో బాధింపబడే మనుష్యులకు బదులు కథానాయకులనూ, విలన్లనూ దింపటం తేలికే. కాని ఇవన్నీ ఒక మంచి నవల వ్రాయటానికి ఉపయోగించే పనులు కావు." అన్నాడు "వాటి వెనుక వున్న జీవాన్ని తెలుసుకోలేనప్పుడు, ఉపన్యాసాల వల్ల ఒరిగేది ఏమీ ఉండదు. పాత్రలకు రాజకీయాభి

ప్రాయాలు వుండవచ్చు. కాని ఆ అభిప్రాయాలు రచయితవై వుండరాదు. ఏ పాత్ర అభిప్రాయాలు ఆ పాత్రవై వుండాలి అన్నాడు.

అంటే జీవితాన్ని సహజంగా చిత్రిస్తూ సంఘంలో జరిగే ప్రతి కదలికకూ స్పందించే స్పృహను కలిగి వున్నప్పుడే మంచి నవలను వ్రాయగలుగుతాం అన్నమాట. అందుకనే 'రాల్ఫ్‌ఫాక్స్', "నవలా రచయితకు గతం ముఖ్యం. ఎందుకంటే దానినుంచి ఈనాటికి కావలసిం దానిని ఆయన గ్రహిస్తాడు. వర్తమానాన్ని గురించి ఆయన చెప్పింది ముఖ్యం. ఎందుకంటే ఆనాటికి ఏది ముఖ్యమో దానినే ఆయన చెపుతున్నట్లు భావించబడుతూ వుంది", అన్నాడు.

తెలుగు నాట ఈ ప్రక్రియ విశేష ప్రచారంలోకి రావలసి వుంది ఈ ప్రక్రియ సాధించవలసిన విజయాలు చాలా వున్నాయి. ప్రముఖుల చేతుల్లో ఈ సాహితీ రూపం అనేక సొబగులను దిద్దుకుంటూ వచ్చినా, విశ్వసాహిత్యంలో వచ్చిన పరిణతి దీనికింకా తెలుగు గడ్డ మీద రాలేదనే చెప్పుకోవాలి. అంటే నవలలు వ్రాసే వారు తక్కువ అయ్యారనీ, నవలలు తక్కువగా ప్రచురింపబడుతున్నవనీ కాదు వాళ్ల ఉద్దేశం ఇటీవల ప్రచురించబడుతున్న నవలలు కొన్ని సంఘటనల క్రోడీకరణగా మాత్రమే వుంటున్నయి. మన కండ్లముందు పేజీలకు పేజీలు నింపబడుతూ వుంటై—ఎందుకో మాత్రం అర్థం కాదు. మధ్య మధ్య రచయితకు అభిమాన పాత్రాలైన నినాదాలు వినబడుతూ వుంటై ఉదాహరణకు 'నైతిక విలువలు నాశనమైనై' అనే నినాదాన్ని మనం తీసుకోవచ్చు. ఈ నినాదం ఏ రెండు మూడు పేజీలకు వొకసారైనా తగులుతూ వుంటుంది. ఎందుకో తెలియదు. పోనీ ఆ గ్రంథంలో వీటి సాధనకు ఏదైనా ప్రయత్నం జగురుతుందా అంటే జరుగదు. పాత్రలు ఊరికినే ఈ నినాదాన్ని శ్రోతలకు కర్ణపేయంగా వుండటానికిగాను అప్పుడప్పుడూ ఉచ్చరిస్తూ వుంటై ఇటువంటి నవలలు చాలా వస్తున్నాయి. ఇంకొక రకం నవలలు విపరీతంగా వస్తున్నాయి. ఇవన్నీ జాతి యొక్క బలహీనతను మాత్రమే సూచిస్తున్నాయి. 'మనం జీవిస్తున్నాం; కాని జీవితాన్ని గురించి ఆలోచించలేక పోతున్నాం'. అని చెప్పుకోవలసి వస్తుంది. దీని వల్ల సృజనాత్మక శక్తి కొరవడింది అని అనుకోవలసి వస్తూవుంది.

దీనికి కారణం ఏమిటి ?

మన జీవితాలకు వేగం హెచ్చయిందనీ అందువల్ల జీవించటానికే తప్ప జీవితాన్ని గురించి ఆలోచించటానికి తీరిక ఉండటం లేదనీ కొంత మంది పెద్దలు చెపుతున్నారు. నిజమే. జీవితానికి వేగం హెచ్చయిన మాట నిజమే, మానవునికి తీరిక వుండని మాటా నిజమే. అయితే తీరిక వున్న ప్రతిమానవుడూ మంచి రచన చేస్తున్నాడా ? లేదు. గోర్కీ తీరిక వుండే వ్రాశాడా ? కాదు. ఇప్పుడు విశ్వనాథ సత్యనారాయణగారికి మనకంటే ఎక్కువ తీరిక వుందా ? లేదు

కాబట్టి మనకు కావలసింది ఏకాగ్రత: తీరిక కాదు. దీనిని రెండు విధాల సాధించగలం. సంఘం అనుసరిస్తున్న వేగాన్ని మనం ఎలాగూ ఆపలేం, కాకపోతే మనలను గురించి మనం ఆలోచించుకోటానికే అవకాశం లేని స్థితిలో మనలను పెట్టుకోం. వేగంగా నడుస్తూనే ఏకాగ్రతను పొందగలిగిన స్థితిని సంపాదిస్తాం. ఇది అసాధ్యం కాదు. భౌతిక జీవితంవల్ల కొంత నిర్లిప్తతను మనం పొందగలిగితే ఆ జీవితానికి అవసరమైన పనులను చేసుకుంటూనూ ఉండగలం, సర్వకాల సర్వావస్థలలోనూ మనలను గురించి మనం ఆలోచించుకుంటూనూ ఉండగలం. అంటే మన అంతశ్శక్తులను ఎప్పటికప్పుడు వృద్ధి చేసుకుంటూ ఉండగలం అన్న మాట. ప్రతి రచయిత జీవితం ఒక తపస్సుగా మారాలి. అలా మారవలసిన అవసరం ఈ నాడు ఎంతైనా వున్నట్లు క్షణక్షణానికీ విస్పష్టం అవుతూవుంది.

ఉద్యోగ సాధక కేంద్రాలు

ద్వితీయ ప్రపంచ యుద్ధం ముగిసిన పిమ్మట 1945 లో ఉద్యోగ సాధక కేంద్రాలు నెలకొల్పబడినవి. యుద్ధం పనులనుండి విడుదలయిన సిబ్బందికి ఒక పద్ధతి ప్రకారం ప్రత్యామ్నాయ ఉద్యోగాలను చూపటమే మొదట వీటి ఆశయం. అటుపిమ్మట క్రమేణా వీటి సేవా కార్యరంగం విస్తరించబడింది. మామూలు పౌరులతో సహా ఉద్యోగార్థులయిన వారందరికీ తోడ్పడ్డానికి ఇవి కృషిచేస్తున్నవి. ఇప్పుడే ఉద్యోగ సాధక సేవా కార్యక్రమం పూర్ణ వికాసం చెందిన సంస్థగా రూపొందింది. సర్వసాధారణంగా ఉద్యోగులను చేర్చుకొనడం దీని ద్వారానే జరుగుతున్నది. నిరుద్యోగుల లెక్కలను ముఖ్యంగా విద్యావంతులలో నిరుద్యోగుల లెక్కలను అందించగల ఏకైక అధికార సంస్థ యిదే. ఉద్యోగ మార్కెట్ సమాచారం, వృత్తి సహాయ పథకాల ప్రవేశంతో, యిప్పుడు ఉద్యోగ సాధక కేంద్రాలు ఉద్యోగ మార్కెట్ సమాచారాన్ని కూడ సేకరిస్తున్నవి. ఈ సేకరణలో పబ్లిక్, ప్రైవేట్ విభాగాలు రెండూ చేరి ఉంటాయి. ఈ కేంద్రాలు విద్యా శాఖతో కలిసి యువజన ఉద్యోగ సలహా, ప్రయోజన సలహా కోర్సులను కూడ చెబుతున్నవి.

ఆంధ్రప్రదేశ్ లో

1959-60లో విజయవాడ, కర్నూలులలోని సబ్-రీజియనల్ ఉద్యోగ సాధక కేంద్రాలలోను, గుంటూరులోని జిల్లా ఉద్యోగ సాధక కేంద్రంలోను మరి మూడు వృత్తి సహాయ యూనిట్లు, యీ కృషి ఘట్టాలవారీ అభివృద్ధి కార్యక్రమాన్ని అనుసరించి, నెలకొల్పబడినవి. ఈ విధంగా యీ సంస్థకు రాష్ట్ర రాజధాని నగరంలో ఒక డైరెక్టరేటు ఉంది. దానిలో (1) వృత్తి సమాచార యూనిట్లు (2) సెమియూనిట్లు, 19 ఉద్యోగ సాధక కేంద్రాలు చేరివున్నాయి. ఈ 19 ఉ.సా. కేంద్రాలలోను 11 ఆంధ్రప్రాంతంలోను, 8 తెలంగాణా ప్రాంతంలోను ఉన్నాయి. హైద్రాబాద్‌లోని ప్రాంతీయ ఉద్యోగ సాధక కేంద్రంలో ఒక వృత్తి సాహాయక యూనిట్టు ఏర్పాటు చేయబడింది. మాజీ సైనిక సిబ్బంది, వారి ఆశ్రితుల ప్రయోజనార్థమేర్పరిచిన మరికొంత 'విద్యా పథకాన్ని' యీ డైరెక్టరేటు అమలు జరుపుతూనే ఉన్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రవేశపెట్టబడిన వివిధ ప్రొత్త పథకాలు సంక్షిప్తంగా దిగువ వివరించబడినవి: —

1956-57 లో శ్రీకాకుళంలో జిల్లా ఉద్యోగ సాధక కేంద్రం తెరువబడింది. అది 1959-60 లో కూడా పని చేసింది.

ఉద్యోగ మార్కెట్ సమాచార పథకం 1958 జూన్‌లో అన్ని జిల్లాల్లోను, పబ్లిక్ విభాగంలో అమలుపరచబడింది. ప్రైవేట్ విభాగంలో యిది హైద్రాబాద్‌లో 1958 సెప్టెంబర్‌లోను, వరంగల్లు, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరులలో 1959 జూన్‌లోను అమలు జరుపబడింది. ఈ సందర్భంలో, హైద్రాబాద్‌లోని జాతీయ ఉద్యోగ సాధక సర్వీసు డైరెక్టరేటులో 1957 డిసెంబర్‌లో ఒక రాష్ట్ర యూనిట్టు ఏర్పాటు చేయబడింది. ఈ పథకం వల్ల మూడు ప్రయోజనాలు సిద్ధిస్తాయి. ఒకటి, ఉద్యోగ సాధక అధికారులకు యెక్కువ వివరాలు అంది ఉద్యోగ పరిస్థితిపై నెలసరి నివేదికల తయారీకి తోడ్పడతాయి. ఆ పైన యిందువల్ల, వారికి యే తరగతి ఉద్యోగులు తక్కువగా ఉన్నారో సరిగ్గా నిర్ణయించటానికి కూడా వీలు కలుగుతుంది. రెండు, చదువు ముగించుకునే విద్యార్థులకు, ఉద్యోగ సహాయాన్ని కోరే యువతీయువకులకు ఉద్యోగం, ఉద్యోగావకాశాలను గురించి సలహా యివ్వటానికి తగిన

సమాచారం అందుతుంది. మూడు, ఒక ఉద్యోగ సాధక కేంద్ర ప్రాంతం లేక నిర్దిష్ట ఉద్యోగ మార్కెట్లుగల యితర ప్రాంతాలలో ఉద్యోగ స్థాయిలోని మార్పులను ఎప్పటి కప్పుడు తెలుసుకొని, పరిశ్రమలు, వృత్తులలోని ఉద్యోగ నిరుద్యోగాల మొగ్గులను ముందుగానే తెలిపేందుకు వీలు పడుతుంది. ఈ పరిశీలన కవసరమయిన వివరాలు మూడు నెలలకొకసారి ఆయా సంస్థల నుంచి సేకరించబడతాయి. ఉద్యోగ మార్కెట్ సమాచార సేకరణ 1958-59 నుంచి ఆరంభమయింది. 30-6-58, 30-9-58, 31-12-58, 31-3-59 లతో అంతమయిన మూడు నెలలకు సంబంధించిన వివరాలు రాష్ట్రింలోని పబ్లిక్ విభాగంలోగల అన్ని వ్యాపార సంస్థల నుంచి తెప్పించబడినవి. ఈ వివరాలకు తుది రూపమివ్వ బడి పంపిణీ చేయబడినవి. 30-6-59, 30-9-59, 31-12-59 లతో అంతమయే మూడు నెలలకు సంబంధించిన వివరాలు పరిశీలింపబడుతున్నవి. ప్రైవేట్ విభాగం పరిశీలనకై హైదరాబాదు సికిందరాబాదు నగరాలు నిర్ణయించబడినవి. పదిమందికి, అంతకంటే యెక్కువ మందికి పని కల్పించే సంస్థలలోనే పర్యాప్తు జరుపబడుతుంది. 30-9-58 తో అంతమయిన మూడు నెలలకు సంబంధించిన వివరాలు సేకరించబడినవి. అటుపిమ్మట హైద్రాబాదు సికిందరాబాదు నగరాలలోని ప్రైవేట్ విభాగంపై నివేదిక తయారు చేయ బడింది. అది యిప్పుడు అందరికీ అందజేయబడుతున్నది. ఉద్యోగ మార్కెట్ సమాచార సేకరణ పథకం రాష్ట్రి వ్యాప్త పథకంగా ప్రకటించబడింది. ఇందుపై అయ్యే ఖర్చును ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు 2: నిష్పత్తిలో భరించాలి.

వృత్తివారీ వివరాలు, పరిశోధన

వృత్తివారీ వివరాలు, పరిశోధనల పథకం 1956-57లో అమలు పరచబడింది. ఈ పథకం క్రింద ముఖ్యంగా, పునరావాస, ఉద్యోగ సాధక డైరెక్టరేటు జనరల్‌లోని సెంట్రల్ యూనిట్టు ఆదేశాల ననుసరించి, రాష్ట్రింలోని వివిధ వృత్తులలోని వారి పేర్లు, ఉద్యోగ వివరాలు సేక రించ బడతాయి. ఈ వివరాల సహాయంతో జాతీయ వృత్తి తరగతుల నిఘంటువు రచించ బడుతుంది. ఆ పైన యీ పథకం క్రింద, రాష్ట్రి వృత్తి సమాచార యూనిట్టు వృత్తి సహాయం, ఉద్యోగ నిర్ణయాలకు అవసరమయిన సాహిత్యాన్ని అనగా శిక్షణా సౌకర్యాలను వివరించే పుస్తకం, ఉద్యోగ సంబంధ విషయాలు మున్నగు వాటిపై వెలువడే చిన్న చిన్న పుస్తకాలకు అనుబంధాలు మున్నగు వాటిని ప్రచురిస్తుంది. శిక్షణా సౌకర్యాలను వివరించే పుస్తకంలో ఆంధ్ర ప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలోను, కేంద్ర, రాష్ట్రి, ప్రైవేటు సంస్థలలోను యిచ్చే శిక్షణకు సంబంధించిన సమాచారం యివ్వ బడుతుంది. ఏదో నిర్దిష్టమయిన వృత్తులకు దారితీసే శిక్షణ కోర్సుల విషయంలోనే సమాచారం సేకరించ బడుతుంది. సాధారణ విద్యకు సంబధించిన కోర్సులు యిందులో లేవు. ఈ పుస్తకాలు ఉద్యోగ సలహాదార్లు, కెరియర్ మాస్టర్లు మున్నగు వారికి అవసరమయిన సమాచారాన్ని అందించి వృత్తి సహాయ, ఉద్యోగ సలహాల విషయంలో వారికి తోడ్పడతాయి. ప్రణాళికల తయారీకి కూడ యీ సమాచారం ఉపకరించ గలదు. ఈ పుస్తకం రచన, ముద్రణపూర్తి అయినవి. ప్రతులు ఉద్యోగసాధక కేంద్రాలలో అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి.

ఈ ఉద్యోగసాధక సేవ తెలంగాణా ప్రాంతంలో ఒకే రీతిగా అభివృద్ధి కాలేదు. 1956 వరకు తెలంగాణా ప్రాంత మంతటికీ హైదరాబాదు, వరంగల్లులలో రెండే రెండు ఉద్యోగసాధక కేంద్రాలుండేవి. 1957-58లో ఆదిలాబాదు, నిజామాబాదు, నల్గొండలలో మరి మూడు కేంద్రాలు, 1958-59లో కరీంనగరం, ఖమ్మంమెట్టులలో మరి రెండు కేంద్రాలు తెరువ బడినవి. 1960-61లో మెదక్, మహబూబునగరాలలో రెండు కేంద్రాలను తెరవాలని సంకల్పం.

యువజన ఉద్యోగసాధక కార్యక్రమం

1957-58లో హైదరాబాదులోని ప్రాంతీయ ఉద్యోగ సాధక కేంద్రంలో ఒక వృత్తిసహాయ యూనిట్టు ఏర్పాటు చేయ బడింది ఇందులో యువజన ఉద్యోగసాధక కార్యక్రమం, ఉద్యోగసలహా అని రెండు విభాగాలున్నాయి. అటు పిమ్మట విజయవాడ, కర్నూలులలోని సబ్-రీజియనల్ ఉద్యోగ సాధక కేంద్రాలలోను, గుంటూరులోని జిల్లా ఉద్యోగసాధక కేంద్రంలోను మరి మూడు యూనిట్లు తెరువ బడినవి. ఈ రెండు విభాగాల క్రింద కూడ వ్యక్తి అభి

రుచి, దేహదార్ఢ్యం, విద్యార్హతలు మున్నగు వాటికి తగిన ఉద్యోగం చూపుట కొకవంక, జాతి మానవ బలగాన్ని బహుళ శక్తివంతంగా వినియోగించు కొనుటకొకవంక కృషి సలుప బడుతుంది. మొదటి విభాగం క్రింద యువకులకు, రెండవదాని క్రింద, కొంత కాలం ఉద్యోగంచేసి మరొక ఉద్యోగంలో చేరగోరు వయోజనులకు సహాయం చేయ బడుతుంది. వృత్తి సహాయ విభాగాలు యీ సంవత్సరం 17 వేల 269 మంది యువకులకు సహాయం చేసినవి. 44 మంది యువకులకు ఉద్యోగాలు చూపబడినవి. 20 మందికి శిక్షణ కోర్సులలో ప్రవేశం కల్పించ బడినది.

మక్షికా వ్రణ మిచ్ఛన్తి ధన మిచ్ఛన్తి పార్థివాః ।
నీచాః కలహమిచ్ఛన్తి శాన్తి మిచ్ఛన్తి సాధవః ॥

(ఈగలు వ్రణము కోరును. రాజులు ధనము కోరుదురు. నీచులు కలహము కోరుదురు. సాధులు శాంతి కోరుదురు)

* * *

హస్త యోర్భూషణం దానం సత్యం రాజ్ఞాం విభూషణమ్।
సర్వేషాం భూషణం నీతిః మానస్త్రీణాం విభూషణమ్ ॥

(చేతులకు భూషణము దానము. రాజులకు భూషణము సత్యము. సకల జనులకు భూషణం నీతి. స్త్రీలకు భూషణము మానము.

* * *

వదలక పూర్వజన్మ విభవ వ్యయహేతువు లౌట నంవదల్
మది దలవంగ నాపదలె మాన్యసుహృజ్జన బంధుకోటికిన్
హదనున మేలుసేత చతురానన సంభవశాస్త్ర పద్ధతిన్
దదుచితమైన శాంతికి విధానము నిక్క మెరుంగ వచ్చినన్.

"అల్లసాని............"

జంధ్యాల వేంకటేశ్వర శాస్త్రి "శాంతిశ్రీ"

సీ॥ "గొజ్జంగి పూపొదల్ కురియంగ"చలువదొ
న్నెల నున్న పన్నీట జలక మాడి
"కనటువో బీరెండ కరగి క్రఁనంటి"
వలచు జవ్వాజితో తలను దువ్వి
"సద్యోవి నిర్భిన్న సారంగ నాభికా"
కస్తూరి దీసి మొగాన దిద్ది
"ఘనసార తరువులు తనుదాన దొరగిన
రమణ కర్పూరహో రతులనంది"

ద్రాక్ష పందిళ్ళ విమల గాంఢర్వమాని
కృష్ణ రాయల పట్టపుటేను గెక్కి
పుట్టు భోగాల తేలిన పువ్వు బోణి
పెద్దన కవీంద్రు రసవత్కవిత్వముగ.

ఆ॥వె॥ అల్లసాని ద్రాక్ష అల్లిక జిగిబిగి
నవరసమ్ము లొలుకు నవిరళమ్ము
ఉత్పలమ్ములందు నుప్పొంగు మధుధార
లెగయు నాగకుండ యిందు వైపు.

ఉ॥ తేనియ పిల్ల కాలువలో !
తీయని తంగెటి జున్ను గడ్డలో !
జ్ఞానపురత్న పేటికలో !
శారిక కంఠ నినాద సూక్తులో !
సానలు తీర్చి పేర్చిన, స్వ
జాతి మణీ నికరంబులో ! యనన్
జాను తెనుంగు హంగులు సు
సంస్కృత శోభలు కుమ్మరించెడిన్.

ఆ॥వె॥ కాళిదాసు వంటి కవివరుండవు నీవు
భోజరాజు వంటి భూపుడతడు
సంస్కృతమ్ము వంటి సద్భాష మనతెన్గు
మార్గదర్శి కవిత మను చరిత్ర.

తే॥గీ॥ "ఆంధ్ర కవితా పితామహా!" యనిన పిలుపు
కాలిగండ పెండేరంపు ఘల్లు ఘల్లు
భవ్య భారతి ముఖమంట పమ్మునందు
కృష్ణ రాయల కీర్తి మ్రోగించు గంట.

వరకృపభృత్యులందు నిజవర్గమునందనుకూల వృత్తి గా
పురుషులయందు శౌర్యము సుబుద్ధులయందను రక్తిదాల్మి స
ద్గురువుల యందు గౌరవము కోవిదులందు నయంబురాజులం
దరిజనులందు శౌర్యము మృగాక్షులయందు ప్రగల్భ భావ మీ
వరుస గళా ప్రవీణులగు వారల యందు వశించులోకముల్.

* * *

అనిచ్ఛయాపిసంస్పృష్టోదహత్యే వహిపావకః (చూడక ముట్టుకున్నా నిప్పు కాలుతుంది).

నవ్యసాహితీ సమితి-అఖిల భారత తెలుగు రచయితల ప్రథమ మహాసభలు

బోయి భీమన్న,
పోతుకూచి సాంబశివరావు

తెలుగు సాహిత్య రంగంలో నవ్యసాహితీ సమితి గత ఎనిమిది సంవత్సరాల నుంచి చేస్తున్న కృషి సర్వవిదితము. వివిధ సాహిత్యకారుల సహకారంతో యీ నాడు అఖిల భారతదేశం నుంచి ఆరువందలు పైగా సభ్యులు కలిగి విస్తృతమయిన యీ సమితి యీనాడు అఖిల భారత తెలుగు రచయితల ప్రథమ మహాసభలు జరుపాలని నిశ్చయించింది. భారతదేశంలోని వివిధ ప్రముఖ భాషలకు అఖిల భారత స్థాయిలో మహాసభలు జరుగుతున్నాయి. మన దేశంలో భాషలలో అగ్రస్థానం వహించిన తెలుగు భాషకు తగిన గౌరవం ప్రతిపత్తి కలుగచేయడానికి, తెలుగు సాహిత్య ప్రతిభను ప్రపంచమంతా చాటడానికి, తెలుగు రచయితలందరు సమిష్టి కృషి సల్పి, తెలుగు సాహిత్య రంగంలో నిర్మాణాత్మకమైన కృషి సల్పడానికి. మహాసభల కార్యక్రమం సమితి ఏర్పరచింది. తెలుగు సాహిత్య చరిత్రలో యిది ఒక నూత్న ఉద్యమం. ఈ ఉద్యమం ఫలించి, తెలుగు సాహిత్య లోకంలో నూత్న చైతన్యం కలగ గలదని ఆశిద్దాం.

ఈ మహాసభల నిర్వహణకు సమితి మొదట ఒక ఉప సంఘం ఏర్పరచినది.

1. బోయి భీమన్న (అధ్యక్షులు)
2. పోతుకూచి సాంబశివరావు (సమావేశకర్త)
3. భాస్కరభట్ల కృష్ణారావు
4. దేవులపల్లి కృష్ణశాస్త్రి
5. కాళోజీనారాయణరావు
6. కీ.శే. కురుగంటి సీతారామయ్య

సాహిత్య రంగంలో వివిధ ఉద్యమాలకు సంబంధించిన రచయితలందరు మహాసభలకు వచ్చునట్లు, తెలుగుసాహిత్య చరిత్రనంతా వివిధ వ్యాసాల ద్వారా సింహావలోకనం చెయ్య కలుగునట్లు, తెలుగు సంస్కృతి చరిత్ర, విశదమగునట్లు నిర్ణయించి యీ ఉప సంఘం వివిధ సాహిత్య విభాగాలను యీ మహసభలలో ఏర్పాటు చేసింది. సంస్కృత విజ్ఞానానికి ఆంధ్రుల సేవ, తెలుగు వాఙ్మయం, ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యం దక్షిణాది భాషల గోష్ఠి, చరిత్ర -కళ-:-యీ వివిధ విభాగాలలో చదువబడే వ్యాసాలు తెలుగు భాషా కృషిని సమగ్రంగా పరిశీలించ గల్గుతాయి. యీ వ్యాసాలన్నీ గ్రంథాల రూపంలో వెలువర్చాలని సమితి కృషి సల్పుతోంది. మహాసభలకు వచ్చు ప్రతినిధులందరూ కవిసమ్మేళనము, ముగింపు సభలలో పాల్గొని తమ సందేశాలు యివ్వగలరు. ప్రతినిధుల సమావేశాలలో, యీనాటి తెలుగు సాహిత్యం- రచయిత ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు కూలంకషంగా చర్చించి తీర్మానాలు జరిపి, ఆ తీర్మానాలు అమలు జరుపడానికి, ఒక సలహా సంఘం ద్వారా సమితి ముందు ముందు కృషి చెయ్యగలదు.

ఈ మహాసభల నిర్వహణ భారం వహించటానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు అంగీకరించడం ఎంతో ముదావహం. తెలుగు సాహిత్యానికి రాజగౌరవం సిద్ధించింది. తెలుగు సాహిత్య చరి

త్రలో జరిగే యీ నూత్న యుద్యమానికి ప్రభుత్వ ఆదరణ సంపూర్ణంగా ఉంచవడానికి శ్రీ సంజీవయ్యగారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా ఉండుటయే తార్కాణం. వీరి ఆధ్వర్యంలో మహాసభలు దిగ్విజయంగా జరుగగలవనుట తథ్యం. మహాసభల ఆహ్వాన సంఘ కార్యవర్గంలో వివిధ సాహితీ ప్రియుల, సంస్థల ప్రాతినిధ్యమూ, సహకారమూ లభించాయి. సాహిత్య అకాడమీ, ఆంధ్ర సారస్వత పరిషత్తు, థియేటర్ సెంటర్, పురపాలక సంస్థల ప్రతినిధులు, వ్యక్తిగతంగానే కాకుండా, సంస్థల సంపూర్ణ సహకారాన్ని యీ మహాసభలకు అందిస్తున్నారు. జంటనగరాలలో సంస్కృతి, విజ్ఞానాలకు ప్రోత్సాహమిస్తున్న యీ సంస్థలు, తదితర సంస్థలు మహాసభల నిర్వహణలో పూర్తి చేయూత నివ్వడం గర్వించదగిన విషయం. ఇదే విధంగా మద్రాస్ సినీరంగం నుంచి, ఢిల్లీ ఆంధ్ర సంస్థల నుంచి కలకత్తా, బొంబాయిల నుంచి కూడా ప్రతినిధులు కార్యవర్గంలో చేరారు. ఇన్ని విధాల బహుళ ప్రాతినిధ్యం వహించిన కార్యవర్గం, మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది.

వివిధ సాహిత్య విభాగాలకు ప్రసిద్ధులయిన పండితులు, విజ్ఞాన వేత్తలు అధ్యక్షులుగా నియుక్తులయ్యారు. శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు, సంస్కృత విజ్ఞానానికి ఆంధ్రుల సేవ; గిడుగు సీతాపతి-తెలుగు వాఙ్మయం- శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం-ప్రాచీన సాహిత్యం, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు-ఆధునిక సాహిత్యం-; శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య-చరిత్ర-కళ; శ్రీ కె.యం. జార్జి-దక్షిణాది భాషల గోష్ఠి-విభాగాలకు అధ్యక్షత వహిస్తున్నారు. యీ వివిధ సాహిత్య విభాగాలలో విషయ చర్చ సమగ్రంగా ఉండునట్లు వ్యాసాలు నిర్ణయించబడినాయి.

ఈ మహాసభలకు అఖిల భారతదేశం నుంచి ఇంత వరకు 350 మంది పైగా రచయితలు ప్రతినిధులుగా చేరారు. ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, కోయంబత్తూరు, ఒరిస్సా, మారిషస్‌దీవులు మొదలగు వివిధ ప్రాంతాలలో స్థిరపడిపోయిన తెలుగు రచయితలంతా ప్రప్రథమంగా ఒక వేదిక మీద కలుసుకొనే అవకాశం యీ నాడు ఏర్పడుతోంది. రచయితల పరస్పర పరిచయాలు, సాహిత్య రంగంలో క్రొత్త ఉత్సాహానికి, కార్యనిర్వహణకు దారితీయగలవు. తెలుగు రచయితలతో కలిసి తమ సాహిత్య కృషిని వెల్లడిస్తూ, స్నేహభావం పెంపొందించుకోడానికి దక్షిణాది భాషల రచయితలను కూడా ఆహ్వానించాం. విదేశ రాయబార కార్యాలయాల పరిశీలకులు కూడా ఈ మహాసభలు చూడటానికి రాగలరు.

మహాసభలకు ప్రతినిధులుగా చేరినవారి గురించిఆంగ్లంలో "Who is Who" అనే గ్రంథం వెలువడుతోంది. తెలుగు రచయితలకు అంతర్జాతీయ ప్రసిద్ధి కలుగజేయాలనే ఆకాంక్షతో యీ గ్రంథ ముద్రణకు మహాసభల కార్యవర్గం పూనుకుంది. ఇది కాక, ఒక ఉత్తమమైన సోవనీర్ కూడా వెలువడుతోంది. యీ మహాసభల నిర్వహణకు సుమారు అయిదు వేల రూపాయలు అంచనా వేయబడినది.

నవ్యసాహితీ సమితి గత ఎనిమిది సంవత్సరాల నుంచి చేస్తున్న సాహిత్య కృషి ప్రశంసనీయం. గత సంవత్సరం వివిధ పత్రికలలో అచ్చుపడిన కథలన్నీ పరిశీలించి, ఉత్తమ కథానిక ఎన్నిక చేసి, తెలుగు కథానికా రచయితలకు నూత్న ప్రోత్సాహం కలగచేసింది. ఈ సంవత్సరం కవిత, కథ, నవల, నాటకము యీ విభాగాలలో ఉత్తమమైన గ్రంథాలకు బహుమతులిస్తామని ప్రకటించింది. అన్ని దృక్పథాలను సమన్వయ పరుస్తూ రచయితలు కలిసి స్నేహంగా బ్రతకాలనే ప్రాతిపదికపై, ఒక ఉత్తమ కవితా సంకలనము "నవ్యసాహితి"ని ప్రచురించింది. ఏకాంకికలలో పోటీలు జరిపి, అయిదు ఏకాంకికలు వెలువర్చింది. సభ్యులైన నాటకకర్తల క్రొత్త నాటకాలు నూత్న వైవిధ్యంతో ప్రదర్శించడానికి అనువుగా నాటకశాఖ స్థాపించింది. భారతదేశంలో వివిధప్రాంతాలలో ప్రతినిధులను నియమించి, వారి ద్వారా తెలుగు సాహిత్య కృషి వ్యాప్తం చేస్తోంది. విరివిగా రచయితల సమావేశాలు జరిపి, క్రొత్త రచయితలకు ప్రత్యేక ప్రోత్సాహం కలుగజేస్తూ, సాహిత్య కార్యక్రమాలన్నీ అందరికీ తెలిసేలా ఒక త్రైమాసిక పత్రిక నడుపుతూ, సమితి యింత వరకు సాహిత్య కారుల మన్ననలు పొందింది. తెలుగు సాహిత్యాన్ని వివిధ ప్రాంతీయ భాషల్లోకి, హిందీ, ఆంగ్ల భాషల్లోకి అనువాదాలు చేయించి, మన సాహిత్య ప్రతిభ అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో కొన్ని ప్రణాళికలు సిద్ధ పరిచి, అమలు జరుప

డానికి కృషి సల్పుతోంది. త్వరలోనే రచయితల ప్రచురణ సంస్థ స్థాపించడానికి ప్రయత్నం జరుగుతోంది. ఈ సంస్థ నిర్మాణానికి రచయితల నుంచి ఎంతో ఉత్సాహం కనపడుతోంది.

ఈ విధంగా కృషి చేస్తున్న నవ్య సాహితీ సమితి అఖిలభారత తెలుగు రచయితల ప్రథమ మహాసభలు ఏర్పాటు చేయడం అందరికీ హర్షప్రదంగా ఉంది. కేంద్ర సాహిత్య ఎకాడమీ కూడా యీ మహాసభలకై సుహృద్భావం వెలిబుచ్చింది. వారి అధ్వర్యంలో శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి పర్యవేక్షణలో వెలువడుతున్న ''తెలుగు కావ్యమాల'' కవితా సంకలనం యీ మహాసభల సందర్భంలో డా. రాధాకృష్ణన్ విడుదల చేస్తున్నారు. తెలుగు రచయితల యీ సమిష్టి కృషి కేంద్ర సాహిత్య ఎకాడమీ గుర్తించడం ముదావహం.

ఈ సభల సందర్భంలో ఒక పుస్తక చిత్రలేఖ ప్రదర్శన ఏర్పాటవుతోంది. ఇందులో ఉత్తమ గ్రంథాలు, ప్రతినిధుల పుస్తకాలు 2000 లు తక్కువ కాకుండా ప్రదర్శింప బడుతున్నాయి తెలుగుభాషా సమితి యీ ప్రదర్శనలో పాల్గొంటోంది.

మహాసభల ఆవరణకు సరస్వతీ నగరమని పేరు పెట్టబడింది. ఎప్పుడూ విని ఎరుగని, ఒక సరస్వతీ పతాక ఈ సందర్భంలో ఆవిష్కరింప బడుతుంది. తెలుగు సాహిత్య రంగంలో నవ్యసాహితీ సమితి చేస్తున్న యీ నూత్న యుద్యమం తెలుగు సరస్వతికి క్రొత్త వన్నెలు తీర్చి దిద్దగలదని సాహిత్యలోకం గాఢంగా విశ్వసిస్తోంది.

సంగీత మపి సాహిత్యం సరస్వత్యాః స్తనద్వయం
ఏకమాపాత మధురమన్య దాలోచనామృతం.

(సంగీత సాహిత్యాలు సరస్వతీ దేవి కుచాలవంటివి. సంగీతం వినగానే మధురానుభూతిని ప్రసాదిస్తుంది. సాహిత్యం ఆలోచించిన కొలదీ అమృతాన్ని వర్షిస్తుంది.)

* * *

సంగీత సాహిత్య కళా విహీనః
సాక్షాత్పశుః పుచ్ఛ విషాణ హీనః

(సంగీత జ్ఞానం, సాహిత్య జ్ఞానం లేని మనిషితోక, కొమ్ములు లేని పశువే),

శబ్దాశ్రయ హాస్యము – అస్తవ్యస్త పదప్రయోగము

— ముని మాణిక్యం నరసింహారావు

అసలు హాస్యము అంటే ఏమిటి ?

నవ్వు పుట్టించేది హాస్యము అని స్థూలంగా చెప్పవచ్చు. ఎవ్వరికి నవ్వుపుట్టించేది అంటే సహృదయునికి ఆరోగ్యవంతునికి నవ్వుపుట్టించేది హాస్యము అనవచ్చు

సృష్టిలో నవ్వగల ప్రాణి ఒక్క మనుష్యుడే । ఏ ఇతర ప్రాణీ నవ్వ లేదు, కోతులు ఇకిలిస్తవి కాని ఆ ఇకిలింపు ఆనందంలో నుంచి, మనో వికాసమువలనా కలిగిందని చెప్ప లేము.

ఆనందాన్ని బాహిర రూపంలో ప్రదర్శించకల శక్తి ఒక్క మానవునికే ఉన్నది అని అనవచ్చు. కోకిల సంతోషంతో పాడుతుంది గదా అది ఆనందాన్ని వ్యక్తం చేయడం లేదా అంటారేమో । కడుపునిండా మావిడి చిగురులు మెక్కి అది సంతోషంతో అలాగ కూస్తున్నదో లేక కడుపు నొప్పి వలన బాధ పడుతూ అల్లాగ రెట్టించి అరుస్తున్నదో మనము చెప్పలేము.

జంతువులు చాలా వరకు కోపాన్ని బాధను ప్రదర్శిస్తవి గాని ఆనందాన్ని ప్రదర్శించ లేవు,

కాబట్టి ఆనందం అనేది అనుభూతులలో పై స్థాయిలోవిది. జీవపరిణామములో పైకి పోయినకొద్దీ ఈ ఆనందానుభూతి ఎక్కువ అవుతుంది.

ఈ ఆనందానుభూతి బ్రహ్మానంద సహోదరమైనది. అట్టి ఆనందానుభూతిని హాస్యరూపంలో ప్రదర్శించే శక్తి ఒక్క మానవునికే సాధ్యము. దేవతలకూ సాధ్యమే. ఈశ్వరుడు ఆనంద స్వరూపుడు ఆనందం మూర్తీభవిస్తే భగవంతుడైనాడు. అందుకనే మనదేవతలను మందస్మిత వదనారవిందులనుగా మనము చిత్రించుకొన్నాము.

ఆనందము యొక్క పరాకాష్ఠ ఈశ్వరుడు. ఈశ్వరత్వము ఆనందమయము. అక్కడ ఇంకో భావము లేదు. కాబట్టి ఆనందాన్ని పొందడము, అనుభవించడమూ దేవతా లక్షణము.

నవ్వు దైవత్వ చిహ్నము. జీవితంలో నవ్వ గలగడము దైవత్వాన్ని సాధించడము అన్న మాట ఈ అనుభూతి ఎంత ఎక్కువ చేసుకొంటే అంత బాగా మనము దైవత్వాన్ని సాధించ గలగతాము.

ఒక్కనిమేషమాత్రము ఆనందాన్ని పొంది నవ్వగలిగినా ఆ ఒక్క నిమిషమూ మనము. దైవత్వ లేశాన్ని పొందగలిగినాము. ఆక్షణంలో మనకు పరమ శివుని సాన్నిధ్యం లభిస్తుంది. నవ్వు యొక్క మాహాత్మ్యం అటువంటిది.

అట్టి పరమ భాగవతమైన నవ్వు. శివ ప్రదమైనదీ. సుందరమైనదీ. క్షుద్రత్వాన్ని, అల్పత్వావి రాగద్వేషాదులనూ నమిలి మ్రింగి వేయటానికి సమర్థమైనదీ నవ్వు. అట్టి పవిత్రమైన నవ్వును జనింప చేయగల రచనయే ఉత్తమ హాస్యరచన.

మనలను భూమి నుండి దివికి లేవ నెత్తగల శక్తి. మనకు మనః ప్రసన్నతను హృదయ నైర్మల్యాన్ని బ్రహ్మానంద సహోదరంమైన ఆనందానుభూతిని ప్రసాదించే బలము, క్షణమాత్రమైన మనకు దైవత్వం ఆపాదించగల మహత్తు అట్టి ఉత్తమ హాస్యానికే ఉన్నది.

ఇక ఈ హాస్యము సాధించడం ఎల్లాగు । అది ఏ విధంగా సాధింప బడుతూ ఉందీ- అంటే హాస్యము అనేక ప్రకరణాలలో సాధించ వచ్చు. వాటిలో రెండు పద్ధతులు ప్రసిద్ధమైనవి. కేవలము శబ్దముల కూర్పు చేర్పులలో వికృతిని సాధించి హాస్య సృష్టి చేయడం ఒక పద్ధతి.

దానిని శబ్దాశ్రయ హాస్యము అన్నారు. అర్థ స్ఫూర్తి వలన, వికృతిని సాధించి తద్వారా హాస్య సృష్టి చేయడం రెండో పద్ధతి. దీనిని అర్థాశ్రయ హాస్యము అన్నాము.

శబ్దాశ్రయ అర్థాశ్రయ హాస్యాల భేదము క్లుప్తంగా ఇది. శబ్దాశ్రయ హాస్యంలో పదాడంబరము, పాండిత్య ప్రకర్ష ఉండవు శబ్దాలను ఒక విధంగా కూర్చడం వలనా ఒక విధంగా ఉచ్చరించడం వలన, విరవడంవలనా హాస్యము ఉత్పన్నం అవుతుంది. 'అన్య భాషా పద సహచర్యము వలన ఏర్పడిన వైపరీత్యం కూడా ఈ రకము హాస్యానికే కారణమే!

అర్థాశ్రయహాస్యము అట్టి సాధన వలన పుట్టడంలేదు. సహజంగా భాషలో ఉండే ఒక విలక్షణము ఒక అనౌచిత్యము, ఒక విరుద్ధ భావ సంకలనము విపరీత భావ ప్రకటన, ఒక హఠాత్ జనితమైన ఊహ అర్థాశ్రయ హాస్యానికి మూలము.

ఈ హాస్య భేదాలను గురించి విపులీకరణ నేను వ్రాస్తూ ఉన్న తెలుగు హాస్యము అనే పుస్తకంలో ఉంది. ఆ విషయం అంతా సమగ్రంగా ఈ చిన్న వ్యాసంలో ఇమడదు.

ప్రస్తుతం నేను చెప్పదల్చుకొన్న విషయము ఏమిటి? అంటే ఈ శబ్దాశ్రయ హాస్యము అనేక ప్రకరణాలలో సాధించ వచ్చుననీ అందులో ఒకటి అస్తవ్యస్తపద ప్రయోగము అనీ! ఈ విషయాన్ని గురించే ఈ వ్యాసంలో ముచ్చటిస్తాను.

అస్తవ్యస్త పద ప్రయోగం అంటే మాటలను, అటున్నవి ఇటూ ఇటున్నవి అటూ వేయడము. ఇల్లాగ మాటలను గాని అక్షరాలను గాని తారుమారు చెయ్యటం వలన ఒక విధమైన వాగ్వికారము సిద్ధిస్తుంది. అది హాస్యానికి మూలము అవుతుంది.

మాటలు తారుమారు కావడానికి తొందరపాటు, భయము, ఆవేశమూ, తొట్రుపాటు కారణాలు కావచ్చు.

బుద్ధి కుశలురు ఈ తడబాటు వలన ఉత్పన్నమయ్యే వాక్చమత్కృతిని గుర్తించి అల్లాంటి చమత్కారాన్ని బుద్ధి పూర్వకంగానే సృష్టించవచ్చు.

కళా సృష్టి అంతా ఆ విధంగానే జరుగుతుందిగదా ప్రకృతిలో పుష్పాలు ఉన్నవి. దాని లోకోత్తరమైన అందాన్ని చూచి మనోహరమైన రంగును గుర్తించి అదే మోస్తరు పుష్పాన్ని కళాశీలి కృత్రిమంగా తయారు చేస్తాడు. అదేమాదిరిగా హాస్యశీలుడు ఈ రకము శాబ్దిక వైకృతిని సృష్టిస్తున్నాడు.

శబ్దాల మార్పు వల్ల గాని కేవలమూ వర్ణక్రమంలో అస్తవ్యస్తత వల్ల గాని ఇల్లాంటి వాగ్చమత్కృతిని సాధించవచ్చు.

ఒక కుర్రవాడు, ఉద్యోగాన్వేషణలో ఒక అధికారిని చూడడానికి ఆయన ఇంటికి వెళ్ళాడు. గేటువేసి ఉన్నది. తీసుకొని లోపలికి పోవాలె. తీస్తే ఎవరైనా కోప్పడుతారేమోనని భయం.!

కాసేపు తటపటాయించాడు ఆ కుర్రవాడు. చివరకు ఎల్లాగో ధైర్యంచేసి గేటు తీస్తూ ఉండగా. కుక్క ఒకటి భయంకరంగా అరుస్తూ లోపలి నుంచి వచ్చింది. పాపం కుర్రవాడికి మరీ భయం వేసింది. దిగాలుపడి నుంచున్నాడు.

ఇంతలో ఆ అధికారి వచ్చి ఈ పిల్లవాణ్ణి చూచి. ఎవరు నీవు? అని గర్జించాడు. ఆ కుర్రాడికి ఉన్న ధైర్యం కూడా పోయింది. అప్పుడు కలిగిన తడబాటులో ఆ అబ్బాయి అన్నాడూ" ''ఐ తీస్-ది-గేట్ సర్. ఇటీజుమూస్.''

ఈ మాటలు ఇంగ్లీషులో ఇన్నవి. అనుకోండి. అయినా తొట్రుపాటువలనా భయంవలనా జరిగే పనికి ఇది ఉదాహరణ కావడానికి అభ్యంతరం ఏమీ లేదు.

అస్తవ్యస్త పదప్రయోగం వలన జనించే హాస్యము ఇట్లాంటిది. దీనిని మాటల తడబాటువలన వచ్చే హాస్యము అంటే మరీ బాగుంటుంది. ఇందులో అస్తవ్యస్త ప్రయోగం ఏమీ లేదని గుర్తించినవాళ్ళకు. ఇక సిసలైన అస్తవ్యస్త పదప్రయోగానికి వద్దాము. అటువంటి వ్యాపారాల్లో ఒకదాని పేరు. ఇంగ్లీషులో స్పూనరిజం అంటారు.

ఈ వ్యాపారం మన తెలుగు సంభాషణలో ఉన్నా, దీనిని ఒక హాస్య ప్రక్రియగా మన లాక్షణికులు గుర్తించినట్లు కనపడదు. అసలు హాస్య విశేషాలను చాలా వదిలేశారేమో మనవాళ్ళు!

ఈ హాస్యపు పలుకుబడి ఎల్లా ఉంటుందో దాని లక్షణాలేమిటో చెప్పే ముందు ఒక్క ఉదాహరణ ఇస్తే దాని స్వరూపం బాగా తెలుస్తుంది.

ముద్దు సుబ్బయ్యగారు అని ఒకరు ఉండేవారు మాటలు తడబడో, 'చమత్కారానికో' ఏమో కాని కొంత మంది ఆయనను, సుబ్బా ముద్దయ్యగారు అనేవారు.

ఇల్లాగ మాటలను తిరగేసి చమత్కారాన్ని సాధిస్తే దాన్ని స్పూనరిజం అంటారు.

అస్తవ్యస్త పదప్రయోగ విశేషాలలో ఇది ఒకటి.

ఒక లాక్షణికుడు స్పూనరిజాన్ని ఈ విధంగా నిర్వచించాడు.

A twist of transposing of words or syllables is called spoonerism. This derives from Spooner an absent minded British prof ssor who during a talk at a women's college meant to speak of weary benches that contronted him. Instead he said "I address this audience of weary wenches"

మాటలు తడబడడం వలన ఒక మాట అనబోయి వర్ణ క్రమంలో దానికి అతి సన్నిహితమైన ఇంకోమాట అనడం వలన, ఈ రకమైన చమత్కారం జనిస్తుంది.

ఒక విద్యార్థి తన ఉపాధ్యాయునితో మాట్లాడుతూన్నప్పుడు ఆ గుఱ్ఱము గుడ్డిది అనిచెప్పాలిసి వచ్చింది-పండితులతో మాట్లాడుతున్నాడు కాబట్టి కాస్త మంచి పదం ఉపయోగిద్దాము గుఱ్ఱం అనే మాట మరీ తేలికగానూ తెలుగుగానూ ఉందనుకొన్నాడు-ఏ మాట ఉపయోగిద్దామూ అని ఆలోచిస్తే-అశ్వము అనే మాట బాగుందని తోచింది. కాని ఆ తొందరలో గుఱ్ఱము అనే మాట పైన అశ్వము అనే మాట ఎక్కి చటుక్కున ఆ కుఱ్ఱవాడు-"గుశ్వము గుడ్డిది సార్" అన్నాడు-ఇది స్పూనరిజం అంతే.

సరిగ్గా ఇదే మోస్తరు కథ ఇంకోటుంది. ఒక కుఱ్ఱవాడు పై అధికారితో గుఱ్ఱము చచ్చిపోయింది అని చెప్పాలిసి వచ్చింది. అది అంతకు క్రితం రోజుననే ఆ అధికారి ఇంటికి వచ్చింది - వచ్చిన చచ్చిన అనే మాటలు తారుమారైనవి ఆ తొందరలో "సర్ సర్-నిన్న చచ్చిన గుఱ్ఱం ఇవ్వాళ వచ్చింది సార్" అన్నాడు. నిన్న వచ్చిన గుఱ్ఱం ఇవ్వాళ చచ్చింది అనబోయి. స్పూనరిజం నడక అల్లాగ ఉంటుంది.

అల్లాగే కారెంపూడి సూరయ్యగారు సూరంపూడి కారెయ్య అయినాడు ఈ వ్యాపారం వల్ల.

మాటలేకాక ఒక మాటలో ఉండే అక్షరాలు అటున్నవి ఇటూ, ఇటున్నవి అటూ జరగడం వల్ల ఈ శాబ్దిక వైచిత్రి సిద్ధిస్తుంది. రైలు పెట్టెలో అంతా కూర్చున్నారు ఇరుకుగా ఉంది ఒకాయన ప్రక్కవాడితో కొంచెం "జరగండి, సద్దుకు గూర్చుందాం" అనబోయి, కాస్త జరగండి గుద్దుకు సద్దాం అన్నాడట; మాటలోని అక్షరాలు జారిపోయి. వాటికి సన్నిహితమైన క్రొత్త అక్షరాలు శబ్ద శరీరంలోకి ప్రవేశించడం వల్ల ఆ శబ్దానికి ఈ వికృతి వచ్చింది.

చదువుకొంటూనే నిద్రపోయినాను అనే వాక్యం ఈ విధమైన అవకతవకకు లోనై నిద్రపోతూనే చదువుకొన్నాను అయింది.

ఒక విద్యార్థి నా దగ్గరకు వచ్చి "పేపర్లు "రుద్దారా" మాస్టారూ?" అని అడిగాడు. "రుద్దుతున్నారా నాయినా. ఒక్కొక్క పేపరే పట్టుకొని రుద్దుతున్నాను. ఇంకా అన్నీ రుద్ద లేదు" అన్నాను. నాలో నేను నవ్వుకొన్నాను. దిద్దారా అంటానికి తడబాటు మూలంగా వచ్చిన రూపం రుద్దారా అని!

ఈ మోస్తరు పలుకుబడి సాధారణంగా అప్రయత్నంగా అనుకోకుండా, వస్తూ ఉంటుంది. అయితే ప్రతిభాశాలి అయినవాడు, కావాలని, ఇల్లాగ తారుమారు చేసి, హాస్య సృష్టి చేస్తాడు. అది ప్రతిభతో కూడుకొన్న విషయం అని గ్రహించవలసి వుంది.

అచ్చు తప్పులలో జరిగే పని అక్షరాలు. ఇటున్నవి అటూ, అటున్నవి ఇటూ పడడమే; లేక ఒక అక్షరానికి బదులు అదే మోస్తరు మరో అక్షరం రావటమూ జరుగ వచ్చు. స్పూనరిజంలో జరిగే పనే ఇక్కడా జరుగుతుంది.

ఈ అస్తవ్యస్త పద ప్రయోగాలు పొరపాటున లేక ప్రమాద వశం చేత జరిగినా, బుద్ధి పూర్వకంగా జరిగినా, హాస్య స్ఫోరకంగా ఉంటాయి కాని, బుద్ధి పూర్వకంగా ఇల్లాంటి పని వల్ల హాస్యం పుట్టడం సంభవిస్తే, అది ప్రతిభా ప్రదర్శనం అవుతుంది. లేకపోతే ప్రమాద ప్రదర్శనం అవుతుంది.

ఒకసారి జన్మభూమి పత్రికలో ఈ క్రింది వాక్యం అచ్చు అయింది: "నందిగామలో శ్రీ ....రావు గారు, వేయి మంది గల బహిరంగసభలో, ప్రసవించారు" అని ప్రసంగించారు అనడానికి: చదివిన వాళ్లంతా విరగబడి నవ్వుకున్నారు.

ఇంకా కొంత విషయం చెప్తాను. ఈ ఉదంతాలు కాశేశ్వర రావు గారు విని కోపం తెచ్చుకోరా అని మీరు అనుకో వచ్చు. ఎప్పటికీ తెచ్చుకోరు. ఏ మాత్రం హాస్య దృష్టి ఉన్నా ఇటువంటి విషయాలలో కోపం రాదు. పాశ్చాత్య దేశాలలో దేశ నాయకులను అనేక వికృత రూపాలలో (Cartoons) చిత్రిస్తూ ఉంటారు. మనకు తెలిసిన విషయమే। అది।

హాస్యం అర్థం చేసుకోవాలె. అది అంత తేలిక అయిన పని కాదు.

హాస్యం అర్థం చేసుకోవాలంటే సరసుడై ఉండాలె హృదయ నైర్మల్యము కలవాడై ఉండాలె అమాయకుడు సహృదయుడు. హాస్యవచనముల యందు అను రక్తుడూ, అయి ఉండాలె. హాస్యపు పలుకు వినినంతనే హృదయ మును ఆనందంతో నింపుకొనే శక్తి కలవాడై ఉండాలె అటువంటి వారికి హాస్యము రుచిస్తుంది.

సరే ఆ విషయం వదలి—అక్షరాలు అటున్నవి ఇటూ ఇటున్నవి అటూ జరగడంవల్ల లేక ఒక అక్షరం జారి మరో మోస్తరు అక్షరం రావడంవల్ల స్పూనరిజం అనబడే హాస్య ప్రక్రియ ఎల్లాగ సాధింప బడుతుందో మళ్లీ చూద్దాము.

కృష్ణా పత్రిక కృష్ణారావు పంతులుగారి చేతులో ఉన్న రోజులలో జరిగిన విషయం ఇది—శతావధాని చెళ్లపిళ్ల వెంకట శాస్త్రిగారు—బందరు వచ్చి ఉపన్యాసం ఇచ్చారు.

ఆ విషయం పత్రికలో ప్రచురించారు. కృష్ణారావుగారే ఆ వ్యాసం వ్రాశారు. ఆ వ్యాసానికి శీర్షిక—"శవావధాని—చెళ్లపిళ్ల వెంకట శాస్త్రిగారి ఉపన్యాసం"— అని పడ్డది. కృష్ణరావుగారు సహితం నవ్వలేకుండా ఉండలేక పోయి నారు. అయితే ఆ ఫారం అంతా తీసివేసి కొత్తగా మరో ఫారం అచ్చు వేయించారు.

ఇంకో పత్రికలో సరోజినీదేవిని గురించి వ్రాయబడిన వ్యాసంలో అద్భుతమైన అస్తవ్యస్తపద ప్రయోగం జరి గింది. ఆమెగారు ఎక్కడో సైన్య విన్యాసం చూచి మెచ్చు కొని ఏమన్నారు అంటే "సైనికులు దేశాన్ని రక్షిస్తు న్నారు—వారు మన గర్వకారణం" అని. ఆ విషయంగల వ్యాసానికి శీర్షిక—మన దేశంలో సైనికులే గర్వకారణం అని పడ్డది.

మర్నాడు పేపరులో ఈ విషయం చదివి దేశంలోని ప్రజలంతా విరగబడి నవ్వారు.

ఈ అస్తవ్యస్తాలు—స్పూనరిజం అనబడే హాస్య ప్రక్రియలు మిక్కిలి హాస్య జనకంగా ఉంటవి. ఇటువంటి అచ్చు తప్పులకు ముద్రారాక్షసాలు అని పేరు పెట్టాడు మిత్రుడు—భావరాజు నరసింహారావు.

పద ప్రయోగంలో అస్తవ్యస్తత వలన జరిగే మరొక శబ్ద వ్యాపారానికి ఇంగ్లీషులో మేల ప్రాపిజం అని పేరు—ఆ హాస్య ప్రక్రియను గురించి కూడా ఈ ప్రకరణంలోనే చెప్పాలే.

ఒక మాట అనాలని అనుకొని స్వరూపం తెలియకగాని వర్ణ క్రమం తెలియక గాని సరియైన పదమే వాడుతున్నా నని భ్రమపడిగాని ఆ పదానికి దాని సన్నిహితమైన మరోప దమో, లేక అదే పదము యొక్క భ్రష్ట రూపమో వాడితే దాన్ని మేల ప్రాపిజం అంటారు—అస్తవ్యస్త పద ప్రయో గంలో ఇదీ ఒక ప్రకరణము.

పానుగంటి వారి కంఠాభరణంలో ఇల్లాటి శాబ్దిక చమత్కారము పుష్కలంగా దొరుకుతుంది. ఒక ఛాందస బ్రాహ్మణుడు తాను శుద్ధ వైదిక భాషను ఉపయోగిస్తున్నట్లు భ్రమపడి. ప్రాయశ్చిత్వము అంటాడు ప్రాయశ్చిత్తము అనాలని !

ఈ వాక్యము చూడుము "వృషఃకాల స్నానము బ్రాహ్మ ణులకు విధికృత్యమట :"—

ఇల్లాగ ఒక మాటకు సన్నిహితమైయున్న నిరర్థక పదముగాని, విరోదార్థమో విపరీతార్థమో వచ్చే పదంగాని ఉపయోగించడం ఈ రకము హాస్య రచనాసికి లక్షణం.

బందరులో ఒక సారి ఒక సభలో పట్టాభిగారి చిత్ర పటాన్ని ఇన్సురెన్సు కంపినీ వారు వారి హాలులో గోడకు తగిలించారు. దాని పైన తెల్లని పల్చటి తెర వేశారు. ఆ తెగ తొలగించి, దానిని అందరికి కనపడేలాగున చేయడానికి ఓ చిన్న వేడుక జరుపు కొంటున్నారు—జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు–ఆ వేడుకను జరిపిస్తున్నారు.

సభకు రావలసిన వారు అంతా వచ్చిన తరువాత ప్రెసిడెంటుగారు లేచి పంతులుగారి దేశసేవనూ, ముఖ్యంగా వారు కంపినీకి చేసిన సేవనూ గురించి మెచ్చుకొంచి ఎరకు ఇట్లా అన్నారు.

"ఈ మహనీయుని చిత్రపటాన్ని బహిష్కరించే భాగ్యము నాకు కలిగినందులకు నేను ఎంతో గర్విస్తున్నాను"

ఇది పదారువన్నె బంగారంలాంటిమేల ప్రాపిజం.

అయితే పెద్ద పదవులలో ఉన్నవారు. ఈ మాత్రం తెలియకుండా ప్రవర్తిస్తారా అని సందేహించ నక్కర లేదు. "ఈ చిత్ర పటాన్ని బహిష్కరిస్తున్నాను" అని అనడం శబ్దస్వరూపం తెలియక కాదు. ఏదో తడబాటువలన అల్లాగ ఒక మాట అనబోయి ఇంకోమాట అనడము సంభవిస్తూ ఉంటుంది.

ఇల్లాగే రేడియో అన్నయ్యగారు ఒకసారి అనుకోకుండా ఈ రకం హాస్యపు పలుకు పలికారు. ఏదో సందర్భంలో దాని వలన జబ్బు వికటించింది అనబోయి, వికశించింది అన్నారు.

. ఈ మోస్తరు శాబ్దిక వ్యాపారంవల్ల సభ అంతా రసాభాస అయి పోయింది అనే వాక్యము రసభస్మం అయిందిగా మారింది. ఇది మేల ప్రాపిజమే !

మళ్లీ రసభస్వం అనాలని భసరస్మం అన్నాడా అది స్పూనరిజం క్రిందికి వస్తుంది. బుద్ధి జనితోన్మాదుల్ అనబోయి బుద్ధి జతనోన్మాదుల్ అనటం స్పూనరిజం.

ఇల్లాగ ఈ రెండు హాస్య ప్రక్రియలు అతి సన్నిహితంగా ఉండి చెట్టా పట్టాలు పట్టుకొని సంభాషణలలో స్వైర విహారం చేస్తూ ఉంటవి.

ఒక సన్మాన సభలో నన్ను గురించి ఒకాయన మాట్లాడుతూ కీర్తిశేషులైన–ము.న. గారిని గురించి రెండు ముక్కలు చెప్పడానికి నాకు అవకాశం వచ్చినందులకు నేను ఎంతో గర్విస్తున్నాను అన్నాడు-ఇదీ-మేల ప్రాపిజమే!

హాస్యము శబ్దాశ్రయమని అర్థాశ్రయమని రెండు పెద్ద ఖండాలక్రింద విభజించాను. అందులో శబ్దాశ్రయ హాస్యము అనేక విధాల సాధించవచ్చునని చెప్పి, అట్టి పద్ధతులలో ఒకటైన అస్తవ్యస్త పద ప్రయోగము అనే పద్ధతి వలన హాస్యము ఏ విధంగా సాధింపబడుతున్నదో చూపాను.

తెలుగు హాస్యము అని నేనొక పుస్తకం వ్రాస్తున్నాను. అందులోని ఒక ప్రకరణంలోని విషయాలు ఇక్కడ సంక్షిప్త రూపంలో ఇచ్చినాను.

ఒకమాట అనబోయి దానికి సన్నిహిత మైనట్టిగాని సామాన్యమైనట్టిగాని మరో మాట అనడం మేలప్రాపిజం.

ఒక మాటలోను అక్షరాలు, మార్పు చెందితే అది స్పూనరిజం అవుతుంది.

గ మ ని క

"ఆంధ్ర ప్రదేశ్" ఏప్రిలు 1960 సంచికలో ప్రకటింపబడిన "శాలి హాండం" అనే వ్యాసం రచయిత ఆంగ్ల వ్యాసం నుండి అనువదింప బడినది.

వసంత ప్రకృతి

— సంపత్కుమార

చల్లారినట్టి సంసారమ్ము మరలతా
కల కల లాడుచు వెలసినట్లు
ఇర్రింకులింకి పోయినవాగు మరలతా
నిరుదరుల్ నిండ పొంగెత్తినట్లు
ఆకలి కల్లాడు నట్టిడు మరలతా
నిండైన మోముతో నుండినట్లు
పెను చీకటులను మున్గినదిశ మరలతా
నెల వెల్గుతో నందగిల్లినట్లు

అల్ల దుష్పాలనమ్మున నవయు రాష్ట్రి
మది సుపాలనమందు సొంపారినట్లు
మరల వచ్చు వసంత సంబంధ కలన
పచ్చ పచ్చగ ప్రకృతి సంబరము విచ్చె

ఈ పొద కనుపించు నీమూల, లుంగగా
ప్రకృతి పూవుల చీర పద్దయట్లు
ఈ మోదుగనిపించు నీవైపు గుమ్మగా,
ప్రకృతికి కుంకుమ భరిణయట్లు
ఈ తీవెలనిపించు నీకోవ, నిండుగా
ప్రకృతికై పూదండ వరుసలట్లు
ఈ తోట కనుపించు నిచ్చోట విప్పుగా.
ప్రకృతిపై జారిన పైటయటు

ప్రకృతి గళ మందున వినీల రత్నమాల
కరణి తుమ్మెద బారిది కానుపించు
ఏది చూడుము, ప్రకృతితో నివతళించు
రమ్యశృంగార వస్తువై రంజకమ్ము.

తమ మనోమూల భూత గుణమ్ములను బట్టి
భిన్న వర్ణమ్ముల విరిసె పువులు
సకలోపజీవన స్వాంతమ్ముతో జగత్
ప్రాణుండు. మెదిలె పుష్పముల ఎదల.
తతపు రామధుర సంస్కృతుల నాకర్షించు
పూవాసనలు వాయువులను గ్రమ్మె
ఉత్కంఠ పికరవా హూతి దెచ్చిన గాలి
తరగలు జీవుల దంద్ర పరిచె

తంద్ర పాటున జీవులందరి ఎడంద
యందు నిండిన దేక భావాను భూతి
అల్ల అను భూతమందున అనను భూత
భావ మల్లెవసంత సంపత్ప్రశస్తి.

చివురాకు తెరను తీసిన యంత పుష్పరం
గమ్ముపై భృంగి నాట్యమ్ము నెరిపె
ఆద్యాంత సంస్పర్శ మైనందనే పుష్ప
చషకమ్మున మధురసమ్ము పొంగె
అల కాల సంకేతమైనంత పుష్పప
టమ్ముపై వర్ణ చిత్రమ్ము వెలిసె
చిరుగాలి చేయివీచిన యంతనే పుష్ప
నిధినుండి వాసనల్ నేల నలిమె

అల్లతీవెలు తల లెత్తినంత పుష్ప
పథములందున పికజయధ్వను వెసంగె
మధుర మీ ప్రకృతియె పుష్ప మయముగాగ
పుష్ప పుష్పమ్ము మధుజీవ పూర్ణమవగ

అలవికేంద్రీ కృతమ్మగునది కారాన
ప్రతి చెట్టు ప్రకృతి శోభలను పెంచె
చేతనైనంతగా చిన్ని మొత్తపు తేనె
ప్రతి పూవు పొదువుగా భద్ర పరచె
పూపూవునన్ వ్రాలి పొదలెడు తుమ్మెద
సహజీవ నానంత సౌఖ్యమందె
తనువెల్ల నిండి పూసిన తీవి యలుసర్వ
తోముఖమ్మభివృద్ధితో నెసంగె

అయిదు ఋతువులు పది నెలలయి ప్రతీక్ష
చేసి తను కృషి ఫలితమ్ము చెంది కొనియె.
అఖిల మానంద సాకారమైన యట్టి
ఈ వసంతుడు సృష్టి బాలించు వేళ.

ఎవడు వీడు వసంతుడేమి చేసెను? పూలు
బంభరమ్ముల కెల్ల బంచిపెట్టె
గొంతెత్త లేనట్టి కోకిలమ్ముల కెల్ల
సహకార పల్లవ స్వాదు వొసగె
వన వీధులందు మోడిన యట్టి చెట్లన్ని
చివురింపగా మహోత్సవము నెరపె
విడి తనమ్ముల మాపి వేర్వాసనలగాలి
నేక సంఘమ్ముగా నేర్పరించె

వ్యష్టి సౌందర్య మింత పోవని విధాన
ప్రకృతి గూర్చె సమిష్టి సౌభాగ్య మెల్ల.
ఎవడు వీడు వసంతుండు నేమి చేసె?
ఏమి చేయంగ వలయునో, ఎల్ల చేసె.

బోచెట్టి భోజనానికి పిలిస్తే పెంకట్టుకొని పెరటి దోసను పులుసు కెళ్లిందిట.

* * *

పరుగెత్తి పాలు తాగే కంటె నిల్చుని నీళ్లు తాగితే మేలు.

— తెలుగు సామెతలు.

ఆంధ్ర వాఙ్మయము: అందలి కావ్య ప్రక్రియలు

— దివాకర్ల వేంకటావధాని

ఆంధ్రుల కాంగ్ల భాషతోఁ బరిచయ మేర్పడు వరకు సర్వసాహిత్య మార్గముల యందును సంస్కృత మహాకవులే మార్గదర్శకులుగ నుండిరి. ఆంగ్ల భాషా పరిచయ మేర్పడిన పిమ్మట వారు సంస్కృత కవీంద్రులనేకాక యాంగ్ల కవులనుగూడా ననుకరింప మొదలిడిరి. ఆధునిక యుగమున హిందీ వంగాది భారత దేశభాషా వాఙ్మయముల యొక్కయు ఫ్రెంచి, రష్యన్, మున్నగు పాశ్చాత్య భాషా వాఙ్మయముల యొక్కయుఁ బ్రభావము కూడ నాంధ్ర భాషా వాఙ్మయములపైఁ జూపట్టు చున్నది. మొత్తము మీఁదఁ బ్రాచీన మధ్య యుగములం దాంధ్రమున సంస్కృత ప్రాభవమే సర్వతోముఖముగా గోచరించును. అయ్యు నెడనెడఁ గొందఱు స్వతంత్రులైన కవులు సంస్కృత భిన్నములైన మార్గములను బ్రక్రియలను అవలంబింపక పోలేదు. ఈ ప్రక్రియా విశేషములను దిఙ్మాత్రముగ సూచించుటయే యీ వ్యాసము యొక్క ప్రయోజనము.

స్థూలముగాఁ బరిశీలించినచో సంస్కృత వాఙ్మయమున నితిహాస పురాణములు, కావ్యములు, రూపకములు శాస్త్రములు అను నాలుగు ప్రధాన విభాగములు గోచరించును. కావ్య శాస్త్ర విభాగములందు మరలఁ బెక్కు భేదములు కానఁ బడును. తెలుఁగున శాస్త్ర గ్రంథముల సంఖ్య తక్కువ. సుమారొక శతాబ్ది పూర్వము వఱకును రూపక రచన కంకురార్పణమే జరుగ లేదు మిగిలిన యితిహాస పురాణ కావ్య భేదముల నన్నిటిని తెలుఁగు కవులు తమ భాషలో వెలయించి యుండిరి.

ఇతిహాస మనఁగా నిట్లయి యుండెను (ఇతి-హ- ఆస) అని చెప్పు కావ్యము. "ధర్మార్థకామ మోక్షాణా ముపదేశ సమన్వితం. పూర్వ వృత్తం కథా యుక్త మితిహాసం ప్రచక్షతే" అనునది యితిహాసమునకుఁ జెప్పఁ బడిన లక్షణము. ఇది ప్రధానముగాఁ జరిత్రమే యని చెప్పవచ్చును గాని యిందుఁ జతుర్విధ పురుషార్థముల యుపదేశ మొక విశేషము పురానవం పురాణమ్. ఇది పంచలక్షణము. "సర్గశ్చ ప్రతి సర్గశ్చవంశోమన్వం తరాణిచ, వంశాను చరితం చైవ పురాణం పంచ లక్షణ" మని యందలి పంచ లక్షణములు వివరింపఁ బడినవి. ఇందును జరిత్ర భాగము కొంత యున్నది. వంశ వంశాను చరితములు చరిత్ర భాగములే. ఇట్లితిహాస పురాణములకు నామములందు భేదమున్నను లక్షణ మందు మాత్రము కొంత సమానత్వము కానిపించును. అందుచే నితిహాసములను గూడ బలువురు పురాణములు గనే పరిగణించు చుందురు.

ఆంధ్రమున నందాది కావ్యము నన్నయ భారతము. అతఁడు వ్యాసరచిత భారతేతిహాసము ననుసరించుచుఁ గొన్ని మార్పుచేర్పులొనర్చి యాంధ్ర భారతమునొక మహాకావ్యముగా వెలయించెను తరువాత తిక్కన, ఎఱ్ఱనలుకూడ నా మార్గమునే యనుసరించి భారతమును బూర్తి చేసిరి. అద్వితీయ ప్రతిభాశాలులైన యీ కవిపుంగవులచేత నితిహాసమైన భారతముత్తమమైన కావ్యముగా రూపొందినది. దానికి వ్యాసునికినిగవిత్రయము వారికిని భారత రచనాదృష్టిలో గల భేదమే కారణము. వ్యాసునిది పౌరాణిక నైతిక దృష్టి; కవిత్రయము వారియందును అదిలేక పోలేదు కాని వారిది ప్రధానముగాఁ గావ్యకళా దృష్టి వారు భారత సంహితా మూర్తిని ధర్మాద్వైత స్థితికల దానిని గనేకాక రసపయోనిధిగఁగూడ దర్శించి యట్లే పరిష్కరించిరి, తరువాత మారన, సోమన, పోతన మున్నగు వారు మార్కండేయాది

పురాణములను గవిత్రయము వారి యడుగుజాడలనే యను సరించియనువదించిరి. నంది మల్లన ఘంట సింగనలవరాహ పురాణమున నెఱ్ఱన నృసింహ పురాణమునందువలెనే ప్రబంధ చ్ఛాయలు గోచరించును. పింగళి సూరనగరుడ పురాణము ననువదించినట్లు చెప్పుకొనెను గాని యది లభ్యమగుట లేదు స్కాంద పురాణము బహు విస్తృతమైనది. అందెన్నో క్షేత్ర మాహాత్మ్యములున్నవి. శ్రీనాథుడు, ధూర్జటి, రామ కృష్ణుడుమున్నగు వారందలి భాగములను గ్రహించి ప్రబంధ ములని పించునట్లుగాఁ దెలుగున వెలయించియుండిరి. దక్షి ణాంధ్రయుగమున భారతేతిహాసమును గొన్ని పురాణములను ద్విపద రూపమునను వచన రూపమునను అనువదింపఁ బడినవి. పాపయారాధ్యులు, దాసు శ్రీరాములు పంతులు, తిరుపతి వేంకటకవులు, మున్నగువారు దేవీభాగవతమును దెనిఁగించిరి. ఆధునిక కాలమున మహాభారతమేకాక భాగ వతాది పురాణములును యథామూలముగా ననువదింపఁ బడినవి. పురాణములన్నియు వచనరూపమున వెలయింపఁ బడినవి.

పురాణ యుగమునకుఁ జెందిన పాల్కురికి సోమనా థుఁడు బసవేశ్వరుని చరిత్రమును స్వతంత్రముగా రచించి దానికి బసవ పురాణమని పేరిడెను. అందలి యితివృత్తము పురాతనమైనది కాదు; అందుఁ బురాణమునకుండ వలసిన పంచలక్షణత్వమును గానరాదు. బసవేశ్వర చరిత్రమునందలి గౌరవాతిశయము చేతనుశ్రవణ సుభగముగా నున్నహేతు వుచేతను అతడుఁ దానికి బసవ పురాణమను పేరిడియుం డును. నిజమునకు పండితారాధ్య చరిత్రమువలె బసవ పురా ణమును ఒక మహాపురుషుని జీవిత చరిత్రమే. ఈ రెండిం టిని ద్విపద రూపమున రచింపఁబడిన జీవిత చరిత్రలని చెప్పవచ్చును.

ఇతిహాస పురాణముల తరువాతఁ జెప్పఁదగినవి కావ్య ములు. కావ్య శబ్దమతి విశాలమైన యర్థముకలది. రసాత్మ కములైన మహావాక్యము లన్నియుఁ గావ్యములే యను నిర్వచనమును బట్టి సర్వసాహిత్య ప్రక్రియలును గావ్య శబ్ద వాచ్యములు కాఁజాలును. గాని సంస్కృతమున రఘు వంశాది రచనలకే కావ్య శబ్దము రూఢముగా వాడఁబడు చున్నది. కావ్యములు దృశ్య శ్రవ్యభేదముచేఁ బ్రధానముగా రెండు విధములు. అందు శ్రవ్య కావ్యములలో ననంత భేదములున్నవి. అవి గద్య పద్యోభయములని మూఁడు విధములు. పద్య కావ్యములలో మహాకావ్యములు, ఉప కావ్యములు. ఖండకావ్యములు. కథాకావ్యములు, చరిత్ర కావ్యములు స్తోత్రములు, అష్టకాదులు ముఖ్యములైనవి. గద్యకావ్యములలో కథాఖ్యాయికా భేదములు కొన్ని యున్నవి. ఉభయములకు చంపువులని పేరు. నిజమునకు దృశ్య కావ్యములు కూడనీ జాతికే చెందును.

సంస్కృతమున వాల్మీకి రచిత రామాయణమాది కావ్యము. రఘు వంశాదులతోఁ బోల్చి చూచిన నిది పరి మాణమునఁ జాలపెద్దది. ఇందు కాండ సర్గ విభజనమున్నది. తెలుగున రామాయణము పద్యకావ్యముగా, ద్విపద కావ్య ముగా ప్రబంధముగా-బహురూపములందినది. సంస్కృ తము నందువలెనే ఇందును అది బహు దృశ్య కావ్యము లకు వస్తువైనది. తెలుఁగు రామాయణములు పెక్కు వాల్మీకి రామాయణమున కనుకరణములే. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి రామాయణము స్వతంత్రమైనది కవి త్రయము వారిచేత భారతేతిహాసము కావ్యరూపము నొందు టచేఁదెలుఁగున దానికిని రామాయణములకును రచనా రూపములలో భేదమంతగా గోచరింపదు.

తెలుఁగున విక్రమార్క చరిత్ర. భోజరాజీయము, దశ కుమార చరిత్ర, కేయూర బాహుచరిత, పంచతంత్రము, హంసవింశతి, శుక సప్తతి, సింహాసన ద్వాత్రింశికమువ్న గునవి కథాకావ్యములు. రామరాజీయము, కృష్ణ రాయచరిత్ర, రంగరాయచరిత్ర రాణాప్రతాపసింహ చరిత్ర, శివభారతము, అశోకసామ్రాజ్యము, ఆంధ్రపురాణము మున్నగునవి చరిత్ర కావ్యములు. కర్తల యభిరుచి ప్రతిభా విశేషములను బట్టి వీనిలోఁగొన్నింట వస్తువునకును గొన్నింట రచనమునకును బ్రాధాన్యమేర్పడినది. ఇందుఁగొన్ని జీవిత చరిత్రలనియుఁ జెప్పఁదగియున్నవి. మహాత్ముని చరిత్ర, విద్యారణ్య చరిత్ర. అష్టావక్ర చరిత్ర మున్నగునవిట్టివే. సోమనాధుని ద్విపద కావ్యములను గూర్చి ముందే చెప్పఁబడినది. కాశీ ఖండాది క్షేత్ర మాహాత్మ్యములు పురాణ సంబంధులేయయ్యు నందేక దేశ మాత్రములగుట చేతను, రస ప్రాధాన్యము చేతను కావ్యము వేయని చెప్పఁదగియున్నవి. నైషధము

ప్రబంధమయ్యు సంస్కృత మహా కావ్యమున కనువాద మగుటచేఁ గావ్యముగనే పరిగణింపబడుచున్నది. పలుకతములైన కావ్యములు వెలసిన యుగమగుటచే శ్రీనాథ యుగమును గావ్యయుగ మనుట సమంజసముగనే యుండును.

సంస్కృతమునఁ గావ్యములన్నియుఁ గేవల పద్య రచనలే. అందు వచన ముండదు. గద్య మిశ్రితములైన కావ్యములకు చంపూ కావ్యములను ప్రత్యేక నామ మేర్పడినది. కాదంబరీ హర్ష చరిత్ర దశకుమార చరిత్రాదులలో జెదరుగా మూఁడు నాలుగు శ్లోకములున్నను అవి ప్రధానముగా గద్య కావ్యములే. తెలుఁగున నన్నయ భారతమును చంపూ పద్ధతిలో నారంభించెను. అతని తరువాతి కవులు పలువురు తమ గ్రంథములావిధముగనే రచించిరి. పాల్కురికి సోమన తన బృహత్కావ్యములు రెండింటి నాద్యంతము ద్విపదకావ్యములుగానే రచించెను. తిక్కన సోమయాజి తన యుత్తర రామాయణమును సంస్కృత కావ్యముల వలె నిర్వచనముగా సంతరించెను. పోతన సంస్కృతమున గద్యమయముగా నున్న దశకుమార చరిత్రను చంపూ కావ్యముగా ననువదించెను. దీనిని బట్టి చూడ నప్పుడు పద్యమునకున్నంత గౌరవము వచనమునకున్నట్లు కనబడదు. అప్పుడే యనలేల ఇప్పటికిని ఆ గౌరవ భేద మట్లు నిల్చియే యున్నది. ఆధునికులలోఁ గూడఁ గొందరు కాదంబరీ హర్ష చరితములను అందలి భాగములను పద్య కావ్యములుగానే యనువదించి యున్నారు.

ఇట్లే పూర్వాంధ్రకవులు కొందరు సంస్కృత మందలి దృశ్యకావ్యములను దెలుఁగున శ్రవ్యకావ్యములుగా వ్రాసి యున్నారు. మంచన కేయూరబాహు చరిత్రమునకు మూలము రాజశేఖరుని విద్ధసాలభంజిక. పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు తన శృంగార శాకుంతలమునఁ బలుచోట్ల కాళిదాసుని శాకుంతల శ్లోకములననువదించి యున్నాఁడు. నందిమల్లన ఘంట సింగనలు ప్రబోధ చంద్రోదయ నాటకమును దెనుఁగునఁ బ్రబంధ రూపమున నాంధ్రీకరించి యున్నారు. దీనిని బట్టి యా రోజులలో తెలుఁగున దృశ్యకావ్యములు రచించుట కేవో కొన్ని యాటంకములుండినట్లు తోచుచున్నది. పూర్వాంధ్ర కవులు కావ్యేషు నాటకం రమ్యమ్మను విషయము నెఱిఁగిన వారయ్యు స్వతంత్రముగా నాటకములు వ్రాయుటకుఁగాని, సంస్కృతము నుండి వానిని యథాతథముగా ననువదించుటకుఁగాని పూనకుండుటయు, భట్టుమూర్తి నరస భూపాలీయమున ప్రతాపరుద్రీయముననుసరించియే వ్రాసినను నాటక ప్రకరణమును విడిచివేయుటయు నిందుకు నిదర్శనములు. లేదా కొందరు విమర్శకులు తలంచునట్లప్పటి వారు చంపూకావ్య పఠన జన్యమైన యానందముతోడనే తృప్తిపడి నాటక రచనకై యంతగా యత్నింపరైరేమో తెలియదు.

తెలుఁగున ప్రబంధమొక విశిష్టమైన ప్రక్రియ. ప్రబంధ మనఁగా ప్రకృష్టమై కూర్పుగల కావ్యమని వ్యుత్పత్తి చెప్పవచ్చును. సంస్కృతమునఁ గావ్య ప్రబంధ పదములు పర్యాయ పదములు. కాళిదాసు మాళవికాగ్నిమిత్రమున "ప్రథిత యశసాం భాస సౌమిల్లక కవి పుత్రాదీనాం ప్రబంధానతిక్రమ్య" అని నాటకములను సూచించుటకే ప్రబంధ పదమును వాడెను. సుబంధుని వాసవదత్త ప్రత్యక్షర శ్లేషమయి ప్రబంధమని చెప్పఁబడినది. విద్యానాథుఁడు ప్రతాపరుద్రీయమున "యద్యప్యస్య ప్రబంధేషు ప్రాచాం సాధు నిరూపితా" "నకశ్చిత్తాదృశః పూర్వైః ప్రబంధాభరణీకృతః" "ప్రబంధానాం ప్రబంధౄణామపి కీర్తి ప్రతిష్ఠయోర్మూలం" అని ప్రబంధ పదమును లక్షణ గ్రంథ పరముగను గావ్యపరముగను గొడవాడి యుండెను. ఈ విధముగా సంస్కృతమునఁ బ్రబంధ పదము కావ్యసామాన్య వాచకముగాఁ గనఁబడుచున్నది. తెలుఁగునఁ గూడఁ దొలుత నీ పదమట్లే గ్రహింపబడినట్లు తోఁచును. తిక్కన సోమయాజి విరాట పర్వారంభమునఁ దాను వ్రాసిన యొక్కొక్క పర్వ మొక్కొక్క ప్రబంధమని తోఁచునట్లుగాఁ బ్రబంధ మండలి యను పదమును వాడెను. ఎఱ్ఱాప్రెగ్గడకుఁ బ్రబంధ పరమేశ్వరుఁడను బిరుదమున్నది. అతఁడు నృసింహపురాణమునఁ బ్రబంధ పదమును గూడ నెడ నెడ వాడియే యున్నాఁడు. నన్నిచోడుని కుమార సంభవ మచ్చముగాఁ బ్రబంధమేయనఁ దగియున్నది. శ్రీనాథుని నైషధము, పిన వీరభద్రుని శృంగార శాకుంతలము ప్రబంధములే. నవీనగుణ సనాథుఁడు నాచన సోమనాథుఁడు తన యుత్తర హరివంశమును పురాణ పద్ధతిని గాక ప్రబంధ పద్ధతినే రచించెను. కాని యిప్పుడు ప్రబంధ పదము రాయల యుగమున పెద్దనాదులు రచించిన

మనుచరిత్రాదులకే రూఢముగా వాడఁబడుచున్నది. అందు చేతనే యీ యుగమునకు ప్రబంధ యుగమని నామమును గలిగినది.

ప్రబంధములని పిల్వఁబడు కావ్యములను బట్టి చూడనివి ధీరోదాత్తనాయికములు, శృంగార రస ప్రధానములు, పంచ షాశ్వాస పరిమితములు, అష్టాదశ వర్ణనా వస్త్వైక్య శోభితములు, గద్య పద్య మిశ్రితములు, అర్థ శబ్దాలంకార పూరితములు నైన కావ్యములని తేటతెల్లమగును. ఇందవతారికలో నిష్టదైవ స్తోత్రము, పూర్వకవి స్తుతి, కుకవినింద, కృతిపతి తద్వంశ వర్ణనము. షష్ఠ్యంతములు కానఁబడును సంస్కృత మందలి మహా కావ్య నాటక లక్షణములు రెండును దెలుఁగు ప్రబంధమున మిశ్రితములై గోచరించును. పురాణములకును ప్రబంధములకును స్వరూపమునఁ జాలవ్యత్యాసమున్నది. పురాణములు ధర్మ తత్త్వ నీతి బోధకములైన కథోపాఖ్యానములతోఁ గూడి నానారస పోషకములై. సరళమైన శైలితో, బహు విస్తృతములై యుండును. ఇందువస్త్వైక్యముండదు, ఇందునీతి ధర్మోపదేశమే కవి ప్రధానాశయము. ప్రబంధము లాకృతిని జిన్నవై, వస్త్వైక్యము కలిగి, యాలంకారిక శైలీ శోభితములై, పౌఢిమములును రస వర్ణన ప్రధానములు నై యుండును. ఇందుఁ గొన్ని లక్షణములు లోపించిన ప్రబంధములు కూడఁ గలవు. ఆంధ్ర సరస్వతికీ ప్రబంధ రత్నముల పూర్వాలంకారములు.

రాయల కాలపుఁ బ్రబంధములలో నొక్క కళా పూర్ణోదయము తప్ప మిగిలిన వన్నియుఁ బ్రఖ్యాతవృత్తములే. పింగళి సూరన్న కళా పూర్ణోదయమున రమ్యమైన కథను గల్పించినను దరువాతఁ బ్రభావతీ ప్రద్యుమ్నమునఁ బ్రఖ్యాతవస్తువునే స్వీకరించెను. అనంతర కవులును సాధారణముగాఁ బ్రఖ్యాతములైన కథలనే గ్రహించి మను వసు చరిత్రములననుకరించుచుఁ దమరచనలు సాగించిరి. రుద్రకవి నిరంకుశోపాఖ్యానము, తమ్మయ విప్ర నారాయణ చరిత్రము మున్నగు ప్రబంధములలో సాంఘిక చ్ఛాయలు గోచరించును. ఆధునికులలోఁ గూడఁ బలువురు ప్రబంధములు రచించిరి. శ్రీ తిరుపతి వేంకటేశ్వరుల శ్రవణానంద పాణిగృహీతలు కేవల సాంఘిక కథా వస్తుకము లైనట్టివి. వారి బుద్ధ చరిత్రము సరసమైన ప్రబంధము. బౌద్ధమత ప్రభావము గల యాధునిక ప్రబంధములలోఁ బ్రశస్తమైనది సౌందరనందము.

జగ్గకవి చంద్రరేఖా విలాపము, రావణ దమ్మీయము, శుక్ల పక్షము, గోముఖ వ్యాఘ్రము మున్నగునవి హేళన కావ్యములు,

భాషాచ్ఛందో విశేషాదులను బట్టియుఁ గొన్ని ప్రబంధములకుఁ బ్రత్యేక నామము లేర్పడినవి. అచ్చ తెలుఁగున వ్రాయఁ బడిన యయాతి చరిత్ర, నీలా సుందరీ పరిణయము, శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధము మొదలగునవి అచ్చ తెలుఁగు ప్రబంధములు. ద్విపదచ్ఛందమున రచింపఁ బడిన హరిశ్చంద్ర చరిత్ర, అష్టమహిషీ కల్యాణము మున్నగునవి ద్విపద ప్రబంధములు, రాఘవ పాండవీయము, హరిశ్చంద్రనలోపాఖ్యానము మొదలైన రెండర్థములు గల కావ్యములు ద్వ్యర్థి కావ్యములు లేక ద్వ్యర్థి ప్రబంధములు. ఇట్లే యాదవ రాఘవ పాండవీయాది త్ర్యర్థి ప్రబంధములును గలవు.

సంస్కృతమున సూర్య శతకము, భర్తృహరి నీతి వైరాగ్య శృంగార శతకములు. అమరు శతకము, వైరాగ్య శతకము ప్రసిద్ధములైనవి. శతకములు కాక పోయినను శతకముల వంటి వందు శివానందల హర్యాదుల గుస్తోత్ర కావ్యములుకొన్ని కలవు. తెలుఁగున శతకములకొక ప్రత్యేక స్థాన మున్నది. ఇందలి మొత్తము శతకముల సంఖ్య సుమారొక సహస్రముండును. ఇందు మరల నీతి, భక్తి, తత్త్వ, వ్యాజస్తుతి భేదములు కానఁబడుచున్నవి. శ్రీనాథుఁడు శాలివాహన సప్తశతిని దెనిఁగించెను గాని యది యిప్పుడు లభ్యమగుటలేదు. దాని కాధునికు లొనర్చినయను వాదము లొండు రెండున్నవి. త్రిపురాంతకుఁడు చంద్ర తారావళి రచించెను. రందుకూరి రుద్రయ జనార్దనాష్టకము లభ్యమగుచున్నది. పాల్కురికి సోమనాథుఁడు రచించిన పంచకాష్టక స్తోత్రములు పెక్కున్నవి. కానియవి చాల వరకు సంస్కృతమున రచింపఁబడినట్టివే.

ఆంగ్ల భాషా పరిచయము కలిగిన పిమ్మట ఖండ కావ్యములు, చిన్న కావ్యములు వెలువడినవి. శ్రీ రాయప్రోలు

సుబ్బారావు, గురుజాడ అప్పారావు, దువ్వూరి రామిరెడ్డి, జాషువా మున్నగువారి ఖండ కావ్యములును, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, వేదుల సత్యనారాయణ శాస్త్రి ప్రభృతుల చిన్న కావ్యములును సర్వ సుపరిచితములే. భారత స్వాతంత్ర్యము ఆంధ్ర రాష్ట్రోద్యమము ప్రేరకములుగా సాగిన రచనలు జాతీయ కావ్యములు. ఎంకి పాటలు, నాగార్జున సాగరము, కర్పూర వసంతరాయలు మొదలైనవి గేయ కావ్యములు. శాక్లపాకవారు, త్యాగయ్య క్షేత్రయ్యలు రచించిన గేయములు, కీర్తనలు పెక్కు కలవు కాని యవి కథా వస్తు సంశోభితములు కావు. ఇటీవల సర్రీయలిజమ్ మొదలైన ఇజములకు దృష్టాంతములైన కావ్యములును, అభ్యుదయ రచనలును వెలువడినవి. వీనిలో గవితాభేదమున్నంత ప్రక్రియా భేదము కానరాదు. అభ్యుదయ కావ్యములలో వ్యావహారిక భాషా ప్రయోగము, ఛందోరాహిత్యము పెక్కుచోట్లఁ గానఁబడును.

ఆంధ్రమునందలి వచనైక రచనలలో మొదటఁ జెప్పఁదగినవి సింహగిరి వచనములు. తరువాతఁ బేర్కొనదగినవి వేంకటేశ్వర వచనములు. ఇవి చూర్ణికా భేదమునకు జెందు ఛందో విరహితములైనను బాడుటకనువైనరచనలు. రాయవాచకము చారిత్రక వచనము. ఇది యప్పటి వ్యావహారిక భాషలో వ్రాయఁబడినది. దక్షిణాంధ్ర యుగమునఁ బౌరాణిక వచనముల పారముగా వ్రాయఁబడినవి. అప్పుడు భారత భాగవతాదులన్నియు వచనమున వెలసినవి. చిన్నయసూరి నీతి చంద్రికతో నాధునికాంధ్ర వచనరచన యారంభమైనది. తరువాత నందు నవలలు, కథానికలు జీవితచరిత్రలు స్వీయ చరిత్రలు, వ్యాసములు, విమర్శలు, పరిశోధనలు మున్నగు ప్రభేదము లెన్నో యేర్పడి ప్రతిభావంతులైన రచయితలచేఁ బ్రోదిచేయఁబడినవి. నన్నయకుఁ బూర్వమును దరువాతను గూడ వృత్త గంధి రచనలు కొన్ని కనఁబడు చున్నవి కాని యవి ప్రయత్న పూర్వకముగా రచింపఁబడినవిగాఁ గనఁబడవు. ఉత్కలికా ప్రాయములైన వచనలు ప్రబంధాదులలో నందందు గోచరించును.

ఆంధ్రమున సంస్కృత రూపక లక్షణములు గల దృశ్య కావ్యములు చాల నాలస్యముగా వెలువడినవి. పాల్కురికి సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రమున నాటకము, మహానాటకము మున్నగునవి పేర్కొనుటయే కాక శివరాత్రి జాగరణ సమయమునఁ బ్రదర్శింపఁబడు చుండెడి చిత్రము లెన్నిటినో వర్ణించినాఁడు.

శ్రీనాథుఁడు భీమఖండమున యక్షగానములను పేర్కొని యుండెను. కందుకూరి రుద్రయ సుగ్రీవ విజయ యక్షగానము రచించెను. తరువాత దక్షిణాంధ్ర యుగముననే యక్షగానములు తండోపతండములుగా రచింపఁబడినవి. వీనిలోఁ గొన్నిటికి నాటకములనియు నామములున్నవి. కాని యివన్నియు దేశి పద్ధతికిఁ జెందిన దృశ్యకావ్యములే కాని సంస్కృత రూపక మర్యాదాను గుణముగా రచింపఁబడినవి కావు. శ్రీనాథుఁడు రచించెనను ప్రతీతిగల వీధి నాటకమొకటున్నది కాని యందు దశరూపక భేదమైన వీధి లక్షణములంతగా గోచరింపవు. కాగా సంస్కృత లక్షణానుగుణములైన రూపకము లాంధ్రమున వెలువడి సుమారొక శతాబ్ది కాలమైనదంతే. రూపక వాఙ్మయము మొదట ననువాదములతో నారంభమైనది. అనువాదములకుఁగాని స్వతంత్ర నాటక రచనమునకుఁగాని యాద్యులు శ్రీ కోరాడ రామచంద్ర కవిగారే అని తెలియుచున్నది. తరువాత దృశ్యకావ్య వాఙ్మయము మిక్కిలి వేగముగా వృద్ధి నందినది. ఇప్పుడాంధ్రమున ప్రఖ్యాత వస్తుకములైన పౌరాణిక నాటకములు, చారిత్రక నాటకములు, సాంఘిక నాటకములు నాటికలు ఏకాంక నాటికలు. గేయనాటికలు, శ్రవ్యనాటికలు, విషాదాంత నాటకములు, సంస్కృతాంగ్ల వంగ హిందీ నాటకానువాదములు పెక్కుకానఁబడుతున్నవి. ఈ వాఙ్మయమెంత ఆలస్యముగా వెలువడినదో అంత వేగముగా వ్యాప్తి నొందినది.

తెలుఁగునందలి శాస్త్ర కావ్యములలో మొదటఁ జెప్పఁదగినది కేతన విజ్ఞానేశ్వరీయము. ఇట్లే అతని ఆంధ్ర భాషాభిభూషణము తెలుఁగున రచింపబడిన వ్యాకరణములలో మొదటిది. కవి జనాశ్రయము, కావ్యాలంకార చూడామణి, అనంతుని ఛందస్సు, కావ్యాలంకార సంగ్రహము, అప్పకవీయము, సర్వలక్షణ సారసంగ్రహము, సులక్షణ సారము నాట్య శాస్త్రానువాదములు. చంద్రాలోకము మున్నగునవి ఛందోలంకార గ్రంథములు. అశ్వశాస్త్రము పశు

శాస్త్రము మున్నగు శాస్త్రములుకూడా వ్రాయఁబడినవి. వీరేశలింగం పంతులుగారు అన్ని శాస్త్రములను సంగ్రహముగా రచించి తరువాతి శాస్త్ర రచయితలకు మార్గదర్శకులైరి. ఇటీవల నాంధ్రమున తర్క, మీమాంసాది శాస్త్రములు సైతము వెలువడినవి. నన్నయ నుండి నేఁటి వఱకును వ్యాకరణములు వ్రాయఁబడుచునే యున్నవి. భాషాశాస్త్రమును గూర్చి పరిశోధనలు జరుగుచున్నవి. డా. చిలుకూరి నారాయణరావుగారు, కోరాడ రామకృష్ణయ్యగారు, గంటిజోగి సోమయాజిగారు రచించిన గ్రంథములీ విషయమునఁ బ్రామాణికములు.

తెలుఁగున సంస్కృతమునఁ గానరాని నూత్న ప్రక్రియలు కూడఁ గొన్ని యున్నవి. అవి ప్రధానముగా దేశి మార్గమునకుఁ జెందినవి. వానిలో పాల్కురికి సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రమునఁ బేర్కొన్న తుమ్మెద పదములు, ప్రభాత పదములు, వాలేసు పదము, మున్నగు పదములు, పాటలు ముఖ్యములైనవి. ఈ పదములలోన సంఖ్యాకములైన భేదములున్నవి. రగడ దేశీయమైన వృత్తము. సోమనాథుఁడు పెక్కు రగడలు, గద్యలు రచించియుండెను. ప్రబంధ కవులు కూడఁ దమ రచనలలోఁ బుష్పాపచయ జలక్రీడాది వర్ణనల సందర్భమున వివిధ గతులు గల రగడలు రచించిరి, పాల్కురికి సోమనాథుఁడు సంస్కృతాంధ్ర భాషలు రెండింట బసవోదాహరణములు రచించెను. ఈ రెండు భాషలలోఁ గూడ నుదాహరణములు రచించుట కాతఁడే యాద్యుఁడు. సంస్కృతమున నంతకుఁ బూర్వముదాహరణములుండెననుటకు సూచనలున్నవి కాని వాని లక్షణము ప్రతాపరుద్రీయమునకు ముందు వెల్వడిన లక్షణ గ్రంథములలో నెచ్చటను గానరాదు. స్తుతి ప్రధానమైన ఈ యుదాహరణ కావ్యమున నష్ట విభక్తులలో వృత్తములు, కళికలు, ఉత్కళికలు వ్రాయబడును. పిమ్మట సార్వవిభక్తి కాంకితాంక పద్యములతో గావ్యము ముగియును. ఇందు మార్గ పద్ధతికిఁ జెందిన వృత్తములు కూడ నున్నను దేశిపాలే హెచ్చు. ఆంధ్రమున నుదాహరణ కావ్యములు సుమారిరువది యున్నవి. వానిలో రావిపాటి త్రిపురాంతకుని త్రిపురాంతకోదాహరణము చాల ప్రశస్తమైనది. యక్షగానములు దేశి మార్గమునకుఁ జెందినవని యిదివఱకే చెప్పఁబడినది. వీనిలో ననేక ప్రభేదములున్నవి.

తెలుఁగున హరికథా విధానము ప్రచారముననున్నది. హరికథలను వ్రాసిన వారును బలువురున్నారు. వారిలో శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు, బాలాజీదాసు, దీక్షితులు గారు ప్రముఖులు. ఈ హరికథలలో—పద్యములు, గేయములు, కీర్తనలు, వచనములు కలసి యుండును. ఇది నృత్య సంగీత సాహిత్యముల సమ్మేళనముతోఁ గూడిన విశిష్టమైన ప్రక్రియ. ఇతర భాషలలోఁ గూడ నిట్టి వున్నవి కాని యవి తెలుఁగు వాని యంత మేలైనవి కావు.

ఈ విధముగా నన్నయ మొదలు నేటి వరకు వెలువడిన తెలుగు వాఙ్మయమున ననేక ప్రక్రియలు ప్రతిభా వంతులైన యనేక కవిపుంగవులచే రచింపఁబడి జనాదృతి గాంచుచున్నవి. పరభాషా పాండిత్యము గల యువకులింకను గొన్ని నూతన ప్రక్రియల నాంధ్రమునఁ జొప్పించుచున్నారు. ఇన్ని మార్గదేశి ప్రక్రియలును, సహజమైన మాధుర్యమును, సంస్కృతాద్యన్య భాషా సాంగత్య సంపర్కములును ఆంధ్రభాష కనితర సాధారణమైన యుదాత్తత చేకూర్చి ''దేశభాషలందుఁ దెలుఁగు లెస్స'' యనునానుడిని నేఁటికిని సార్థకము చేయుచున్నవి.

——:0:——

మనిషికి ఉన్నది పుష్టి పసరానికి తిన్నది పుష్టి.

— తెలుగు సామెత.

చంద్రిగాడు

— "మురారి"

వేసవికాలం. ఎండలు మండి పోతున్నవి. నిర్దయగా పడమటి శాంబరం ఈడ్చి కొడుతున్నది. కళ్ళముందే మరీచికలు నృత్యం చేస్తున్నవి. మధ్యాహ్నం తడిపిన వట్టివేళ్ళ విసనకర్రతో సేద తీర్చుకొంటున్న వీరయ్యగారికి వాకిట్లో ఏదో పడిన చప్పుడు వినిపించింది. గబగబ లేచి వాకిట్లోకి వెళ్ళాడు. పదకొండేళ్ళ కుర్రవాడు యింటిచూరు నీడన పడి వున్నాడు. వీరయ్యగారు దగ్గరకు వెళ్ళి చూశారు—వాడి కళ్ళు సగం తెరచి వున్నాయి. కోడిపిల్లలాగా నోరు తెరిచాడు.

'ఏమే, చెంబుతో మంచి నీళ్ళు పట్టుకురా-త్వరగా' వీరయ్యగారు యింట్లోకి చూస్తూ భార్యను కేక వేశారు. వర్ధనమ్మగారు చెంబుతో నీళ్ళు తీసుకు వచ్చింది 'ఏమిటి ఏమిటి' అంటూ పడి వున్న కుర్రవాని ముఖంలోనికి చూసి 'వీడా' అంది నిస్సారంగా. వీరయ్యగారు వర్ధనమ్మగారి చేతిలో చెంబు తీసికొని ఆ కుర్రవాని ముఖంమీద నీళ్ళు చల్లాడు. కాసేపటికి వాడు తెప్పరిల్లి లేచాడు. వీరయ్యగారు చెంబు వాడి చేతికి యివ్వగానే వాడు ఆ చెంబెడు నీళ్ళూ గబగబ త్రాగివేశాడు వాడి ముఖ కవళికలు చూస్తే మృత్యు దేవత వాడిని పొరపాటున విడిచి పెట్టినట్లుగా వున్నాయి. వాడి కళ్ళల్లో దీనత్వం నిండివుంది. వాడి ముఖం చూడగానే వీరయ్యగారికి హృదయం ద్రవించింది. వాడు లేచి కూర్చోగానే వాడి ముఖంలోనికి కోపంగా చూసి తనలోతాను గొణుక్కుంటూ వర్ధనమ్మగారు విసవిస యింట్లోకి వెళ్ళి పోయింది

వాడి పేరు చంద్రయ్య. వాడు మాలపల్లెలో పుట్టాడు గాబట్టి వాడ్ని అందరూ 'చంద్రిగా' అంటారు. చంద్రిగాడు పుట్టిన సంవత్సరానికి కలరాతో తల్లీతండ్రీ చనిపోయారు. తరువాత ఏడు సంవత్సరాలు చంద్రిగాడు వాడి ముసలి తాత చేతుల్లో పెరిగాడు. వాడికి ఎనిమిదేళ్ళు రాగానే ఆ ముసలి తాత కన్ను మూశాడు. దిక్కులేకుండా తిరుగుతున్న చంద్రిగాడిని ఒక ఆసామీ కనికరించి గేదెల్ని మల్లెయ్యటానికి పెట్టుకున్నాడు. ఆ సంవత్సరంలో ఆ ఆసామీ తల్లి చనిపోయింది. మరో సంవత్సరం యింకో ఆసామీ కరుణించి చంద్రిగాడిని కమతం పెట్టుకున్నాడు. ఆ సంవత్సరం ఆ ఆసామీ భార్య చనిపోయింది. మొదటి ఆసామీ తల్లీ, రెండో ఆసామీ భార్య చనిపోవడానికి కారణం చంద్రిగాడికి చావుసుడి వుండటమేనట ! ఈ విషయాన్ని ఊళ్ళో అందరూ బలపరిచారు. అది మొదలు చంద్రిగాడిని పనిలో వుంచుకొని ఆదరించేవారు కరువయ్యారు. వేళకు తిండిగూడా సరిగా ఎవరూ పెట్టటం లేదు. దయతో ఎవరైనా పట్టెడన్నం పెడితే తింటాడు లేకపోతే ఏ పంచనో కాళ్ళు ముడుచుకుని పడుకుంటాడు.

'పుట్టగానే తల్లినీ తండ్రినీ చంపాడు. పెరిగి తాతను చంపాడు. పాలేరై యిద్దర్ని చంపాడు, మదనష్టపాడు' ఆ వూళ్ళో చాలా మంది వాడ్ని యిట్లా ప్రశంసిస్తూ వుంటారు

ఆ మధ్యాహ్నంవేళ చంద్రిగాడు చూచిన ఆ చూపు వీరయ్యగారి హృదయాన్ని కలచివైచింది. వాడికి ఒక

అర్ధరువు కల్పించాలని ఆయన మనసులో నిశ్చయించు కొన్నాడు. ఈ మాటే వర్ధనమ్మగారితో ఆ సాయంత్రం వీరయ్యగారు అన్నారు.

'వాడ్నా ! ఆ చావుసుడివాడ్నా ! వాడు ఏ దొడ్లోకెళ్ళినా ఆ కుటుంబంలో ఎవరో ఒకరు యాత్ర చెయ్యటమేగా వాడు మన దొడ్లో కాలుపెట్టడానికి వీల్లేదు' నొక్కి చెప్పి వేసింది వర్ధనమ్మగారు వేణుబుగ్గన చుక్కపెడుతూ. లేక లేక కలిగిన వేణుకు ముస్తాబు చెయ్యడానికి రోజుకు కనీసం గంటైనా పడుతుంది ఆ విడకు.

వీరయ్యగారికి దీనత్వం జాలువారుతున్న చంద్రిగాడి ముఖం కళ్ళల్లో మెదిలింది మరోమాటు. ఆయన హృదయంలోజాలి ఉవ్వెత్తుగా ప్రవహించింది.

'రామ బ్రహ్మయ్యగారి తల్లీ, సుందర రామయ్యగారి భార్యా ఏ జబ్బూలేకనే పోయారంటావా' అన్నాడు వీరయ్యగారు'.

'ఆ తర్కాలన్నీ నాకక్కర్లేదు. వాడు మాత్రం మన దొడ్లోకి రావటానికి వీల్లేదు' ఖండితంగా చెప్పింది వర్ధనమ్మగారు. వీరయ్యగారు ఒక చిరునవ్వు నవ్వి ఊరుకున్నారు.

మరో రోజున చంద్రిగాడు గొడ్ల దగ్గరబాగు చేస్తున్నప్పుడు చూసింది వర్ధనమ్మగారు. వీరయ్యగారు తాము చెయ్యదల్చుకున్నది ఎవరితోనూ చెప్పకుండా నిశ్శబ్దంగా చేసివేయడం వర్ధనమ్మగారికి అనుభవమే. అయితే యింత ఓఘాయిత్యపు పని చేస్తారని ఆమె ఊహించనైనా లేదు. వెంటనే గబగబ యింట్లోకి వెళ్ళి అప్పుడే కాఫీ గ్లాసు క్రింది పెడుతున్న వీరయ్యగారి మీద 'జయ్' మంటూ లేచిందామె. వీరయ్యగారు మాట్లాడకుండా నింపాదిగా చుట్ట ముట్టించారు. వర్ధనమ్మగారు కోపంతో మాటల వర్షం కురిపించింది. వీరయ్యగారు నిర్వికారంగా చుట్ట కాలుస్తూ కూర్చున్నాడు. వర్ధనమ్మగారికి అలసట వచ్చి ఆగింది. తన ధోరణి భర్తకేమీ పట్టలేదని గ్రహించి కంటనీరు పెడుతూ కూర్చుంది. ఇదంతా చూసి బిక్కమొహం వేసి గోడకు చేరగిల బడినిల్చున్న వేణును ఎత్తుకుని వీరయ్యగారు వాకిట్లోకి వెళ్ళారు.

వీరయ్య గారు చంద్రిగాడ్ని ఆదరించటం గురించి గ్రామంలో అందరూ నిరసన ప్రకటించారు. కొంత మంది హితైషులు పని గట్టుకు వచ్చి వాన్ని వెళ్ళ గొట్టమని సలహా చెప్పారు, ఆయనతో. ఎవరేమి చెప్పినా వీరయ్యగారు విని 'ఊ' కొట్టి ఊరుకున్నారు.

చంద్రిగాడు చేసే పనుల్లో తప్పులు వెదికి వర్ధనమ్మగారు వాడి మీద విరుచుకు పడుతూనే వుంది. అదే సమయంలో ఆవిడ వీరయ్య గారి మీద గూడా ఒకటి రెండు మాటలు విసురుతూనే వుంది.

చంద్రి గాడికీ, వేణుకూ బాగా జత కలిసి పోయింది. గొడ్లను బీట్లోకి తోలుకు వెళ్ళినప్పుడు, రాత్రుళ్ళు తప్ప, వేణు చంద్రిగాడ్ని వదిలి వుండటం లేదు. చంద్రిగాడు వేణుకు ఏవో కాకమ్మ కథలు చెబుతూ వుండేవాడు. 'సిన్న దొరా; సిన్న దొరా' అంటూ చంద్రిగాడు వేణు అంటే ఎంతో ఆప్యాయతా, ఆత్మీయతా ప్ర క టి ం చే వాడు— 'చెంద్లిగా' 'చెంద్లిగా' అంటూ వేణు చంద్రిగాడి వెనక తిరుగుతూ వుండేవాడు. ఇద్దరూ కలిసి 'దొరా—పాలేరు'అనే అంతస్థుల్ని నేల మట్టం చేసి, దాని మీద హాయిగా ఆడుకొనే వారు. వర్ధనమ్మ గారికి ఈ వ్యవహారం ససేమిరా నచ్చ లేదు. వేణుకు నయానా భయానా చెప్పింది. వాడువినలేదు. ఒకటి రెండు అంటించింది. వేణు ఏడ్చాడు గాని 'చెంద్లిగాడి' స్నేహం వదులుకోలేదు. వీరయ్యగారు 'పోనిస్తూ పిల్ల వెధవలు' అనేవాడు. వర్ధనమ్మగారు ఓడి పోయింది.

ఆ రోజు ఉదయం చంద్రిగాడు చావిట్లోకి వెళ్ళే సరికే ఎల్లావు ఈని ఉంది. కోడెదూడ. ముద్దులు మూట గడుతున్నది. ఆవు దూడను ఆప్యాయంగా నాకుతున్నది. చంద్రిగాడు గబగబా దూడ దగ్గరకు వెళ్ళి ముద్దు పెట్టుకోబోయాడు. ఆవు కస్సుమని తల విసిరింది. వెంట్రుక వాసితో తప్పించు కున్నాడు గాని లేకపోతే ఆవు కొమ్ములు చంద్రిగాడి గుండెల్ని రెండుగా చీల్చి వుండేవి. చంద్రిగాడు ఆవు వాలకానికి నివ్వెర పోయాడు. అంతకు ముందు ఆవు

చాలా సాధువుగా వుండేది. వెణు కూడా దాని చెవులు పట్టుకొని ఆడేవాడు. అటువంటి గోవు దూడ పుట్టగానే యిట్లా మారిందేమా అని చంద్రిగాడు విస్తు పోయాడు. దూడ మెల్లగా లేచి రెండు తప్పటడుగులు వేసి మళ్ళీ పడిపోయింది. చంద్రిగాడు యింట ముందుకు పరుగెత్తుకు వెళ్ళి 'బాబూ? దొరగారూ మన ఎల్లావుకి కోడెదూడ పుట్టిందండి' అంటూ కేక వేశాడు.

దూడ లేచి తప్పటడుగులు వేస్తున్నది. వేణును దూడ దగ్గరకు వెళ్ళ వద్దని వీరయ్య గారు హెచ్చరించారు. ఆవు సంగతి వీరయ్య గారికి తెలుసు. వర్ధనమ్మగారు వేణు చేయి పట్టుకుంది.

దూడ తప్పటడుగులు వేస్తూ మళ్ళీ పడిపోయింది దూడ ఆవుకు కొంచెం దూరంగా వచ్చింది గభాలున వేణు తల్లి చేయి విడిపించుకొని దూడ దగ్గరకు దూకి దాని ముఖం మీద ముద్దులు పెట్ట సాగాడు. ఆవు బుసలు కొడుతోంది. వీరయ్యగారు వేణును ఈవలకు లాగటానికి రెండడుగులు వేశారు. అంతలోనే ఆవు కళ్ళు పెద్దవి చేసి బుస కొడుతూ ఒక్క ఊపున కట్టుతాడు తెగ్గొట్టింది. వీరయ్య గారు భయంతో వెనక్కు తగ్గారు వర్ధనమ్మగారు వెర్రి కేక పెట్టింది వేణు భయ విహ్వలుడై కదల్లేక పోయాడు. ఆవు కొమ్ములు వేణు గుండెలకు సూటిగా వచ్చేసినై. తల్లి దండ్రులు నిస్సహాయంగా కేకలు వేస్తున్నారు. ఇంతసేపూ విత్తరపోయి నిల్చున్న చంద్రిగాడు బాణం లాగా వెళ్ళి వేణును ఆవలకు నెట్టాడు. వేణు గుండెల్ని చీల్చవలసిన ఆవు కొమ్ములు చంద్రిగాడి గుండెల్ని రెండు భాగాలుగా చీల్చినవి. ఇదంతా క్షణాల్లో జరిగి పోయింది.

ఆవు విసిరిన విసురుకు చంద్రిగాడు గోడకు కొట్టుకొని గాట్లో పడిపోయాడు. వాడి గుండెల్లో నుంచి రక్తం పైకి చిమ్ముతున్నది. వీరయ్య గారికి, వర్ధనమ్మగారికీ కండ్లు బైర్లు కమ్మినవి. వేణు బల్లిలాగా వీరయ్యగారిని కరుచుకు పోయాడు ఆవు దూడను నాకుతున్నది.

మాటలు కోటలు దాటుతాయి కాని కాలు గడప దాటదు,

* * *

అంతంలో కుంభం ఆదివారంలో సోమవారం


* * *

ఆదివారం అందలం సోమవారం జోలె


— తెలుగు సామెతలు.




శ్రీ మెహిదీ నవాజ్ జంగ్: నూతన గుజరాత్ రాష్ట్రానికి గవర్నరు. ఆంధ్ర ప్రదేశ్‌నుంచి గవర్నరులుగా నియమింపబడిన వారిలో యీయన ఆరవ వ్యక్తి.




ఆదిలాబాదు జిల్లాలో కుంటాల జలపాతం




ఆదిలాబాదు జిల్లాలో పోచెరం జలపాతం



శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మింపబడగల స్థలం సమీపంలో పాతాళగంగ దృశ్యం.



రాజేంద్రనగర్ పాడి పరిశ్రమ కేంద్రం. (8 వ పుట చూడుడు)



బంజారా నృత్యం: 21-4-60 న నల్గొండ జిల్లా దేవరకొండలో ఆంధ్రప్రదేశ్ బంజారా సేవా సంఘం తృతీయ సమావేశం జరిగిన సందర్భంలో ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక కార్యక్రమం.



అనంతపురం జిల్లా మడకసిర సమితి బ్లాకు ఎర్రబొమ్మనహల్లి గ్రామ వాస్తవ్యులు శ్రమదానంతో 6 మైళ్ల నిడివిగల రోడ్డును నిర్మిస్తున్న దృశ్యం. ఈ రోడ్డు 20-3-60 న ప్రారంభించబడింది. (67 వ పుట చూడుడు.)

తెలుగు నవల: వాస్తవికత

— అడపా రామకృష్ణరావు

"కల్పనా కథలలో పాత్రల పేరులూ, తారీఖులూ తప్ప మిగిలినదంతా వాస్తవమే; దేశ చరిత్రలలో పేరులూ, తారీఖులూ తప్ప మిగిలిన దేదీ వాస్తవం కాదు" అని ఒక పాశ్చాత్య విమర్శకుడన్నాడు. దేశ చరిత్రలపై అతని అభిప్రాయం మాట ఎలా ఉన్నా, మొత్తానికి చిన్న కథలూ, నవలలూ దైనందిన జీవితానికి ఎంత సన్నిహితంగా ఉండాలో మాత్ర మతడీ విధంగా స్పష్టం చేశాడు. అసలు సాహిత్యమే జీవితానికొక మనోజ్ఞ వ్యాఖ్యానం. అందులో నవలలు ముఖ్యంగా కథారూపంలో లోకచరిత్రను చిత్రించడానికి ఏర్పడినవి కనుక వాటిలో పాత్రలూ, వారి మధ్య సంఘర్షణ దాని ఫలితంగా ఏర్పడిన వివిధ సన్నివేశాలు, ఇన్నిటికీ రంగస్థలమైన వాతావరణం— ఇవన్నీ నిత్యజీవితాన్ని సహజంగా, సరసంగా ప్రదర్శించడానికి యత్నిస్తాయి. "లోకం తీరును అద్దంలో వలె ప్రతిఫలింప జేయడమే నాటకం లక్ష్య"మని షేక్స్పియర్ ఒక పాత్రతో చెప్పించాడు. నవలయొక్క ధ్యేయం కూడా అదే. అద్దం అందాన్ని మాత్రం ప్రదర్శించి వికృత రూపాలను కనుమాటు చెయ్యదు. అందమూ, అందవిహీనతా వెలుగూ, నీడా దానిలో సమానంగా ప్రతిఫలిస్తాయి. వాస్తవికతతో కూడిన రచనల వైఖరి కూడా ఇటువంటిదే. జీవితం ఎలా ఉంటే బాగుంటుందో చెప్పే రచనలు గాక, నిజంగా జీవితం ఎలా ఉన్నదో చిత్రించేవి వాస్తవికత గల రచనలు. నవలలో, వాస్తవికత పాత్రల స్వరూపస్వభావాలలో, వారి మాటలలో, చేతలలో కథ నడకలో, వాతావరణంలో పలు విధాల మనకు కనిపిస్తుంది.

తెలుగు వచనంలోని ఎన్నో ఇతర సాహిత్య ప్రక్రియల వలెనే నవలా రచనకు కూడా మనకు మార్గదర్శి వీరేశలింగం పంతులుగారే. వారి "రాజశేఖర చరిత్ర" మన తొలి నవల. అంతకుముందే వెలువడిన "మహాశ్వేత" లేదా "శ్రీ రంగరాజ చరిత" తెలుగులోని మొదటి నవల అని కొందరంటారు. ఆ మాటకు వస్తే "కాదంబరి" "కళా పూర్ణోదయము" కూడా నవలలేనని మురిసిపోయే దేశాభిమానులు కూడా లేకపోలేదు. నవల అనే రచన యొక్క స్వరూపమూ, నిర్వచనమూ తెలియకపోవడమే ఇందుకు కారణం. "రాజశేఖర చరిత్ర" కొంతవరకు గోల్డ్స్మిత్ వ్రాసిన "ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" అనే ఇంగ్లీష్ నవలకు అనుకరణం. ఐతే అది ఆ నవలకు ఛాయా మాత్రమైన అనుకరణమే కాని కేవలం అనువాదం కాదు. దానిలో ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబపు జీవితం చక్కగా చిత్రింపబడింది. పంతులుగారు సాహిత్యాన్ని సంఘ సంస్కరణాని కొక సాధనంగా చేసుకున్న వారు గనుక ఈ నవలలో ఆనాటి మన సాంఘిక పరిస్థితులను, మన సంఘంలో పాతుకొనిపోయిన దురాచారాలను చాలా నిపుణంగా చిత్రించారు. అందులో ఒక గృహస్థుడు జీవితంలో ఎన్నో ఆటుపోటులకు గురియై అన్నిటినీ తట్టుకొని చివరకు ఆశయ సిద్ధి పొందుతాడు. ముగింపులో కూడా గోల్డ్స్మిత్ నవలకూ, దీనికీ పోలిక ఉంది.

పంతులుగారి ప్రేరణవలననే, ఆయన అడుగుజాడలలోనే నవలా రచన కుపక్రమించినవారు చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు. వారి నవలలో ముఖ్యంగా ఎంచదగినది "రామచంద్ర విజయము". ఆంధ్ర దేశ వాతావరణాన్ని, ఆ నాటి సాంఘిక పరిస్థితులను ఆచార వ్యవహారాలను చిత్రించడంలో ఇది "రాజశేఖర చరిత్ర" కంటె విజయవంత మైనదని విమర్శకుల అభిప్రాయం. కోనసీమ ప్రజా

జీవితం దీనిలో కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది. మాచిరాజా రామచంద్రుడనే నియోగుల పిల్లవాడు తల్లిదండ్రులను కోల్పోయి, ఉన్న ఆస్తిని పినతండ్రి అపహరించగా, అన్ని విధాల నిస్పృహాయుడై, ఐనా ఏ విధంగా నైనా కష్టపడి చదువుకోవలెననే పట్టుదలతో స్వగ్రామమైన తాటిపాకను విడిచి అమలాపురం వెడతాడు. అక్కడ అతనికి ఉపాధ్యాయుల అనుగ్రహమూ, ఒక శ్రీమంతుని ఇంట ఆశ్రయమూ లభించి చదువు సాగుతుంది. కాని కొందరు దుష్టుల కుతంత్రాల [illegible] విద్యార్థి అమలాపురం [illegible] వలసి [illegible] [illegible] తేది [illegible] ప్రయాణం అన్ని [illegible] చక్కగా [illegible] కథను చెప్పటంలో చిలకమర్తి [illegible] సుకుమారమైన హాస్యంతో అప్పటి దేశ కాల పరిస్థితులను, నియోగుల ఆత్మాభిమానాన్ని, కొబ్బరి తోటల [illegible] సాగే పిట్లపేకాటలు, హొంగసాయమ్మ చౌకగా [illegible]నే పురాణాలను, పూటకూళ్ళ ఇండ్లలో జరిగే అనాచారాలను [illegible] గోదావరి దాటే ప్రయాణీకులు పడే అవస్థలను [illegible] ఎన్నో సంగతులను ఎంతో సహజంగా చిత్రించారు. రామచంద్రుడికి [illegible] పెండ్లి సంబంధం వస్తే, చెడగొట్టడానికి పినతండ్రి తన శక్తివంచన లేకుండా పాటు పడతాడు. ఆయన చనిపోయిన పదకొండు సంవత్సరాల కొత బంధువింటికి వస్తే, అన్నపూర్ణమ్మ అనే వృద్ధురాలు లేని దుఃఖం [illegible] పుత్రవియోగం కలిగినట్టుగా ఏడ్చే సంప్రదాయం [illegible]. ఈ విధంగా నాటి ఆంధ్రదేశ వాతావరణం ఈ నవలలో ఎంతో వాస్తవికంగా చిత్రింపబడింది. ఐతే కథనడకలో, ముఖ్యంగా ముగింపులో కథానాయకుడికి ఉద్యోగం, వివాహం, ఐశ్వర్యం, అన్నీ సమకూడి, దుర్మార్గులందరికీ తగిన శిక్ష లభించడం-ఒకవిధిని చివరకు న్యాయం కలుగుతుంది- ధర్మమే జయించి తీరుతుందని మనసార నమ్మేవారికి సంతృప్తి కలిగించినా, వాస్తవికతకు మాత్రం కొంత దూరంగా ఉన్నదనిపిస్తుంది.

చిలకమర్తివారు తరువాత కొన్ని చారిత్రకనవలలను కూడా వ్రాశారు. వారి ''రామచంద్ర విజయం'' వలనే ఆనాటి ఆంధ్ర సాంఘిక జీవితాన్ని, తెనుగునాటి వాతావరణాన్ని వాస్తవికంగా చిత్రిస్తూ కేతవరపు వెంకటశాస్త్రిగారు "అగ్రహారము" ''లక్ష్మీ ప్రసాదము" మొదలైన నవలలు ప్రకటించారు. తరువాత తెలుగులో చారిత్రక నవలలు, పరిశోధక నవలలు ముఖ్యంగా బెంగాలీ నవలల భాషాంతరీకరణాలు మొదలైనవి విరివిగా రానారంభించాయి. ఇటువంటి కృత్రిమ వాతావరణం నుంచి తప్పించి, నవలను తిరిగి సమకాలీన సాంఘిక జీవితానికి ప్రతిబింబంగా చేసిన రచన ఉన్నవ లక్ష్మీనారాయణగారి ''మాలపల్లి''. గాంధీజీ నాయకత్వాన స్వాతంత్ర్యోద్యమం ప్రారంభమైన తరువాత మనదేశంలో వ్యాపించిన రాజకీయ, సాంఘిక వాతావరణాన్ని ఈ నవల ఎంతో సమగ్రంగా చిత్రించింది. సత్యాగ్రహోద్యమం, అస్పృశ్యతా నివారణం మొదలైన నాటి పరిస్థితులు, ఆనాటి ఆంధ్ర గ్రామజీవనం ఈ నవలలో చక్కగా రూపించబడ్డాయి. [illegible] ప్రజలలో [illegible] లనం కలిగిస్తుందని భావించి నాటి ప్రభుత్వం దీని నిషేధించడం కూడా జరిగింది. దీనిలో [illegible] ''[illegible]'' అనే ఇంగ్లీష్ నవల కనుసంబమైనా, ఈ [illegible] మాత్రం ఆనాటి తెలుగు ప్రజల సాంఘిక, రాజకీయార్థిక పరిస్థితులను చాలా వాస్తవికంగా ప్రదర్శించింది. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి ''[illegible]''. ''వడ్ల గింజలు'' మొదలైన రచనలలో కూడా ఆంధ్ర గ్రామీణ వాతావరణం అతిసహజంగా చిత్రించబడింది.

విదేశీయుల పాలనకు పూర్వం తెనుగుపల్లెల స్థితి, పాశ్చాత్య సంస్కృతి ప్రభావం వలన వాటిలో వివిధ రంగాలలో కలిగిన మార్పులు, జమీందారీ వ్యవస్థలో అవర్శ ప్రభువుల పాలనలో ప్రజలనుభవించిన సుఖమూ, భ్రష్టులైన పాలకుల క్రింద పడిన కష్టాలూ, మత, విద్యా, వైజ్ఞానిక, కళాక్షేత్రాలలో ఆంధ్రుల పూర్వవైభవోన్నత్యం వేయివిధాల ఉట్టిపడి అడుగడుగునా తెనుగుదనాన్ని ప్రతిఫలింపజేసిన గొప్పనవల విశ్వనాధ సత్యనారాయణగారి "వేయి పడగలు" వర్ణాశ్రమ వ్యవస్థను గురించీ, జమీందారీ విధానాన్ని గురించీ ఈ నవలలో రచయిత వెల్లడించిన అభిప్రాయాలతో ఏకీభవించనివారూ, ఇందులో వస్త్వైక్యం లేదనేవారూ, 'పసరిక' పాత్ర చాలా అసహజంగా ఉన్నదని ఆక్షేపించేవారూ, ముగింపు సంతృప్తికరంగా లేదని విమర్శించేవారూ ఉన్నారు. ఐతే ఈ నవలలో ఆంధ్ర గ్రామీణ జీవితం, ఆంధ్ర సంస్కృతి అంతటా

తెలుగు నవల: వాస్తవికత

— అడపా రామకృష్ణరావు

"కల్పనా కథలలో పాత్రల పేరులూ, తారీఖులూ తప్ప మిగిలినదంతా వాస్తవమే; దేశ చరిత్రలలో పేరులూ, తారీఖులూ తప్ప మిగిలిన దేదీ వాస్తవం కాదు" అని ఒక పాశ్చాత్య విమర్శకుడన్నాడు. దేశ చరిత్రలపై అతని అభిప్రాయం మాట ఎలా ఉన్నా మొత్తానికి చిన్న కథలూ, నవలలూ దైనందిన జీవితానికెంత సన్నిహితంగా ఉండాలో మాత్ర మతడీ విధంగా స్పష్టం చేశాడు. అసలు సాహిత్యమే జీవితానికొక కమనీయ మనోజ్ఞ వ్యాఖ్యానం. అందులో నవలలు ముఖ్యంగా కథారూపంలో లోకచరిత్రను చిత్రించడానికి కేర్పడినవి కనుక వాటిలో పాత్రలూ, వారి మధ్య సంఘర్షణ. దాని ఫలితంగా ఏర్పడిన వివిధ సన్నివేశాలు. ఇన్నిటికీ రంగస్థలమైన వాతావరణం— ఇవన్నీ నిత్యజీవితాన్ని సహజంగా, సరసంగా ప్రదర్శించడానికి యత్నిస్తాయి. "లోకం తీరును అద్దంలో వలె ప్రతిఫలింప జేయడమే నాటకం లక్ష్య"మని షేక్స్‌పియర్ ఒక పాత్రతో చెప్పించాడు. నవలయొక్క ధ్యేయం కూడా అదే. అద్దం అందాన్ని మాత్రం ప్రదర్శించి వికృత రూపాలను కనుమాటు చెయ్యదు. అందమూ, అందవిహీనతా, వెలుగూ, నీడా దానిలో సమానంగా ప్రతిఫలిస్తాయి. వాస్తవికతతో కూడిన రచనల వైఖరి కూడా ఇటువంటిదే. జీవితం ఎలా ఉంటే బాగుంటుందో చెప్పే రచనలు గాక, నిజంగా జీవితం ఎలా ఉన్నదో చిత్రించేవి వాస్తవికత గల రచనలు. నవలలో, వాస్తవికత పాత్రల స్వరూపస్వభావాలలో, వారి మాటలలో, చేతలలో, కథ నడకలో, వాతావరణంలో పలు విధాల మనకు కనిపిస్తుంది.

తెలుగు వచనంలోని ఎన్నో ఇతర సాహిత్య ప్రక్రియల వలెనే నవలా రచనకు కూడా మనకు మార్గదర్శి వీరేశలింగం పంతులుగారే. వారి "రాజశేఖర చరిత్ర" మన తొలి నవల. అంతకుముందే వెలువడిన "మహాశ్వేత" లేదా "శ్రీ రంగరాజ చరిత్ర" తెలుగులోని మొదటి నవల అని కొందరంటారు. ఆ మాటకు వస్తే "కాదంబరి" "కళా పూర్ణోదయము" కూడా నవలలేనని మురిసిపోయే దేశాభిమానులు కూడా లేకపోలేదు. నవల అనే రచనయొక్క స్వరూపమూ, నిర్వచనమూ తెలియకపోవడమే ఇందుకు కారణం. "రాజశేఖర చరిత్ర" కొంతవరకు గోల్డ్‌స్మిత్ వ్రాసిన "ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" అనే ఇంగ్లీష్ నవలకు అనుకరణం. ఐతే అది ఆ నవలకు ఛాయా మాత్రమైన అనుకరణమే కాని కేవలం అనువాదం కాదు. దానిలో ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబపు జీవితం చక్కగా చిత్రింపబడింది. పంతులుగారు సాహిత్యాన్ని సంఘ సంస్కరణాని కొక సాధనంగా చేసుకున్న వారు గనుక ఈ నవలలో ఆనాటి మన సాంఘిక పరిస్థితులను, మన సంఘంలో పాతుకొనిపోయిన దురాచారాలను చాలా నిపుణంగా చిత్రించారు. అందులో ఒక గృహస్థుడు జీవితంలో ఎన్నో ఆటుపోటులకు గురియై అన్నిటినీ తట్టుకొని చివరకు ఆశయ సిద్ధి పొందుతాడు. ముగింపులో కూడా గోల్డ్‌స్మిత్ నవలకూ దీనికీ పోలిక ఉంది.

పంతులుగారి ప్రేరణవలననే, ఆయన అడుగుజాడలలోనే నవలా రచన కుపక్రమించినవారు చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు. వారి నవలలో ముఖ్యంగా ఎంచదగినది "రామచంద్ర విజయము". ఆంధ్ర దేశ వాతావరణాన్ని, ఆ నాటి సాంఘిక పరిస్థితులను ఆచార వ్యవహారాలను చిత్రించడంలో ఇది "రాజశేఖర చరిత్ర" కంటె విజయవంత మైనదని విమర్శకుల అభిప్రాయం. కోనసీమ ప్రజా

జీవితం దీనిలో కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది. మాచిరాజు రామచంద్రుడనే నియోగుల పిల్లవాడు తల్లిదండ్రులను కోల్పోయి, ఉన్న ఆస్తిని పినతండ్రి అపహరించగా, అన్ని విధాల నిస్సహాయుడై, ఐనా ఏ విధంగా నైనా కష్టపడి చదువుకోవలెననే పట్టుదలతో స్వగ్రామమైన తాటిపాకను విడిచి అమలాపురం వెడతాడు. అక్కడ అతనికి ఉపాధ్యాయుల అనుగ్రహమూ, ఒక శ్రీమంతుని ఇంట ఆశ్రయమూ లభించి చదువు సాగుతుంది. కాని కొందరు దుర్మార్గుల కుతంత్రాల వలన [illegible] విధిలేక అమలాపురం [illegible] [illegible] ఒకదమ్మిడీ [illegible] లేని [illegible] [illegible] బ్రతుకు అన్ని విధాల చక్కబడుతుంది [illegible] కథను చెప్పడంతో చిలకమర్తి [illegible] మనోహరమైన [illegible]తో అప్పటి దేశ కాల పరిస్థితులను నియోగుల [illegible]న్ని. [illegible] తోటల [illegible] సాగే పిల్లపేకాట... [illegible] కానే దురాచారాలను. [illegible] ఇండ్లలో జరిగే అనాచారాలు. [illegible] గోదావరి నాటి ప్రయాణీకుల [illegible] అన్నీ... ఇంకా ఎన్నో సంగతులు [illegible]తో సహజంగా వర్ణించాయి. రామచంద్రుడికి [illegible] పెండ్లి [illegible]. చెడగొట్టడానికి పినతండ్రి [illegible] శక్తివంచన లేకుండా పాటు పడతాడు. [illegible] చనిపోయిన పదకొండు సంవత్సరాల కొడుకు [illegible]ంటికి వస్తే, అన్నపూర్ణమ్మ అనే వృద్ధురాలు లేని దుఃఖం [illegible] [illegible] వృత్తియోగం [illegible] నట్టుగా ఏడ్చే సంప్రదాయం [illegible]. ఈ విధంగా నాటి ఆంధ్రదేశ వాతావరణం ఈ నవలలో ఎంతో వాస్తవికంగా చిత్రింపబడింది. ఐతే కథనడకలో ముఖ్యంగా ముగింపులో కథానాయకుడికి ఉద్యోగం వివాహం, ఐశ్వర్యం, అన్నీ సమకూడి, దుర్మార్గులందరికీ తగిన శిక్ష లభించడం...ఒకవిధంగా చివరకు [illegible] కనుస్తుంది.- ధర్మమే జయించి తీరుతుందని మనసార నమ్మేవారికి సంతృప్తి కలిగించినా, వాస్తవికతకు మాత్రం కొంత దూరంగా ఉన్న దనిపిస్తుంది.

చిలకమర్తివారు తరువాత కొన్ని చారిత్రకనవలలను కూడా వ్రాశారు. వారి "రామచంద్ర విజయం" వలనే ఆనాటి ఆంధ్ర సాంఘిక జీవితాన్ని, తెనుగునాటి వాతావరణాన్ని వాస్తవికంగా చిత్రిస్తూ కేతవరపు వెంకటశాస్త్రిగారు "అగ్రహారము" "లక్ష్మీ ప్రసాదము" మొదలైన నవలలు ప్రకటించారు. తరువాత తెలుగులో చారిత్రక నవలలు, పరిశోధక నవలలు ముఖ్యంగా బెంగాలీ నవలల భాషాంతరీకరణాలు మొదలైనవి విరివిగా రానారంభించాయి. ఇటువంటి కృత్రిమ వాతావరణం నుంచి తప్పించి, నవలను తిరిగి సమకాలీన సాంఘిక జీవితానికి ప్రతిబింబంగా చేసిన రచన ఉన్నవ లక్ష్మీనారాయణగారి "మాలపల్లి". గాంధీజీ నాయకత్వాన స్వాతంత్ర్యోద్యమం ప్రారంభమైన తరువాత మనదేశంలో వ్యాపించిన రాజకీయ, సాంఘిక వాతావరణాన్ని ఈ [illegible] ఎంతో సమగ్రతతో చిత్రించింది. సత్యాగ్రహోద్యమం, అస్పృశ్యతా నివారణం మొదలైన నాటి పరిస్థితులు, ఆనాటి ఆంధ్ర ప్రజాజీవితం ఈ నవలలో చక్కగా రూపించబడ్డాయి. ఈ నవల ప్రజలలో సంచలనం కలిగిస్తుందని భయపడి నాటి ప్రభుత్వం దీనిని నిషేధించడం కూడా జరిగింది. దీనితో [illegible] "[illegible]" అనే ఇంగ్లీష్ నవల కనువదమైనా, [illegible] నవల మాత్రం ఆనాటి తెనుగు ప్రజల సాంఘిక, రాజకీయార్థిక పరిస్థితులను చాలా వాస్తవికంగా ప్రదర్శించింది. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి "[illegible]", "[illegible] గింజలు" మొదలైన రచనలలో కూడా ఆంధ్ర గ్రామీణ వాతావరణం అతిసహజంగా చిత్రించబడింది.

విదేశీయుల పాలనకు పూర్వం తెనుగుపల్లెల స్థితి, పాశ్చాత్య సంస్కృతి ప్రభావం వలన వాటిలో వివిధ రంగాలలో కలిగిన మార్పులు, జమీందారీ వ్యవస్థలో ఆదర్శ ప్రభువుల పాలనలో ప్రజలనుభవించిన సుఖమూ, భ్రష్టులైన పాలకుల క్రింద పడిన కష్టాలూ, మత, విద్యా, వైజ్ఞానిక, కళాక్షేత్రాలలో ఆంధ్రుల పూర్వపుటౌన్నత్యం వేయివిధాల వర్ణించి అడుగడుగునా తెనుగుదనాన్ని ప్రతిఫలింపజేసిన గొప్పనవల విశ్వనాథ సత్యనారాయణగారి "వేయి పడగలు" వర్ణాశ్రమ వ్యవస్థను గురించీ, జమీందారీ విధానాన్ని గురించీ ఈ నవలలో రచయిత వెల్లడించిన అభిప్రాయాలతో ఏకీభవించనివారూ, ఇందులో వస్తైక్యం లేదనేవారూ, 'పసరిక' పాత్ర చాలా అసహజంగా ఉన్నదని ఆక్షేపించేవారూ, ముగింపు సంతృప్తికరంగా లేదని విమర్శించేవారూ ఉన్నారు. ఐతే ఈ నవలలో ఆంధ్ర గ్రామీణ జీవితం, ఆంధ్ర సంస్కృతి అంతటా

చాలా వాస్తవికంగా ప్రతిఫలిస్తున్నాయంటే ఎవ్వరూ కాదన లేరు. ఈ కథకు కేంద్రమైన సుబ్బన్నపేట తెనుగు పల్లెలకు చక్కని ప్రతిబింబం. గ్రామంలో కోవెల, కొలను, స్వామివారి కల్యాణోత్సవాలు, ఊరేగింపులు, అలంకారాలు, హరికథలు, కృష్ణలీలాతరంగ కీర్తనం, దేవదాసి నృత్యం, కూచిపూడివారి నాటకాలు—తెలుగుపల్లెలో పూర్వం విరిసిన సాంస్కృతిక జీవితమంతా దీనిలో మనోహరంగా వర్ణింప బడింది. కృష్ణమనాయునివంటి ధర్మప్రభువు. రంగారావువంటి పాశ్చాత్యవ్యామోహ పురుషుడు—ఆ ఇద్దరి తరాల నడుమ ఉన్న ప్రాతం, అప్పుడు సాంస్కృతికంగా ఆంధ్రదేశంలో కలిగిన కొన్ని అవాంఛనీయమైన మార్పులు స్పష్టంగా గుండెలకు హత్తుకునేటట్లు రచయిత చిత్రించారు. అస్తమించి పోతున్న కొన్ని తెలుగు కళల తుది మెరుపులు దీనిలో మనకు కనిపిస్తాయి దేవదాసీ సంస్థలోని ఔన్నత్యమంతా మూర్తీభవించి వెలసిన గిరికకథ మరపురాని మధురస్మృతిగా నిలిచి పోతుంది. ఈ నవలలోని ధర్మారావు వలెనే ఆంధ్ర జాతీయతను, మన సంప్రదాయాల విశిష్టతను గాఢంగా ప్రేమించే కథానారాయకుడుగల మరొక నవల అడివి బాపిరాజుగారి "నారాయణరావు" దీనిలోకూడా సమకాలికాంధ్ర సాంఘిక జీవితం చక్కగా ప్రతిఫలించింది.

క్రమంగా ప్రపంచ సాహిత్యంలో కలిగిన నూతన వికాసం మన రచయితలకు కూడా క్రొత్త బాటలు చూపింది. నవలలలో వెలుపల జరిగే సంఘటనలంటే పాత్రల మనస్సులలో రేగే భావపరంపరకే ప్రాధాన్యాన్ని ఇస్తూ మనలో కొందరు మనస్తత్త్వ శాస్త్రాన్నీ, మనోవిశ్లేషణ శాస్త్రాన్నీ దృష్టిలో ఉంచుకొని నవ్యమార్గాలలో నవలలను రచించి పతితల మన్ననలను పొందారు. ఐతే ఈ నవలల శిల్పాన్ని అభినందిచడం సాధ్యమేకాని వీనిలో వాస్తవికత ఎంత వరకున్నదో నిర్ణయించడం మాత్రం సులభం కాదు. ఎందు చేతనంటే మనకు పరిచితమైన వాస్తవికంగా వర్ణింప బడిందో, లేదో నిర్ణయించ వచ్చుగాని, ఎన్నో పరిశోధనలు చేసిన శాస్త్రజ్ఞులకే పూర్తిగా అంతు చిక్కని మానవుని మనస్సులో కలిగే భావసంచలనం ఎంతవరకు వాస్తవికంగా చిత్రింప బడిందో చెప్పడం కష్టం.

సాంఘిక రాజకీయ పరిణామాలవలన ఆంధ్ర ప్రాంతంలోని ప్రజా జీవితంలో కలిగిన తాకిడిని కొన్ని నవలలు చిత్రించినట్లే, ఇటీవలి రాజకీయ కల్లోలాల మూలాన తెలంగాణాలోని సనాతన బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన వ్యక్తులలో కలిగిన మార్పులను చాలా వాస్తవికంగా చిత్రించిన నవల భాస్కరభట్ల కృష్ణారావుగారి "యుగసంధి" నిన్న మొన్నటివరకు తెలంగాణా ప్రాంతంలో వ్యాపించిన సాంఘింక, రాజకీయ, వాతావరణమూ, ప్రజలను కలవరపెట్టిన సమస్యలూ మిగిలిన ఆంధ్ర ప్రాంతంకంటే భిన్నమైనవి. వారిలో కలిగిన రాజకీయ చైతన్యం, అప్పటి ప్రభుత్వ వ్యవస్థ. క్రమంగా వచ్చిన మార్పులు, రజాకారుల దురంతాలు పోలీస్ చర్యతో పూర్తిగా మారిపోయిన రాజకీయ పరిస్థితి, దాని సాంఘిక పరిణామం—ఇవన్నీ చక్కగా సమన్వయించుకుని. తెలంగాణాలోని ఈ యుగసంధి వాతావరణాన్ని రచయిత తన కథకు ప్రాతిపదికగా చేసుకుని. ఈ ప్రాంతపు ప్రజా జీవితంలో కలిగిన మార్పులను సూటిగా, సహజంగా చిత్రించారు. తన చుట్టూ ఉన్న పరిస్థితుల ప్రభావానికి లొంగిపోయి ఎన్నో కష్టాల పాలైన రుక్మిణి కథతో తెలంగాణాలో ఇటీవల కలిగిన మార్పులు చక్కగా ముడి పడ్డాయి. తెనుగునాటి ప్రజా జీవితాన్ని వాస్తవికతతో వర్ణించిన మంచి నవలలలో "యుగసంధి" ఒకటి.

వాస్తవికతకు దూరమైనవీ, అసలు వాస్తవికతతో ప్రమేయమే లేనవీ తెనుగులో ఎన్నో నవలలున్నవి వాస్తవికత మాట ఎలా ఉన్నా, శిల్ప దృష్ట్యా ఉన్నత శిఖరాల నందు కొన్న నవలలు కూడా మనకున్నవి. ఐతే నవల ముఖ్యంగా నిత్యజీవితాన్ని సహజంగా చిత్రించడానికి కనువైనవి కనుక "వ్యధార్త జీవుల యధార్థ దృశ్యా" ఎటువంటి రచనలలో కనిపించడం భావ్యం. తెలుగులో వెలువడిన తొలి నవల ఆంధ్ర జీవితాన్ని వాస్తవికంగా చిత్రించింది. ఈ నాటికీ అటువంటి లక్ష్యంతో తెలుగు నవలలు వెలువడుతూనే ఉన్నవి, ఇది నిశ్చయంగా మనం హర్షించదగిన విషయం.

సాయప వేంకటాద్రి నాయకుడు

— బి. రామరాజు

ఆంధ్ర వాఙ్మయ మధికముగా రాజులు మహారాజుల ప్రాపకమున వర్ధిల్లినట్లనేక నిదర్శనములున్నవి. పెద్ద పెద్ద సామ్రాజ్యములు పోయినను మొన్నమొన్నటి వరకు గూడ సంస్థానాధీశ్వరులు, జమీందారులు కవిపండితులకు కలిగించిన ప్రోత్సాహ మింతంత కాదు. దీనికి కారణ మాయా రాజులు స్వయముగా కవులు, పండితులు, రసికులు, సహృదయులై యుండుటచే. కవిరాజుల ననేకులను పోషించుటే కాక తాము ను అనేక సత్కృతులను రచించిన మహారాజ కవులు నన్నిచోడుని నాటి నుండి ఆంధ్ర వాఙ్మయమున ననేకులు కానవచ్చుదురు. ఇట్టి రాజకవుల కోవలోనివాడే, మన సాయప వేంకటాద్రినాయకుడు.

సాయపనేనివారు కమ్మకులజులైన ప్రభువులు; దూపాటి సీమనేలినవారు. ఈ వంశజులను గూర్చి చాటు పద్యము లను కథలను పెక్కులు గలవు. మెకంజీ సేకరించిన లోకల్ రికార్డులందును, భూగర్భము నుండి అటనట నిక్కి నిక్కి చూచుచున్న శాసనములందును అనాదృతముగా నున్న వీరి చరిత్రమును త్రవ్వి తండములు పోయవచ్చును. మొదట రాయసామ్రాజ్యమునకును, తరువాత కుతుబ్షాహీలకును కన్నాకులై విశాల భూభాగములు పాలించి, మందిరములు నెలకొల్పి, అగ్రహారములిచ్చి భగవద్భాగవత కైంకర్యములొనర్చినట్టి సాయపనేని వారి చరిత్రమింకను పరిశోధింపదగినది. కీ॥శే॥ గూడవల్లి రామబ్రహ్మంగారు లోకల్ రికార్డ్సు ఎనిమిదవ సంపుటము నుండి యుద్ధరించి "సాయపనేనివారు" (దూపాటి సీమ కథ) పేరుతో కమ్మ చారిత్రక పరిశోధక మండలి పక్షమున క్రీ.శ. 1932 లో 15 పుటలు గల చిన్న పొత్త మొకటి ప్రకటించినారు. శ్రీ కొత్త భావయ్యచౌదరిగారు కూడ తమ కమ్మవారి చరిత్ర మూడవ సంపుటము నందును ఈ వంశము వారిని గూర్చి వ్రాసియున్నారు. ఐనను ఈ వంశపు ప్రభువులను గూర్చియు వారి చరిత్రమును గూర్చి ఇంకను పరిశోధనీయాంశములు పెక్కులున్నవి.

ప్రస్తుతము నేను చెప్పదలచుకొన్నది సాయప వెంకటాద్రి నాయకుని గూర్చి. వెంకటాద్రి, వెంకటపతి పేర్లతో నీకోవయందనేకులున్నారు. ఈ వెంకటాద్రి నాయకుడు మహాభక్తుడు మరియు మహాకవి. సకలజన సంజీవనమను నొక వైష్ణవ ప్రబంధమునకీతడు కర్త. ఈ కృతి శ్రీ వెంకటాచలపతి కర్పితము. కవిరాజులను పోషించిన ప్రభువు కృతికర్తయై నిఖిల భువన పాలకుడగు వెంకటాచలపతి కృతిభర్తయైన ఈ మహా కావ్య జన్మాళ్య అముద్రితముగా నుండి నాకంటబడుట నాభాగ్యము. పేరునకు రాజునైన నన్ను పునీతుని జేయనెంచిరి కాబోలు ఆ మహా భక్తుడును, ఆ భక్త సులభుడును.

సకల జన సంజీవనమను నీ వైష్ణవ ప్రబంధము ఐదాశ్వాసములు గలది. ఆశ్వాసాంతగద్యమిట్లున్నది.

"ఇది శ్రీ మద్వేంకటేశ్వర కృపాలబ్ధ శాశ్వతైశ్వర్య నిరంతర భాగవత కైంకర్యధుర్య సాయపాన్వయ సుధానిధాన పరిపూర్ణ పూర్ణిమారాజ రంగనాథ మహీనాథ తనూజ సుధీజన విధేయ వేంకటాద్రినాయక నామధేయ ప్రణీతంబైన సకల జన సంజీవనంబను మహా ప్రబంధంబు నందు ప్రథమాశ్వాసము."— ప్రతిభా పాండిత్యములందును భక్తి ప్రపత్తులందును పూర్వ మహాకవులకును భాగవతులకును తీసిపోని ఈ మహాకవి గ్రంథమును గూర్చి కాని చెప్పుట ప్రస్తుతము కాదు. కేవలము కవి, అతని వంశమును

చాలా వాస్తవికంగా ప్రతిఫలిస్తున్నాయంటే ఎవ్వరూ కాదన లేరు. ఈ కథకు కేంద్రమైన సుబ్బన్నపేట తెనుగు పల్లెలకు చక్కని ప్రతిబింబం. గ్రామంలో కోవెల, కొలను, స్వామివారి కల్యాణోత్సవాలు. ఊరేగింపులు, అలంకారాలు, హరికథలు, కృష్ణలీలాతరంగ కీర్తనం, దేవదాసి నృత్యం, కూచిపూడివారి నాటకాలు—తెలుగుపల్లెలో పూర్వం విరిసిన సాంస్కృతిక జీవితమంతా దీనిలో మనోహరంగా వర్ణింప బడింది. కృష్ణమనాయునివంటి ధర్మప్రభువు. రంగారావువంటి పాశ్చాత్యవ్యామోహపరుడు—ఆ ఇద్దరి తరాల నడుమ ఉన్న వ్యత్యాసం. అప్పుడు సాంస్కృతికంగా ఆంధ్రదేశంలో కలిగిన కొన్ని అవాంఛనీయమైన మార్పులు స్పష్టంగా గుండెలకు హత్తుకునేటట్లు రచయిత చిత్రించారు. అస్తమించి పోతున్న కొన్ని తెలుగు కళల తుదిమెరుపులు దీనిలో మనకు కనిపిస్తాయి. దేవదాసీ సంస్థలోని ఔన్నత్యమంతా మూర్తీభవించి వెలసిన గిరికకథ మరపురాని మధురస్మృతిగా నిలిచి పోతుంది. ఈ నవలలోని ధర్మరావు వలెనే ఆంధ్ర జాతీయతను, మన సంప్రదాయాల విశిష్టతను గాఢంగా ప్రేమించే కథానాయకుడుగల మరొక నవల అడివి బాపిరాజుగారి "నారాయణరావు" దీనిలోకూడా సమకాలికాంధ్ర సాంఘిక జీవితం చక్కగా ప్రతిఫలించింది.

క్రమంగా ప్రపంచ సాహిత్యంలో కలిగిన నూతన వికాసం మన రచయితలకు కూడా క్రొత్త బాటలు చూపింది. నవలలలో వెలుపల జరిగే సంఘటనలంటే పాత్రల మనస్సులలో రేగే భావపరంపరకే ప్రాధాన్యాన్ని ఇస్తూ మనలో కొందరు మనస్తత్త్వ శాస్త్రాన్నీ, మనోవిశ్లేషణ శాస్త్రాన్నీ దృష్టిలో ఉంచుకొని నవ్యమార్గాలలో నవలలను రచించి పఠితల మన్ననలను పొందారు. ఐతే ఈ నవలల శిల్పాన్ని అభినందిచడం సాధ్యమేకాని వీనిలో వాస్తవికత ఎంతవరకున్నదో నిర్ణయించడం మాత్రం సులభం కాదు. ఎందుచేతనంటే మనకు పరిచితమైన వాస్తవికంగా వర్ణింప బడిందో, లేదో నిర్ణయించ వచ్చుగాని, ఎన్నో పరిశోధనలు చేసిన శాస్త్రజ్ఞులకే పూర్తిగా అంతు చిక్కని మానవుని మనస్సులో కలిగే భావసంచలనం ఎంతవరకు వాస్తవికంగా చిత్రింప బడిందో చెప్పడం కష్టం.

సాంఘిక రాజకీయ పరిణామాలవలన ఆంధ్ర ప్రాంతంలోని ప్రజా జీవితంలో కలిగిన తాకిడిని కొన్ని నవలలు చిత్రించినట్లే, ఇటీవలి రాజకీయ కల్లోలాల మూలాన తెలంగాణాలోని సనాతన బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన వ్యక్తులలో కలిగిన మార్పులను చాలా వాస్తవికంగా చిత్రించిన నవల భాస్కరభట్ల కృష్ణారావుగారి "యుగసంధి" నిన్న మొన్నటివరకు తెలంగాణా ప్రాంతంలో వ్యాపించిన సాంఘిక, రాజకీయ, వాతావరణమూ, ప్రజలను కలవరపెట్టిన సమస్యలూ మిగిలిన ఆంధ్ర ప్రాంతంకంటే భిన్నమైనవి. వాటిలో కలిగిన రాజకీయ చైతన్యం, అప్పటి ప్రభుత్వ వ్యవస్థ క్రమంగా వచ్చిన మార్పులు, రజాకారుల దురంతాలు పోలీస్ చర్యతో పూర్తిగా మారిపోయిన రాజకీయ పరిస్థితి, దాని సాంఘిక పరిణామం—ఇవన్నీ చక్కగా సమన్వయించుకుని, తెలంగాణాలోని ఈ యుగసంధి వాతావరణాన్ని రచయిత తన కథకు ప్రాతిపదికగా చేసుకుని, ఈ ప్రాంతపు ప్రజా జీవితంలో కలిగిన మార్పులను సూటిగా, సహజంగా చిత్రించారు. తన చుట్టూ ఉన్న పరిస్థితుల ప్రభావానికి లొంగిపోయి ఎన్నో కష్టాల పాలైన రుక్మిణి కథతో తెలంగాణాలో ఇటీవల కలిగిన మార్పులు చక్కగా ముడి పడ్డాయి. తెనుగునాటి ప్రజా జీవితాన్ని వాస్తవికతతో వర్ణించిన మంచి నవలలలో "యుగసంధి" ఒకటి.

వాస్తవికతకు దూరమైనవీ, అసలు వాస్తవికతతో ప్రమేయమే లేనివీ తెనుగులో ఎన్నో నవలలున్నవి. వాస్తవికత మాట ఎలా ఉన్నా, శిల్ప దృష్ట్యా ఉన్నత శిఖరాల నందుకొన్న నవలలు కూడా మనకున్నవి. ఐతే నవల ముఖ్యంగా నిత్యజీవితాన్ని సహజంగా చిత్రించడానికి కనువైనవి కనుక "వ్యధార్త జీవుల యధార్థ దృశ్యా" ఎటువంటి రచనలలో కనిపించడం భావ్యం. తెలుగులో వెలువడిన తొలి నవల ఆంధ్ర జీవితాన్ని వాస్తవికంగా చిత్రించింది. ఈ నాటికీ అటువంటి లక్ష్యంతో తెలుగు నవలలు వెలువడుతూనే ఉన్నవి. ఇది నిశ్చయంగా మనం హర్షించదగిన విషయం.

సాయప వేంకటాద్రి నాయకుడు

— బి. రామరాజు

ఆంధ్ర వాఙ్మయ మధికముగా రాజులు మహారాజుల ప్రాపకమున వర్ధిల్లినట్లనేక నిదర్శనములున్నవి. పెద్ద పెద్ద సామ్రాజ్యములు పోయినను మొన్న మొన్నటి వరకు గూడ సంస్థానాధీశ్వరులు, జమీందారులు కవిపండితులకు కలిగించిన ప్రోత్సాహ మింతంత గాదు. దీనికి కారణ మాయా రాజులు స్వయముగా కవులు, పండితులు, రసికులు, సహృదయులై యుండుటే. కవిరాజుల ననేకులను పోషించుటే కాక తామును అనేక సత్కృతులను రచించిన మహారాజ కవుల నన్నిచోడుని నాటి నుండి ఆంధ్ర వాఙ్మయమున ననేకులు కాననగుదురు. ఇట్టి రాజకవుల కోవలోనివాడే, మన సాయప వేంకటాద్రినాయకుడు.

సాయపనేనివారు కమ్మకులజులైన ప్రభువులు; దూపాటి సీమనేలినవారు. ఈ వంశజులను గూర్చి చాటు పద్యములను కథలును పెక్కులు గలవు. మెకంజీ సేకరించిన లోకల్ రికార్డులందును, భూగర్భము నుండి అటనట నిక్కి నిక్కి చూచుచున్న శాసనములందును అనాదృతముగా నున్న వీరి చరిత్రమును త్రవ్వి తండములు పోయవచ్చును. మొదట రాయసామ్రాజ్యమునకును, తరువాత కుతుబ్షాహీలకును కన్నాకులై విశాల భూభాగములు పాలించి, మందిరములు నెలకొల్పి, అగ్రహారములిచ్చి భగవద్భాగవత కైంకర్యములొనర్చినట్టి సాయపనేని వారి చరిత్రమింకను పరిశోధింపదగినది. కీ॥ శే॥ గూడవల్లి రామబ్రహ్మంగారు లోకల్ రికార్డ్సు ఎనిమిదవ సంపుటము నుండి యుద్ధరించి "సాయపనేనివారు" (దూపాటి సీమ కథ) పేరుతో కమ్మ చారిత్రక పరిశోధక మండలి పక్షమున క్రీ.శ. 1932 లో 15 పుటలు గల చిన్న పొత్తమొకటి ప్రకటించినారు. శ్రీ కొత్త భావయ్యచౌదరిగారు కూడ తమ కమ్మవారి చరిత్ర మూడవ సంపుటము నందును ఈ వంశము వారిని గూర్చి వ్రాసియున్నారు. ఐనను ఈ వంశపు ప్రభువులను గూర్చియు వారి చరిత్రమును గూర్చి ఇంకను పరిశోధనీయాంశములు పెక్కులున్నవి.

ప్రస్తుతము నేను చెప్పదలచుకొన్నది సాయప వెంకటాద్రి నాయకుని గూర్చి, వెంకటాద్రి, వెంకటపతి పేర్లతో నీకోవయందనేకులున్నారు. ఈ వెంకటాద్రి నాయకుడు మహాభక్తుడు మరియు మహాకవి. సకలజన సంజీవనమను నొక వైష్ణవ ప్రబంధమునకీతడు కర్త. ఈ కృతి శ్రీ వెంకటాచలపతి కర్పితము. కవిరాజులను పోషించిన ప్రభువు కృతికర్తయై నిఖిల భువన పాలకుడగు వెంకటాచలపతి కృతిభర్తయైన ఈ మహా కావ్య మన్నాళ్ళు అముద్రితముగా నుండి నాకంటబడుట నాభాగ్యము. పేరునకు రాజునైన నన్ను పునీతుని జేయనెంచిరి కాబోలు ఆ మహా భక్తుడును, ఆ భక్త సులభుడును.

సకల జన సంజీవనమను నీ వైష్ణవ ప్రబంధము ఐదాశ్వాసములు గలది. ఆశ్వాసాంతగద్యమిట్లున్నది.

"ఇది శ్రీ మద్వేంకటేశ్వర కృపాలబ్ధ శాశ్వతైశ్వర్య నిరంతర భాగవత కైంకర్యధుర్య సాయపాన్వయ సుధానిధాన పరిపూర్ణ పూర్ణిమారాజ రంగనాథ మహీనాథ తనూజ సుధీజన విధేయ వేంకటాద్రినాయక నామధేయ ప్రణీతంబైన సకల జన సంజీవనంబను మహా ప్రబంధంబు నందు ప్రథమాశ్వాసము."— ప్రతిభా పాండిత్యములందును భక్తి ప్రపత్తులందును పూర్వ మహాకవులకును భాగవతులకును తీసిపోని ఈ మహాకవి గ్రంథమును గూర్చి కాని చెప్పుట ప్రస్తుతము కాదు. కేవలము కవి, అతని వంశమును

గూర్చియే ముచ్చటింతును. ఐనను కృతికర్తతో పాటు కృతి భర్తను గూర్చి కూడ కొంత చెప్పవలయును గనుక నా మహాకవి తన కృతిస్వామిని గూర్చి కావ్య ప్రారంభమున చెప్పిన పద్యమునిట ఉట్టంకింతును.

"శ్రీ రామాంగరుచుల్ పయిన్నిజ భుజాశ్లేషోన్నతిం బర్విలీ
లారూఢింజిద త్ప్రపంచ రచనా యత్నోరరీకృన్నిరీ
శాంజ్యత్ని వవాస్త నూత్న కనక స్నానంబుగా కౌతుక
శ్రీ రాజిల్లుచు నుండు వెంకట విభున్ సేవింతు నశాంత
మున్".

ఈ విధముగా నెనిమిది పద్యములందు వెంకటస్వామి లక్ష్మీదేవి, పంచాయుధములు, ఆదిశేషువు, గరుడుడు, విశ్వక్సేనుడు, ఆంబికేయుడు, పన్నిద్దరాళ్వారాదుల స్తుతి యున్నది. అటు తరువాత భాగమునుదహరిందను.

"ఇట్లు ఇష్టదేవతా నమస్కృతియును, నిత్యసూరుల స్తుతియు గావించి సమంచిత శ్రీ రంగధామ కటాక్ష వీక్ష సమానదితో భయ విభూతి నాయకత్వాభిరామ రామానుజా చార్య చర్యానుబంధంబు బంధుర రసమాధురీ దురావధీరిత సుధాగంధంబు నగు నాకథ ప్రథంబు రచియింపం బూని యున్న సమయంబున నొక్కనాడు మదీయ స్వప్నంబున.


సీ॥ నిండు చందురునేలు నెమ్మో మువాడు
నవరత్నమకుట గౌరవమువాడు
విరిదమ్ముల హసించు వెడద కన్నులవాడు
మొసలిబాగులపోగు లెసగువాడు
తళుకు చుట్టలుకు చిందముల కేల్గవవాడు
సిరిచెల్వు మీరు పేరురమువాడు
హరినీలములగేరు తిరుమేని రహివాడు
జాళువా జిలుగు పచ్చడము వాడు

గీ॥ శుభవిభాదీవ్య మానకౌస్తుభమువాడు
మంజుమంజీర పాదపద్మములవాడు
వెంకటగిరీంద్రమున నుండు వేల్పురేడు
పలికె తన సేవ కృపజేసి లలితఫణితి"—

శ్రీ కృష్ణదేవరాయలకు శ్రీ కాకుళాంధ్ర దేవునట్లు వెంకటరమణుడీ కవికి స్వప్న సాక్షాత్కార మొనర్చి "అతు లితగతి ఏ తత్కృతి సతతంబును భవద భీష్ట నందా యకమై నుతికెక్కు" నని తత్ప్రయత్నము నగ్గించుట నాల్గు పద్యములందున్నది. తరువాత మేల్కాంచి భగవ న్నుతి యొనర్చి కాల్యంబులు దీర్చికొని సభా ప్రవేశ మొనర్చి స్వప్న వృత్తాంతమును సభాసదులకు వినిపించుట తత్సభా విశేషాదులొక దీర్ఘ వచనమున నతి ప్రౌఢముగా వర్ణింపబడియున్నవి. అటు తరువాత కవివంశావతార వర్ణన మున్నది. ఈ వంశ వర్ణనమున్నది. ఈ వంశ వర్ణనము (52 పద్యములందు) సభాసదుల నోట జరిగినది. విస్తర భీతిచే నీ పద్యములన్నింటిని ఉదహరింపక కొన్నింటిని మాత్రము పేర్కొందును.

ఈ పద్యముల వలన తెలియబడు కవివంశావళి ఈ తీరుగా నున్నది.

(త్రిప్పి చూడుడు)


సాయపధరిత్రీకాంతుడు
గంగనృపాలుడు
మల్లవిభుడు
మాదభూభుజుడు
ముగ్గురు భార్యలు
1. గోవిందాంబ
2. చెన్నమాంబ
3. అక్కాంబ
(ఈమె కూతురు వెంకటాంబ పెమ్మసాని పెదతిమ్మశౌరి భార్య)
1. వెంకటపతి
(భార్య పద్మాంబ)
2. వెంకటకృష్ణ
భార్య నాగమాంబ
3. వెంకటగిరి
భార్య శీనమాంబ
4. కోనేటి
భార్య నాగమాంబ
5. రంగనాథ
కొండలయ్య
మల్లప
(భార్య
రంగమాంబ)
వెంగాంబ
(పెమ్మసానిచిన
యక్కష్మపతికి భార్య)
గోవిందాంబ
(పెమ్మసాని పెదతిమ్మశౌరికి
రెండవ భార్య)
తిరుమలనాథ
కేశవమూర్తి
కృష్ణక్షితిపతి
వెంకటాద్రినాయకుడు
(కృతికర్త)
వెంకటకృష్ణ
పెమ్మసాని చినతిమ్మశౌరి
చినవెంకటాంబ

గూర్చియే ముచ్చటింతును. ఐనను కృతికర్తతో పాటు కృతి భర్తను గూర్చి కూడ కొంత చెప్పవలయును గనుక నా మహాకవి తన కృతిస్వామిని గూర్చి కావ్య ప్రారంభమున చెప్పిన పద్యమునిట ఉట్టంకింతును.

''శ్రీ రామాంగరుచుల్ పయిన్నిజ భుజాశ్లేషోన్నతిం బర్వ లీ
లారూఢింజిద త్ప్రపంచ రచనా యత్నోరరీకృన్నిరీ
హాజ్యోత్స్న పవాస్త నూత్న వనక స్నానంబుగా కౌతుక
శ్రీ రాజిల్లుచు నుండు వెంకట విభున్ సేవింతు నశ్రాంత
మున్''.

ఈ విధముగా నెసిబడి పద్యములందు వెంకటస్వామి లక్ష్మీదేవి, పంచాయుధములు, ఆదిశేషువు, గరుడుడు, విశ్వక్సేనుడు, ఆంబికేయుడు, పన్నిద్దరాళ్వారాదుల స్తుతి యున్నది. అటు తరువాత భాగమునుదహరింతును.

''ఇట్లు ఇష్టదేవతా నమస్కృతియును, నిత్యసూరుల స్తుతియు గావించి సముచిత శ్రీ రంగధామ కటాక్ష వీక్షా సమాసదితో భయ విభూతి నాయకత్వాభిరామ రామానుజా చార్య చర్యానుబంధంబు బంధుర రసమాధురీ ధురావధీరిత సుధాగంధంబు నగు నాకృతి ప్రబంధంబు రచియింపం బూని యున్న సమయంబున నొక్కనాడు మదీయ స్వప్నంబున.


సీ॥ పండు చందురునేలు నెమ్మోము జిగివాడు
నవరత్నమకుట గౌరవమువాడు
విరిదమ్ముల హసించు వెడద కన్నులవాడు
మొసలిబాగులపోగు లెసగువాడు
తళుకు చుట్టలుకు చిందముల కేల్గవవాడు
సిరిచెల్వు మీరు పేరురమువాడు
హరినీలములగేరు తిరుమేని రహివాడు
జాళువా జిలుగు పచ్చడము వాడు

గీ॥ శుభవిభాదీప్య మానకౌస్తుభమువాడు
మంజుమంజీర పాదపద్మములవాడు
వెంకటగిరీంద్రమున నుండు వేల్పురేడు
పలికె తన సేవ కృపజేసి లలితఫణితి''—

శ్రీ కృష్ణదేవరాయలకు శ్రీ కాకుళాంధ్ర దేవునట్లు వెంకటరమణుడీ కవికి స్వప్న సాక్షాత్కార మొసర్చి ''అతులితగతి నీ తత్కృతి సతతంబును భవదభీష్ట సంధాయకమై నుతికెక్కు'' నని తత్ప్రయత్నము నగ్గించుట నాల్గు పద్యములందున్నది. తరువాత మేల్కాంచి భగవన్నుతి యొనర్చి కాలకృత్యంబులు దీర్చికొని సభా ప్రవేశ మొనర్చి స్వప్న వృత్తాంతమును సభాసదులకు వినిపించుట తత్సభా విశేషాదులొక దీర్ఘ వచనమున నతి ప్రౌఢముగా వర్ణింపబడియున్నవి. అటు తరువాత కవివంశావతార వర్ణనమున్నది. ఈ వంశ [illegible]యున్నది. ఈ వంశ వర్ణనము (52 పద్యములందు) సభాసదుల నోట జరిగినది. విస్తరభీతిచే నీ పద్యములన్నింటిని ఉదహరింపక కొన్నింటిని మాత్రము పేర్కొందును.

ఈ పద్యముల వలన తెలియబడు కవివంశావళి ఈ తీరుగా నున్నది.

(త్రిప్పి చూడుడు)



సాయపధరిత్రీకాంతుడు
గంగనృపాలుడు
మల్లవిభుడు
మాదభూభుజుడు
ముగ్గురు భార్యలు
1. గోవిందాంబ
2. చెన్నమాంబ
3. అక్కాంబ
(ఈమె కూతురు వెంకటాంబ పెమ్మసాని పెదతిమ్మశౌరి భార్య)
1. వెంకటపతి
(భార్య పద్మాంబ)
2. వెంకటకృష్ణ
భార్య నాగమాంబ
3. వెంకటగిరి
భార్య శీనమాంబ
4. కోనేటి
భార్య నాగమాంబ
5. రంగనాథ
కొండలయ్య
మల్లప
(భార్య (పెమ్మసానిచిన
రంగమాంబ)
వెంగాంబ
గోవిందాంబ
తిరుమలనాథ
కేశవమూర్తి
కృష్ణక్షితిపతి
వెంకటాద్రినాయకుడు
(కృతికర్త)
వెంకటకృష్ణ
(పెమ్మసాని పెదతిమ్మశౌరికి
రెండవ భార్య)
యక్కల్మపతికి భార్య)
పెమ్మసాని చినతిమ్మశౌరి
చినవెంకటాంబ

మూల పురుషుడగు సాయప ధరిత్రీకాంతుని గూర్చిన పద్యమిట్లున్నది.

"ఆ వంశంబున నుద్భవించి వెలసెన్ హారిప్రతాపాబ్జమి
త్రా విఖ్యాత విఘాత శాత్ర వజయుండబ్జారి తారాబ్జమై
శ్రీ విభ్రాజితకీర్తి సాయప ధరిత్రీ కాంతుడాశాంతసీ
మావిక్రాంత గుణాభిరాముడు బసన్నాదాల గోత్రాఢ్యుడై"

ఈ సాయప ధరిత్రీ కాంతునకు గంగనృపాలుడు జనించెను. గంగనృపాలునకు మల్ల విభుడు మాచనృపాలుడును కుమారులు. పెద్దవాడైన మల్లభూవల్లభుని సంతాన మీ తీరుగా నున్నది.

సీ॥ ఆ మల్లవిభుని భవ్యాత్మ గోవిందాంబ
శ్రీ దేవి ప్రతి వచ్చు చెన్నమాంబ
అనసూయ కెనయైన అక్కాంబను వరించి
అలచెన్నమాంబ యందార్య వినుత
మతి ధన్య వెంకటాంబను గాంచె మరి యక్క
మాంబ యందు బహు విఖ్యాతయశుల
వెంకటపతి ధరా విభుని వెంకట కృష్ణ
రంగనాథు వెంకటగిరి నృపాలు

గీ॥ కోనేటి ప్రభు రంగభూజాని గనియె
వీరలెవురు వెలసిరి వైరి వీర
గర్వ నిర్వాపణ క్రియా గౌరవమున
దనుజు భేదను పంచాయుధముల కరణి.

'పై ఎత్తు గతి ప్రథమ పాదమున 'కోనెటి' (మని మార్చిన గణభంగ ముండదు) ఈ పద్యము వలన మల్ల భూపతికి గోవిందాంబ, చెన్నమాంబ, అక్కాంబలు ముగ్గురు భార్యలని తెలియుచున్నది. ప్రథమ కళత్రము వలన సంతానము కలుగునట్లున్నది. ద్వితీయ కళత్రము వలన కలిగినది. వెంకటాంబయను కూతురు. తృతీయ కళత్రము వలన, వెంకటపతి, వెంకటకృష్ణ, వెంకటగిరి, కోనేటి ప్రభువు, రంగభూజాని యను నేవురు కుమారులు గలిగిరి. (ద్వితీయ కళత్ర సంతానమైన వెంకటాంబ పెమ్మసాని పెర తిమ్మశౌరికి పట్టపురాణి యైనట్లు చెప్పబడినది.) ఈ యేవురిలో పెద్దవాడైన వెంకటపతికి పద్మాంబయను భార్య వలన కొండలయ్య మల్లపు లిరువురు కుమారులును వెంగాంబ, గోవిందమాంబ యను నిరువురు కూతుంద్రును కలిగిరి. (వెంగాంబ పెమ్మసాని చినయక్క క్ష్మాతలా ధీశునకు పట్టపురాణియై చిన తిమ్మశౌరిని చినవెంకటాంబను గన్నది. గోవిందాంబ పెమ్మసాని పెదతిమ్మశౌరికి రెండవ పట్టపు రాణియైనది.) పై ముగ్గురిలో రెండవవాడైన మల్లపునకు రంగమాంబ యందు వెంకట కృష్ణుడు జన్మించెను. కొండయ వంశపు శాఖ క్రమమునందలి సోదర పంచకమున జ్యేష్ఠుడైన వెంకటపతికోన ఇంతవరకే నాగినోబు నది.

సోదర పంచకమున రెండవ వాడైన వెంకటకృష్ణునకు నాగాంబ యను భార్య వలన విభులనాథకేశవమూర్తు లను యిరువురు కుమారులు గలిగిరి.

మూడవవాడైన వేంకటగిరి యొసగ్గిన సత్కార్యములిట్లు వర్ణింపబడినవి.

"ఘన విఖ్యాతి దొసంగ రంగమున రంగస్వామికిన్ ధర్మాత్ము నరేంద్రాగ్రణి వోలె వెంకటగిరి క్ష్మా భర్త సద్భక్తి నింపున గట్టించె. గిశాల దేవ నిలయంబునన్ గండికోట స్థలంబున శ్రీ మాధవకృష్ణమూర్తికి నమత్పుణ్యాత్మ హృద్వర్తికిన్

ఈ వెంకటగిరి సప్త సంతానశాలియట. ఈతని భార్య శీనమాంబ.

నాలుగవవాడైన కోనేటి ప్రభువునకు నాగమాంబయను భార్యవలన కృష్ణ క్షితిపతి జన్మించెను.

సోదర పంచకమున కనిష్ఠుడైన రంగనాథుని వర్ణించెడు పద్యములందు కొంత గ్రంథపాతము జరిగినది. ఒక సీసము పూర్తిగా నున్నది. రెండవ దానిలో రెండున్నర పెద్ద పాదములు మాత్రము కలవు. వ్రాయసకాడీ పట్టున కొంత స్థలమును ఊరక విడిచినాడు. ఈ గ్రంథపాతము జరిగిన చోటున రంగనాథుని భార్య పేరొక్కటబడి యుండును. మరియింకేమైన విశేషములుండి యుండును. వేరొక ప్రతిలభించిననే కాని ఈ లోటు తీరదు. ఈ రంగనాథుని కుమారుడే మన కృతికర్తయగు వెంకటాద్రి నాయకుడు.

వెంకటాద్రి నాయకుని గూర్చిన పండ్రెండు పద్యములు శబ్దార్థాలంకారములతో రామరాజ భరాషణుని దలపించునవి కలవు. వానిలో మొదటి పద్యమిట్లున్నది.

సీ॥ కీర్తిచే శౌర్య విస్ఫూర్తిని వెలయును
గజవైరి గజవైరి గాకుపరచి
ఈవిచేనినదంపు తీవిచే నినరాశి
ఘనరీతి ఘనరీతి నొనరగెలిచి
బలిమిచే హరిభక్తి కలిమిచే మురవైరి
హరిరాజు హరిరాజున వహించి
దురముచే కోదండ భరము చేవాలి భి
న్నరమూర్తి నరమూర్తి గిరుదుసేసి
గీ॥ ప్రకట సద్గుణముల జత నొకట నొకట
మిగిలి సకలోపమానముల్ మించనెగడి
నతులనుతులొందు నీకు భూపతులు దీటె
రఘణోపేంద్ర వేంకటక్షితి పతీంద్ర''—

మరికొన్ని సీసపద్యముల ప్రథమ పాదము మాత్రము ట్టంకింతును.

''సీ॥ తెరగంటి కలికి వాతెరగంటి యమృతంపు తెరగంట
మది సేదదేరు నొకడు''

''సీ॥ కలగక నీవీయ కలశ పాథోరాశి తులయెక్తికి కొంత
దొరయుగాక''

''సీ॥ కలధౌత శైలశృంగద్యుతుల్ నిరసించి శ్రీ సహో
దరమణి చెలువు మించి''

''సీ॥ అసమవిస్ఫురణ చెల్వగు తామరల విందు క్రింద
సేయు ప్రతాపకీర్తిరుచుల''

''సీ॥ భయభక్తులను జనప్రకరమెప్పుడు గొల్వశేష భూ
భృద్వరస్థితి దనర్చి''

''సీ॥ పిదరాధిప మౌహితబంధు జన సుధీ కవిరాజ రాజకి
కల్పశాఖి''

''సీ॥ జాగిరటీకాంతియే కత కౌటిల్యపతి జీవనము భంగ
పరుప జొచ్చె''—

ఇట్టివే ఇంకను రెండు మూడు సీసపద్యములున్నవి.

నన్నయాదులవలె ఈ కవి తనకు రచనమున దోడ్పడిన వాని కృతజ్ఞతతో నిట్లు స్మరించియున్నాడు.

''క॥ అసమాన కవిత్వ కళా
రసికుడు స్వర్వార్థ సిద్ధి రఘుపతిధీరుం
డుసహాయుండట సత్కృతు
లసదృశమతి నీవొనర్పుటరుదే తెలియన్''—

''గీ॥ సమరక జ్ఞానవిలసిత స్వాంతభాగ
భాగవతగణ్య వేంకట ప్రభువరేణ్య
కృతి వినిర్మించి హరికి నంకిత మొనర్పు
మొనర ఘటియించు నీకు దభ్యుదయమనిరి''

(ఈ పంచాశత్తారమాదిగా నింతవరకున్న పద్యములన్నియు సభాసదుల నోట బలికించి యౌచితిని పాటించినాడు)

''అనవిని ప్రహృష్టాంతరంగుడై'' వెంకటస్వామి నెన్ని షష్ఠ్యంతములు రచించినాడు. అటు తరువాత కథా ప్రారంభమైనది.

సకల జనసంజీవన కావ్యముపలన దెలియనగు సాయపనేనివారి చరిత్రమిది. కృతికర్తయైన వెంకటాద్రి నాయకుని మేనత్తయగు వెంకటాంబయును, పెదనాయనగారి కూతురు గోవిందాంబయును గండికోట పెమ్మసాని పెర తిమ్మిశౌరికి ప్రథమ ద్వితీయ కళత్రములైనారు కావున నీకవి పదునేడవ శతాబ్దమువాడై యుండును. కీ. శే. గూడవల్లి రామబ్రహ్మంగారు ప్రకటించిన ''మాపాటి సీమకథ'' లోని వంశ క్రమముతో నీ గ్రంథమందలి వంశ క్రమము సరిపోవుటలేదు. అప్ప కవి తన షష్ఠ్యంతములందొక సాయప వెంకటపతిని పేర్కొని యున్నాడు. ఆ పద్యమిది.

క॥ సాయప వెంకటపతి భూ
నాయకదత్తాగ్రహార నగర ప్రాగ్దే
శాయత దేవాలయమున
బాయకవసియించు గోప భామా పతికిన్''—

అప్పకవి పేర్కొన్న ఈ సాయప వెంకటపతి మన కృతికర్త వెంకటాద్రి నాయునకు పెదతండ్రియై యుండునని యూహించుచున్నాను.

మూల పురుషుడగు సాయప ధరిత్రీకాంతుని గూర్చిన పద్యమిట్లున్నది.

"ఆ వంశంబున నుద్భవించి వెలసెన్ హారిప్రతాపాజ్ఞమి
త్రా విర్భావ విభాత శాత్ర వజయుండబ్జారి తారాబ్జమై
శ్రీ విభ్రాజితకీర్తి సాయప ధరిత్రీ కాంతుడాశాంతసీ
మావిశ్రాంత గుణాభిరాముడు లసన్మాదాల గోత్రాఢ్యుడై"

ఈ సాయప ధరిత్రీ కాంతునకు గంగ నృపాలుడు జనించెను. గంగనృపాలునకు మల్ల విభుడు మాధవభూభుజుడు కుమారులు. పెద్దవాడైన మల్లభూ వల్లభుని సంతాన మీ తీరుగా నున్నది.

సీ॥ ఆ మల్లవిభుని భవ్యాత్మ గోవిందాంబ
శ్రీ దేవి ప్రతి వచ్చు చెన్నమాంబ
అనసూయ కెనయైన అక్కాంబయను పిరించి
అలచెన్నమాంబ యందార్య వినుత
మతి ధుర్య వెంకటాంబను గాంచె మరి యక్క
మాంబ యందు అఘు విఖ్యాతయశుల
వెంకటపతి ధరా విభుని వెంకట కృష్ణ
నరనాథు వెంకటగిరి నృపాలు

గీ॥ కోనేటి ప్రభు రంగభూజాని గనియె
వీరలేవురు వెలసిరి వైరి వీర
గర్వ నిర్వాపణ క్రియా గౌరవమున
దనుజు భేదను పంచాయుధముల కరణి.

'పై ఎత్తు గతి ప్రథమ పాదమున 'కోనేటి' (మని మార్చిన గణభంగ ముండదు.) ఈ పద్యము వలన మల్ల భూపతికి గోవిందాంబ, చెన్నమాంబ, అక్కాంబలు ముప్వురు భార్యలని తెలియుచున్నది. ప్రథమ కళత్రము వలన సంతానము కలుగునట్లున్నది. ద్వితీయ కళత్రము వలన కలిగినది. వెంకటాంబయను కూతురు. తృతీయ కళత్రము వలన, వెంకటపతి, వెంకటకృష్ణ, వెంకటగిరి, కోనేటి ప్రభువు, రంగభూజాని యను నేవురు కుమారులు గలిగిరి. (ద్వితీయ కళత్ర సంతానమైన వెంకటాంబ పెమ్మసాని పెద తిమ్మశౌరికి పట్టపురాణి యైనట్లు చెప్పబడినది.) ఈ యేవురిలో పెద్దవారైన వెంకటపతికి పద్మాంబయను భార్య వలన కొండలయ్య మల్లపు లిరువురు కుమారులును వెంగాంబ, గోవిందమాంబ యను నిరువురు కూతుండ్రును కలిగిరి. (వెంగాంబ పెమ్మసాని చినయక్క క్ష్మాతలాధీశునకు పట్టపురాణియై చిన తిమ్మశౌరిని చినవెంకటాంబను గన్నది. గోవిందాంబ పెమ్మసాని పెదతిమ్మశౌరికి రెండవ పట్టపు రాణియైనది.) పై యిరువురిలో రెండవవాడైన మల్లపునకు రంగమాంబ యందు వెంకట కృష్ణుడు జన్మించెను. సాయప వంశపు రాజ్గవ తరమునందలి సోదర పంచకమున నగ్రజుడైన వెంకటపతికోన ఇంతటితో నాగిపోయినది.

సోదర పంచకమున రెండవ వాడైన వెంకటకృష్ణునకు నాగమాంబ యను భార్య వలన తిరుమలనాథకేశవమూర్తులను నిరువురు కుమారులు గలిగిరి.

మూడవవాడైన వెంకటగిరి యొసర్చిన సత్కార్యములిట్లు వర్ణింపబడినవి.

"ఘన విఖ్యాతి పొసంగ రంగమున రంగస్వామికిన్ ధర్మాత్మ నరేంద్రాగ్రణి వోలె వెంకటగిరి క్ష్మా భర్త సద్భక్తి పెంపున గట్టించె విశాల దేవ నిలయంబునన్ గండికోట స్థలంబున శ్రీ మాధవకృష్ణమూర్తికి నమత్పుణ్యాత్మ హృద్వర్తికిన్"

ఈ వెంకటగిరి సప్త సంతానశాలియట. ఈతని భార్య శీనమాంబ,

నాలుగవవాడైన కోనేటి ప్రభువునకు నాగమాంబయను భార్యవలన కృష్ణ క్షితిపతి జన్మించెను.

సోదర పంచకమున కనిష్ఠుడైన రంగనాథుని వర్ణించెడు పద్యములందు కొంత గ్రంథపాతము జరిగినది. ఒక సీసము పూర్తిగా నున్నది. రెండవ దానిలో రెండున్నర పెద్ద పాదములు మాత్రము కలవు. వ్రాయసకాడీ పట్టున కొంత స్థలమును ఊరక విడిచినాడు. ఈ గ్రంథపాతము జరిగిన చోటున రంగనాథుని భార్య పేర్కొనబడి యుండును, మరియింకేమైన విశేషములుండి యుండును. వేరొక ప్రతిలభించిననే కాని ఈ లోటు తీరదు. ఈ రంగనాథుని కుమారుడే మన కృతికర్తయగు వెంకటాద్రి నాయకుడు.

వెంకటాద్రి నాయకుని గూర్చిన పండ్రెండు పద్యములు శబ్దార్థాలంకారములతో రామరాజ భూషణుని దలపించునవి కలవు. వానిలో మొదటి పద్యమిట్లున్నది.

సీ॥ కీర్తిచే శౌర్య విస్ఫూర్తిని వెలయును
గజవైరి గజవైరి గారుపరచి
ఈవిచే వినదంపు తీవిచే వినరాశి
ఘనరీతి ఘనరీతి నొనరగెలిచి
బలిమిచే హరిభక్తి కలిమిచే మురవైరి
హరిరాజు హరిరాజున పహసించి
దురముచే కోదండ భరము చేవాలి భి
న్నరిమూర్తి నరిమూర్తి గిరుదుసేసి
గీ॥ ప్రకట సద్గుణముల జత నొకట నొకట
మిగిలి సకలోపమానముల్ మించనెగడి
నతులనుతులొందు నీకు భూపతులు దీటె
రక్షణోపేంద్ర వేంకటక్షితి పతీంద్ర''—

మరికొన్ని సీసపద్యముల ప్రథమ పాదము మాత్రము ట్టంకింతును.

''సీ॥ తెరగంటి కలికి వాతెరగంటి యమృతంపు తెరగంట
మది సేదదేరు నొకడు''

''సీ॥ కలగక నీవీయ కలశ పాథోరాశి తులయెకీర్తికి కొంత
దొరయుగాక''

''సీ॥ కలధౌత శైలశృంగద్యుతుల్ నిరసించి శ్రీ సహో
దరమణి చెలువు మించి''

''సీ॥ అసమవిస్ఫురణ చెల్వగు తామరల విందు క్రిందు
సేయు ప్రతాపకీర్తిరుచుల''

''సీ॥ భయభక్తులను జనప్రకరమెప్పుడు గొల్వశేష భూ
భృద్వరస్థితి దనర్చి''

''సీ॥ ఏడరాధిప మౌహితబంధు జన సుధీ కవిరాజ రాజకి
కల్పశాఖి''

''సీ॥ బాగిరథీకాంతియే కత కౌటిల్యపతి జీవనము భంగ
వరువ జొచ్చె''—

ఇట్టివే ఇంకను రెండు మూడు సీసపద్యములున్నవి.

నన్నయాదులవలె ఈ కవి తనకు రచనమున దోడ్పడిన వాని కృతజ్ఞతతో నిట్లు స్మరించియున్నాడు.

''క॥ అసమాన కవిత్వ కళా
రసికుడు స్వర్వార్థ సిద్ధి రఘుపతిధీరుం
డునహాయుండట సత్కృతు
లసదృశమతి నీవొనర్చుటరుదే తెలియన్''—

''గీ॥ సమరక జ్ఞానవిలసిత స్వాంతభాగ
భాగవతగణ్య వేంకట ప్రభురేణ్య
కృతి వినిర్మించి హరికి నంకితి మొనర్చు
మొనరి ఘటియించు నీకు దభ్యుదయమనిరి''

(ఈ ఎంకాంతారమాదిగా నింతవరకున్న పద్యముల న్నియు సభాసదుల నోట బలికించి యౌచితిని పాటించి నాడు)

''అనవిని ప్రహృష్టాంతరంగ''డై వెంకటస్వామి నెన్ని షష్ఠ్యంతములు రచించినాడు. అటు తరువాతి కథా ప్రారంభమైనది.

సకల జనసంజీవన కావ్యములవలన తెలియనగు సాయ పనేనివారి చరిత్రమిది. కృతికర్తయైన వెంకటాద్రి నాయ కుని మేనత్తయగు వెంకటాంబయును, పెదనాయనగారి కూతురు గోవిందాంబయును గండికోట పెమ్మసాని పెర తిమ్మిశౌరికి ప్రథమ ద్వితీయ కళత్రములైనారు కావున నీకవి పదునేడవ శతాబ్దమువాడైయుండును. కీ. శే. గూడ వల్లి రామబ్రహ్మంగారు ప్రకటించిన ''మాపాటి సీమకథ'' లోని వంశ క్రమముతో నీ గ్రంథమందలి వంశ క్రమము సరిపోవుటలేదు. అప్పకవి తన షష్ఠ్యంతములందొక సాయపు వెంకటపతిని పేర్కొని యున్నాడు. ఆ పద్యమిది.

క॥ సాయప వెంకటపతి భూ
నాయకదత్తా గ్రహార నగర ప్రాగ్దే
శాయత దేవాలయమున
బాయకవసియించు గోప భామా పతికిన్''-

అప్పకవి పేర్కొన్న ఈ సాయప వెంకటపతి మన కృతికర్త వెంకటాద్రి నాయకుని పెదతండ్రియై యుండు నని యూహించుచున్నాను.

వెంకటాద్రి నాయకుని గూర్చియే కాబోలు కీ.శే. త్రిపురనేని రామస్వామి చౌదరిగారు తమ సూత పురాణమున నిట్లు స్మరించినారు.

"మరచితి దొల్లి పూర్వకవి మాన్యుల వెంచును మత్కురీమదౌ బిరుదు మగండు సాయసము వెంకటనాథ కవీంద్ర చంద్రు సంస్మరణ మొనర్పనైతిని ప్రమాద వశంబున గావనిప్పుడా కొరతను దీర్చి కొంటినిదిగో కుసుమాంజలి యొత్తి వానికిన్"-

త్రిపురనేని వారు వెంకటనాథుడనినారు. ఈ వెంకటనాథుడు వెంకటాద్రి నాయకున కంటె భిన్నుడా! ఒకరేయైనచో త్రిపురనేని వారీ పూర్వ మహాకవి పేరు మాత్రమే తెలిసియుండిరో లేక తత్కృతియగు సకల జన సంజీవనమును గూడ ఎరిగియుండిరో నాకు తెలియదు.

ఏడు కొండల వెంకటరమణునకు మున్నూరేండ్లుగా ముడుపు గట్టబడి యున్న ఈ రాజకవి భక్తుని హృదయ పరీమళములు సకలాంధ్రమున గుబాళించుటెన్నడో కదా! భక్త జనమందారుడో లేదా తద్భక్తులో దీనికై నడుము కట్టుదురుగాక!

వ్యవహారం శుద్ధంగా ఉండాలి. స్వార్థంలోగాని, భయంలోగాని ఒకరు చేసేది సేవ అనబడ జాలదు. భగవదార్పణముగా చేసే చోట స్వార్థం ఉండనే ఉండ జాలదు.

—గాంధీజీ.

* * *

పరోపకారమంటే పొరుగువారి సేవ. ఈశ్వరభక్తి అంటే కూడ అదే. జపమాల త్రిప్పటం, తిలకధారణం భక్తి కాదు. తిలకం ధరించి మనం చాకులతో మనుష్యులను పొడుస్తూ తిరుగుతుంటే అది మోసం క్రిందికి వస్తుంది.

—గాంధీజీ.

శారిక

— దాశరథి

నా గృహాంగణమున మల్లె తీగయందు
నొక్క గోరువంక నివసించుచుండు-దాని
కేను నాకదిగా విడరాని బంధ
మేరు పడిపోయె, నెరుగను కారణమ్ము.

అది జబ్బు పడినదొక నాఁ
డెదకుతకుత లాడిపోయె; నెటు పోవన్‌తో
చదు, నోరులేని శారిక
సొద గుందును, వెజ్జునెచట శోధించ వలెన్?

ఒక్క ఉదయాన "పక్షులో హో" యటంచు
ముదిసలి యొకండు పంజరాల్ మోసికొనుచు
వచ్చెనిటు కీర శారికా వశుల తోడ
శ్యేన పారావతాది పక్షితతి తోడ

అతని చికిత్సకు శారిక
అతి వేగమ రోగముక్తి నందెను, దానన్
హితుఁడయ్యె పిచ్చుకల వా
డతిథిగ నాయింట నుండెనైదారు దినాల్

ఆ పిదప గూడ తరుచుగా నతడు వచ్చు:—
పక్షులను గూర్చి, వాని ప్రవర్తనమ్ము,
నర్తనమ్ము, ప్రేమంపు వ్యావర్తనమ్ము
గూర్చి యెన్నెన్నొ గాధలకూర్చి చెప్పు

"క్రౌన్ననలు, వెన్నెలలు, చిన్ని వన్నెలాడు,
లెన్నికైన పక్షులు మన యెదలలోన
వలపు కలిగించ లేనిచో వాని బ్రతుకె
నిష్ఫలంబ"ని అతడు వర్ణించుచుండు

అచ్చరువు పడ నొక సందె నతడు వచ్చి
"పంజరమ్ములతో గూడ పక్షులెల్ల
చవకగా నమ్మెదను, కొనిసాయపడుడు,
వెడలి పోయెద" ననియె నావేదనమున

"దొంగ సొమ్ము తెచ్చితో యేమొ, చవకగా
అమ్మ జూపినాడ" వంటి నేను
నవ్వులాటకు—అతడు నవ్వెను నామాట
కిట్టులనెను దైన్యముట్టి పడగ

"కాలము మారె-ఖేచరనికాయముపై అనురక్తి పంచ ఇం
గాళము కా దొడంగె మన నాగరక ప్రజకెల్ల; ఇంక కి
ళ్లీల దుకాణమో, అదియు లేదనినన్ చవకైన చిన్ని బీ
డీల దుకాణమో తెరచుటే గతి, పక్షుల నింక పెంతునే!

పౌర హృదయాలలో నుండి పక్షిగణము
లెగసి పోయెను; బ్రతుకుట యెట్లు నేను?
పక్షులే లేకయున్న నా కుక్షి నిండు
డెట్టులో చెప్పుడీ! కడముట్టె నాశ॥

ఆతని మాటలంతరమునందు దవాగ్నులు రేపె, బాష్పధా
రా తరళమ్ములైన కనులన్ సొదతో గొరువంక చూచె; ని
శ్చేతనతన్ నిరుత్తరత, చిన్ని మొగమ్మును వేసికొంటి; ఆ
తాత ఎటో గమించెను నితాంత వనాంత దిశాంత సీమకున్

[వంగ మూృతక: మణీంద్రరాయ్]

దేశమూ, మనుషులూ, కవితా!

— శ్రీ వాత్సవ

కవిత జీవితముపైన వ్యాఖ్యానించేది. సమకాలీన సమస్యల పరిశీలనతో పతుగ్సదృష్టినిచ్చేది కవితావ్యాసంగము అది ఆధునికాంధ్ర కవితారీతులలో ఏ విధముగా ప్రతిఫలించినదీ చూడదలచినవారికి ఒక శతాబ్ది వెనుకకు తీసికొనిపోయి అక్కడ నుండి ప్రారంభించడం కొందరి విమర్శకులకు వరిపాటి అయినది. నవీన కవిత్వము ప్రారంభమైనది యీ 20వ శతాబ్దిలోనే దేనిపైన ఆంగ్ల విద్యా ప్రభావము, పాశ్చాత్య కవితా రీతులు హెచ్చుగా పని చేసినవి. 1900—1960 వరకు తెనుగు కవిత్వము షష్ఠిపూర్తి చేసి కొంటున్న కాలములో ఎన్నో కొత్త తెన్నులు పోయి కొంగ్రొత్త ముకడలు వెద జల్లింది. ఈ అరువది సంవత్సరాల కాలములోను తెనుగు కవిత్వము పూర్వ సంప్రదాయములను విడువకుండా పాశ్చాత్య కవిత్వములో వచ్చిన అన్ని విధాల ప్రయోగాలను అవగాహన చేసికొని ఆకళించుకొని, తన పరిసరాలకు అన్వయించుకొని తన సాహిత్య క్షేత్రమునకు అనువుగామలనుకొన్నది. ఈ ప్రయోగములు ప్రాచీన సంప్రదాయమునకు చెందిన మహాకావ్యములోవచ్చి నన్ని ఆధునిక సంప్రదాయానికి చెందిన ఖండ కావ్యాలూ వచ్చినవి. చందోరీతులులతో నలిగిన సంప్రదాయబద్ధమైన పద్యరచనలూ వచ్చినవి. ముక్త ఛందస్సుతో స్వేచ్ఛగా రచించిన వచన గీతికలూ వచ్చినవి. తెనుగు కవితలో యీ తరంవారు చేసిన ప్రయోగాలు ఇది వరకు ఏ కాలంలోనూ ఎవ్వరూ చేయలేదు. మన యిరుగుపొరుగు భాషలలో కూడ, బెంగాలీ, మరాటీ భాషలకుతప్ప. యూరుపియన్ కవితారీతులను స్వంతం చేసికొని దిద్ది తీర్చిన పద్ధతి తెనుగు కవితలో వచ్చినంత మరియే భాషా కవితలోనూ లేదు.

ఈ అరవై సంవత్సరాల కాలాన్ని నాలుగు ఘట్టాలుగా విభజిస్తే యీ నాలుగు దశలలోనూ తెనుగు కవిత క్రొత్త తెన్నులు పోయిన విధాలను కొన్ని సంకేతాలతో నిర్వచించ వచ్చును. ఆ విభజన ప్రకారము తొలిఘట్టము "ప్రబోధ దశ"యన వచ్చును. ఇది 1900—1915 వరకు తొలిప్రపంచ సంగ్రామం వరకు ఉన్న స్థితి. దేశంలో "వందేమాతరమ్" ఉద్యమములో జాతీయ ప్రబోధం వచ్చింది, వందేమాతరమ్. మందే రాజ్యంతంటే నినాదాలు వచ్చాయి. దేశాభిమానం ప్రజలలో రేకెత్తి కవులు ప్రబోధ గీతాలు పాడారు. అట్టి వైతాళికాలలో గురజాడవారివే మనం ముందుగా చెప్పుకొంటాము. మానవతా వాదాన్ని ప్రతిపాదించి "దేశభక్తి" గీతంగానం చేశాడు ఇది తెలుగువారికే కాక సమస్త మానవ సమాజానికీ జాతీయ గీతం కాగలది.

దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్   అనిచెప్పి
దేశాభిమానం నాకు కలదని
వట్టి గొప్పలు చెప్పుకోకోయ్
పూని యేదైనాను ఒకమేల్

కూర్చి జనులకు చూపవోయి అని ప్రబోధించాడు— గురజాడ ''దేశమును ప్రేమించుమన్నా, మంచియన్నది పెంచుమన్నా, సొంతలాభము కొంతమానుక పొరుగు వానికి తోడుపీడవోయి'' అని దేశీయతను, జాతీయతను, విశ్వ మానవతను ప్రబోధించు భావములు క్రొత్తవే. ఈ దేశాభిమానముతోనే ఆంధ్రాభిమానము వెల్లివిరిసినది. రాయప్రోలు సుబ్బారావు, విశ్వనాథ సత్యనారాయణ వంటి వారు ''ఆంధ్ర ప్రశస్తి" నుగ్గడిస్తు వైతాళిక గానం చేశారు.

"చావలేదు, చావలేదు ఆంధ్రుల మహోజ్వల చరిత్ర, హృదయముల చీల్చి చదువుడో సదయులార" అని మనో వీధికి తొల్లింటి పురావైభవమును జ్ఞప్తి కెలయించినారు. అది దేశభక్తినీ ఆంధ్రాభిమానమునూ ప్రబోధించు కాలము.

రెండవ దశ—''ప్రణయదశ''—1915-1930 వరకు యుద్ధానంతరము ప్రపంచంలో ఒక నిరాశ, ఒక నిస్పృహ ఆదరించినవి ''కవిత వెఱ్ఱి తలలు వేసింది. మనదేశంలో పాశ్చాత్య విజ్ఞానము పూర్తిగా వికసించింది. విదేశాలలో రొమాంటిక్ కవిత్వమని పేరొందిన ప్రణయ కావ్యరథ్య ప్రత్యక్షంగా మన కవులకు అనుభవంలోనికి వచ్చినది. వారి అభినవ కవితపుతోడు మన యుపనిషత్తులు, వైష్ణవ పదావళి పార్శీ సూఫీ తత్వాన్ని కీర్తించే రుబాయీలూ మన కవులపైన పని చేసినవి. ఒక నూతన భావపల్లరివెల్లి విరిసింది. ఒక అపూర్వ సౌరభ్యాన్ని వెదజల్లి పాశ్చాత్యలో కొన్ని భావ విభ్రాంతుల్ని చేసింది. ఆ భావ కవితాకోకిల భారత ప్రతినిధి అయిన రవీంద్రుని నవీనగీత వితానములో గొంతెత్తి పాడింది. అతడు మనకు ఆదర్శ కవి అయినాడు. అభినవ కవిత ఆంధ్ర నందనవనములో పల్లవించి నవీన కుసుమమంజరులతో నవ్వి పరిమళాలు వెదజల్లింది. ఈ నందనవనంలో విహరించిన గంధర్వ గాయకులు చాల మంది ఉన్నారు. వారందరు సహకార తరుచ్ఛాయల క్రింద, ప్రకృతిదేవి సౌందర్యాన్ని అరాధిస్తూ ప్రణయ గీతాలు పాడారు. వీరందరికీ స్త్రీ—ప్రబంధ నాయికగా కనిపించ లేదు. నఖం శిఖ పర్యంతము నగ్నమూర్తిని వర్ణించు సంప్రదాయములు పోయినవి. నాయికానాయకుల శయ్యాగృహములో ప్రవేశించి వారి సరస సల్లాపాలు వర్ణించు అసభ్య వర్ణనలంతరించినవి

స్త్రీని ప్రేయసిగా భావించి ఆమెను దూరం నుండియే ఆరాధించాడు కవి. "ఈ తృణ కంకణమ్ము ధరియింపుము" అని గడ్డిలో కంకణాలు కటాడు.

పాడుట కొచ్చనేని పడవల్ నడిపించెడి యేటిత్రోవలే
చూడగ పద్దు లేత మనసుల్‌తడిసేసెడి గట్ల మాటునన్
కూడిన మేనులాను కొన కొమ్మల కాకుల వోలె ఒక్కమా
టాడక కూరుచుంద మనపైన పొలమ్మల చెట్ల నీడలన్ ॥—రాయ ప్రోలు

అని ప్రేయసిని పిలిచి సంతృప్తి పొందాడు.

అయ్యయో! ఊర్వశీ విషాదార్ద్రమూర్తి
ఈ నిశీథాన నా హృదయాన నిండె!
పూర్ణిమా శుభ్రయామిని బొగ్గు వోలె
ఈ యెడదవోలె, కాలి పోయినది నేడు.
ప్రాణసఖి, నీ సుదూర తల్పమున సుప్తి
కటకటలు రావు, కలుగదు కలవరింత
వేగి పోదట, నీకయి వేలుపేయి
బ్రతుకు బ్రతుకెల్ల ఒక్క నేత్రముగ గాచి!
-కృష్ణ శాస్త్రి.

ఇదొక క్రొత్త రకపు ప్రణయ కవిత్వము. తాను ప్రేమించిన స్త్రీని సుదూరముగాచూచి ఆమె విరహోత్కంఠతోకాలిపోతూ సంతృప్తిగాంచేం అనుభవము. ఇదే ప్రకృతి ప్రణయము; రాధాకృష్ణుల ప్రేమ విధానము, మదిర, మానిని, మహా కావ్యము అందించు మహా నందములోని సూఫీ తత్వము. వీనిని రవీంద్రుడు తన గీతాంజలిలో ఒలుక బోసినాడు. అది అన్ని భాషలలోనూ ప్రతి ధ్వనించినది. తెలుగులో రాయప్రోలు, కృష్ణ శాస్త్రి, నేదుల, అబ్బూరి మున్నగు వారు యీ యభినవ కవితా మార్గములో అనేక ప్రయోగాలు చేశారు పాటలు కట్టి పరవశగానం చేసిన కవులు బసవ. రాజు అప్పారావు, నండూరి వేంకట సుబ్బారావు. నండూరి సుబ్బారావు యెంకి, నాయుదు బావలను సృష్టిచేసి వారియుక్త ప్రణయముతో నాజూకైన కవితా భావాలు కల్పన చేశారు.

యెటుతురంతా మేసి
యేరు నెమరేసింది
కలవరపు నాబతుకు
కలతని దురయ్యింది!
ఈరేయి నన్నొల్ల నేరవా రాజా
యెన్నెలల సొగ నంత యేటి పాలేనటరా!

అమాయకపు మాటలతో అందించిన యీ సానుభూతి నాటి సాహిత్యంలో గాలి దుమారం లేపినవి.

ఇలాంటి ప్రణయగీతాలతో పాటు దేశభక్తి గీతాలు పాడినవారుకూడ ఈ దశలో ఉన్నారు. ఈ పద్ధతిలో విశ్వనాథ. తుమ్మల. జాషువా. బసవరాజు మొదలైనవారు ప్రబోధకవిత వినిపించారు. ప్రకృతిబడిలో పెరిగిన ప్రణయారాధకులు స్వచ్ఛందగాథలనువ్రాసి. అందాన్ని ఆనందంగా ఆరాధించిన ప్రకృతి కవులు దువ్వూరిరామిరెడ్డి. కవికొండల వేంకటరావు అడవిబాపిరాజుగారులు వీరి పాటలలోనూ. పద్యాలలోనూ భావరసస్ఫూర్తితోపాటు భాషలోనూ, పలుకుబడిలోనూ ఒక స్వచ్ఛంద మాధురి, ఒక జాతీయ శైలివెల్లి విరిసినవి. అయితే యీ ప్రణయ కవితలను. ప్రకృతి గీతికలను కొందరు భావ కవిత్వమన్నారు. పలాయన కవిత్వమన్నారు. కాని ఆంగ్ల సాహిత్యంలో రోమాంటిక్ కవిత్వంవలె ప్రత్యేకత సంపాదించిన యీ నూతన భావలహరిలో విహరించిన ప్రఖ్యాత కవులు ఎందరో వచ్చి తమవి నూతన కావ్యమంజరులతో సామాన్య పాఠకుల్ని చకితుల్ని చేశారు. ఈ కావ్యరీతులలో ఒక ఉక్తి చమత్కృతి. ఒక భావ వైదగ్ధ్యమూ నేటికిని నాటికిని సహృదయుల ప్రేమను చూరగొంటున్నవి. (Personality Style Sincerity)వ్యక్తిత్వమూ, శైలీ, చిత్తశుద్ధీ ఈ కవిత లక్షణాలు. మూడవ విభాగాన్ని ప్రయోగ దశయన వచ్చును. అది 1930-1945 మధ్యకాలము. ఆర్థిక మాంద్యము ప్రపంచ యుద్ధము, సామ్యవాద సిద్ధాంత విజయము. వసుధైక కుటుంబ వ్యవస్థ ఇలాంటి సూత్రాలు అమలు జరిగిన సమయము. యూరపియన్ సాహిత్యములో ఒక నిరాశ. ఒక నిస్పృహ బయలుదేరింది. టి. యస్. ఎలియట్ రచించిన "వేస్టులాండు" (T. S. Eliot & Wasteland) గా సాక్షాత్కరించినది. ఫ్రాంసులో పాల్ ఎలార్డ్, ఆంద్రీ బ్రిటాన్, (Andre Briton) సాల్వడార్ డాలీ మున్నగు కవయితల ప్రయోగాలతో కవితా విధానములో "సర్రియలిజమ్" వంటి పోకడలు వచ్చినవి. ఫ్రాయిడ్ కనిపెట్టిన—సైకోఅనాలసిస్ అనే మానసిక విశ్లేషణ శాస్త్రము ద్వారా తీరని కోరికలను, స్వప్నావస్థలోని భావ చిత్రాలకు మాటల నీటి మూటలకు కవిత్వము ప్రాధాన్యమిచ్చినది. మన దేశములో ఆర్థిక మాంద్యము తరువాత మహాత్మాగాంధీ సత్యాగ్రహోద్యమము దేశమంతటా అలము కొన్నవి. దేశంలో కులము. జాతి. మతము భాష పేరున కట్టిన అడ్డు గోడలు పడిపోయినవి. వర్గభేదములు వర్ణభేదములు అంతరించి పోయినవి. మానవత. విశ్వమానవతా భావాలు కవితలో ప్రతిఫలించినవి. గురజాడ నాటిన మానవతాభ్యుదయ (Humanisum) బీజము, చెట్టయి. కవితా ప్రసూనములు పూచినవి. ఈ సమయములో ప్రణయ కవిత్వమొక పలాయనవాదముగా కనిపించినది. ఆర్థిక వ్యవస్థ మీద ఆధారపడిన అంతరాంతరాలుపోయి, హెచ్చు తగ్గులు సమానము చేసే సామ్యవాద సిద్ధాంతములు ప్రచారములోనికి వచ్చినవి. మేల్కొన్న మానవుడు సహజ విప్లవము తెచ్చాడు ప్రజా స్వామ్యము, స్వాతంత్ర్యము, సమానత— అను క్రొత్త సామాజిక భావాలు అమలులోనికి వచ్చాయి. అటువంటి భావాలను చూపే కవితలో కొంత స్వేచ్ఛ యేర్పడినది ఛందోబంధో బిస్తులు. ఛట్ ఫట్ మని త్రెంచి వేశారు. కొందరు దీనిని అహంభావ కవిత్వమన్నారు. మరి కొందరు అది వాస్తవిక వాదమన్నారు, శబ్ద స్వరూపాలు, వాక్య స్వరూపాలూ పాటించని క్రొత్త భాషకూడ ప్రయోగించారు. విశృంఖలత భాషఅయి యేర్పడినది. భావ ప్రకటనలో, వ్యక్తీకరణలో ఒక అరాజకత ఒక అవేశము ప్రబలినవి. దాని నుంచి ఒక కోలాహలము, ఒక గందరగోళం పుట్టాయి. అయితే దీనిలో ముక్తకంఠముతో కవిత పలుకుచున్న కంఠస్వరాలు ప్రస్ఫుటంగా వినిపిస్తునేఉన్నవి. ఈ ప్రయోగాలు చేసి ఒక క్రొత్త నినాదం వినిపించిన కవి శ్రీ శ్రీ "పతితులార ! భ్రష్టులార ! బాధా సర్పదష్టులార ; ఏడవకండేడవకండి"అని వస్తున్న మహాయుగాన్ని ఉద్దేశించి ఆశా చిత్రాలు చిత్రించాడు. మరో ప్రపంచపు పిలుపు వినిపించాడు. కవి సమయాలు, కవితా సామగ్రి అయిన చంద్రుడు. సరోజాలు, వెన్నెలలు, వెలుగులూ విడిచి, సిందూరం. రక్త చందనం పులుముకొని విప్లవశంఖం పూరించాడు. కలకత్తా కాళికనాలుక, నయన జ్వాలిక అతని యెదుట ప్రత్యక్షమయ్యాయి.

నిజంగానే, నిఖిల లోకం
నిండుహర్షం వహిస్తుందా?
మానవాళికి, నిజంగానే
మంచికాలం రహిస్తుందా?

అని ఆశతో కలలుగన్నాడు. దర్శిష్టలాగున భవిష్యత్తు

దర్శించాడు. ఆ రోజులలో ఆ చెప్పే విధానమూ, ఆ భావాలూ క్రొత్తగా వినిపించాయి. ఆతని శంఖధ్వని అనేక కవితా నినాదాలతో ప్రతిధ్వనించింది.

ప్రయోగాత్మకమైన రచనల నుండి ప్రగతిశీల వాదాలు ప్రచారములోనికి వచ్చాయి. ప్రబోధ కవిత్వం, ప్రణయ కవిత్వం పోయి ప్రగతి వాదం ప్రచారంలోనికి వచ్చింది. అదే ప్రయోగ కాలం.

నాలుగవ దశ—1945-60 వరకున్న ప్రకీర్ణ కాలం. ఈ సమయంలో యుద్ధానంతర ప్రపంచములో రెండు భిన్న వ్యవస్థ లేర్పడినవి. భారతీయులు స్వాతంత్ర్యము సాధించి, ప్రజాసామ్య సూత్రముల మీద రాజ్య పరిపాలన యేర్పరచు కొన్నారు. భాషా సూత్రాల మీద రాష్ట్ర నిర్మాణము జరిగి 1953 లో ఆంధ్ర రాష్ట్ర మేర్పడినది. దీనితో భారత విజ్ఞానము పైన పూర్వ సంస్కృతి పైన గౌరవము కలిగినది. రామాయణ భారతాది గ్రంథములు తిరిగి కవులు కావ్యములుగా రచించారు. ప్రాచీన చరిత్రకు సంబంధించిన కథలు తీసికొని శివాజీ, రాణా ప్రతాపసింహ చరిత్ర, అశోక చరిత్ర మొదలయినవి కావ్యములుగా రచించారు. గతించిపోయిన పూర్వ ప్రతిష్ఠను తిరిగి ఉగ్గడింప జేశారు. అదొక ధోరణి. ఈ యలజడిలో వేరుపడిపోయిన తెలంగాణములో తెలుగు జాతీయాభిమానము ఉప్పొంగి వచ్చినది. విప్లవ జ్వాలగా మారి కవిత్వము, సాహిత్యము ఒక నూతన భావ జాలమును ఉద్బోధింప జేసినవి. అంతవరకు చీలికలయి యున్న త్రిలింగము, తెలంగాణము, రాయలసీమ ఒక రాష్ట్రమయినది. రాజకీయముగా ఏకమైన యీ ప్రదేశములో ఒక్క మాట ఒక్క భాష యేర్పరచిన నూతన సమిష్టి సంస్కృతిని జాతి ముందు సాక్షాత్కరింప జేయవలసి వచ్చినది. తిరిగి ప్రబోధ కవిత్వము కావలసి వచ్చినది. దానికి దాశరథి దారితీసి మహాంధ్రోదయము వంటి మహిత కావ్యములు రచించి మూడు కోటుల ఆంధ్రుల ఒక్కముడిలోనికి తెచ్చినాడు.

ఇటువంటి ప్రబోధ కవిత్వంతో పాటు ప్రణయ కవితా గానాలూ, శృంగార కావ్యరచన యథోచితంగా సాగుతూనే ఉన్నది. కృష్ణశాస్త్రి, బసవరాజు వంటి వారల పద్ధతులలో ప్రణయగానం చేసే యువకులు కూడ యీ చివరి దశలో బయలుదేరారు. మాత్రాచ్ఛందస్సులలో శృంగార కావ్యాలు వ్రాసే కవులు వచ్చారు. అట్టివారిలోనే తెలంగాణ కవి సి. నారాయణరెడ్డి, మధుర మంజుల కవితా గానంతో విశాలాంధ్రలో విబుధ రసికుల వీనులకు విందు కలిగించాడు.

రాయలసీమ రాళ్ళ సీమగా మారి నిరంతర క్షామంతో నీళ్ళు లేక అల్లాడే నికృష్ట రైతుల కష్టాలను కళ్ళకు కట్టినట్లు చిత్రించిన కావ్యాలున్నవి. వానిలో విద్వాన్ విశ్వంగారి "పెన్నేటి పాట" ఒక ప్రత్యేక కృషి.

అదేదెన్న అదే పెన్న
నిదానించి నడు
విదారించునెదన్ పట్టి
ఎడారి తమ్ముడు

అని ఎండిపోయి మండిపోయిన మానవ హృదయాల మీద నాగరిక రథాన్ని నడిపించి అక్కడి రైతు జీవనాన్ని హృదయ విదారకంగా వర్ణించింది. ఈలాంటి నిరాశను చూపే మరియొక కవి బైరాగి. "నూతులోని గొంతుకలు" పలికించాడు.

ఈ నిరాశలో నుండి యీ నిస్పృహలో నుండి తెనుగు జీవితాన్నీ, తెనుగు గ్రామ సౌభాగ్యాన్నీ కాంచి ఆనందంగా భావించిన కవులున్నారు. వీరు నేటి అశాంతిలో శాంతీ, నేటి అంధకారంలో కాంతీ చూస్తున్నారు. అట్టివారిలో "నార్ల" యీ రకపు కవులకు ప్రతినిధి.

వెలుగు వెనుక నెయిరులు, ఇరుల వెనుకనె వెలుగు
అటు చూడు ఉదయ సంధ్యాశోభ!

ఈ కోవకు చెందిన మరొక కవి బోయి భీమన్న. ఈయన "దీప సభ"లోనూ, "కావ్య కుసుమావళి"లోనూ "పైరు-పాట"లోనూ తేట మాటలతో తేనె లొలికే భావాలు చిలికించాడు.

చిరుగడ్డి పూలు నీ చిరునవ్వులే నోయి
కానిచో-వాటికా కరుణ యెక్కడిది?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని సంతోషించి, తెనుగు వారిలో కలిగిన ఆనందాన్ని గేయంగా కూర్చిన కవులు కూడా ఉన్నారు.

వేదంలా గోదావరి ప్రవహిస్తుందే చెల్లీ ....

అంటాడు ఆపద్ర. మీటనొక్క చంద్రుణ్ణి వెలిగించి, కౌగిలిలో కరగిపోమని తన ప్రేయసిని పిలుస్తాడు. వాస్తవికతలో అధి వాస్తవికత చూస్తాడు.

"బ్రతుకు భయం. భయం బ్రతుకు" అని అనిసెట్టి వంటి అభ్యుదయ కవి సామాన్యుని వేదన నివేదిస్తాడు. "అంగార వల్లరి" చుట్టుకొని విప్లవజ్వాల వెలిగించమని రమణారెడ్డి అంటే, "తెలంగాణా" ధీనుల అలజడి కరుణ గాథగా ఆక్రందన గీతిలో వినిపిస్తాడు సుందుర్తి. ఇటువంటి తీరని కోరికల మధ్య, తలనొప్పితో చిరు జ్వరంతో పైఫాయిడు గీతాలు పాడుతూ "గోపాల చక్రవర్తి" వంటి నవకవి నిరాశలో ఆశ చూస్తాడు. నిస్పృహలో 'స్పృహ' తెచ్చుకొంటాడు. ఆవులింతల మధ్య అసలుసత్యం చెప్తాడు.

ప్రకృతి ఇచ్చే ఆప్యాయం. కృతకజగతిలో మృగ్యం
ఇవాళ తెలిసింది జీవితం ఒంటరితనానికి మరోపేరని
నా బరువు నేనే మోసుకొంటూ నడవాలని
—గోపాల చక్రవర్తి

ఈ ప్రకీర్ణ దశలో, యీ రంగులరాట్నములో ఎందరెందరో తిరుగుతున్నారు. అందిన గుఱ్ఱం మీద ఎక్కి అందాలు తీర్చుకొంటున్నారు. ఆసరదాలూ, ఆ క్రొత్తదనాలూ తీరిపోయిన తరువాత అలసిపోతున్నారు. ఈ జనతా సముద్రంలో నిజాయితీ, నిర్మలత, నిజతత్వము కలవారు కవులుగా నిలుస్తున్నారు. లేని వారు కాల గర్భంలో కరగిపోతున్నారు.

ఇవి తాత్కాలికంగా వచ్చిన కవితావేశాలు. పొంగులాగ వచ్చి అంతటితో అణపోతున్నాయి. క్రొత్త అలలు రాగానే ప్రాతవి మరుగుపడి పోతున్నాయి. ఈ ప్రాత క్రొత్తల మేలు కలయికతో నూతనత్వము సృష్టించాలి. ఈ విభిన్నతలో ఏకతను సాధించాలి. ఈ అరవయ్యో పడిలో తెనుగు కవిత్వం తేటతనం నేర్చుకొంటున్నది. ఆధునికాంధ్ర కవితా కన్య అనేక వేషాలు ధరించింది. కాని కావ్యాత్మ ఒకటే. దానియందు తెనుగువారి సంప్రదాయాలూ, సంస్కృతీ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. ఈ కావ్య లోకంలో తెనుగువారు సాధించిన ప్రత్యేకత ఆశావాదం-భాషలో భావ ప్రకటనలో సంప్రదాయాలను కట్టుబాటులను ఎంతగా ఉల్లంఘించినప్పటికీ కవి యెన్నడూ చలించని ఆశాజీవిగా భవిష్యత్తుకో బంగారు కలలు కంటూ బ్రతుకుతున్నాడు. తన యాశావాదంతో తన సోదర మానవులకు ఎక్కడలేని ధైర్యోత్సాహాలు కలిగిస్తున్నాడు భుజంమీద చెయ్యివేసి. వెన్ను చఱచి, ముందుకు రమ్మని ప్రోత్సహిస్తున్నాడు. తాను ముందడుగు వేసి ఇతరులకు దారి చూపిస్తున్నాడు. ఇతర భాషా కవులకు తెనుగు కవియిస్తున్న సందేశం ఇదే. ఆశతో జీవించడం:

పడవోయిక పడవోయిక
కదలిందిక ప్రజారథం
వికసించే నవయుగాన
మకుటధారి మానవుడే॥ —కృష్ణశాస్త్రి.

షష్టిపూర్తి చేసికొన్న ఆంధ్రకవిత నిగూఢమై నిరర్థకముగా ఉన్నదని పలువురి విమర్శ. నేటి కవులు వాడుచున్న భాషా, వ్యక్త పరుస్తున్న భావాలూ ఒక విస్పష్టమైన ధోరణిలో రావడం లేదు. ఈ కవులు చూపించే కవి సమయాలూ, చిత్రిస్తున్నమాట బొమ్మలూ అనుకొన్న అర్థ విస్ఫూర్తి చదువరులలో కలిగించలేక పోతున్నాయి. మాత్రాచ్ఛందస్సులు వాడినా అక్షరచ్ఛందస్సు వాడినా ఏ ఛందస్సూలేని ముక్త ఛందస్సు వాడినా, కవితలో ఒక లయా ఒక శ్రుతీ ఒక సంగీతం వినిపించక కేవలము శబ్దాడంబరముతో డబడబ లాడిస్తున్నాయని మరికొందరి విమర్శ. ప్రాచీన సంప్రదాయాలలోనికి పోయి. ప్రాతదంతా బంగారమని పునరుద్ధారణ చేసే వారు కొందరున్నారు. ఈ భావ వైవిధ్యంలో ఒక్క తెనుగు హృదయము, ఒక చనవు మనస్సు జాలువారితే అది యీ కవితకు ప్రాతినిధ్యం చెందినదనవచ్చును.

ఆధునిక కవితా చరిత్రలో అరువది సంవత్సరాలొక లెక్కకాదు. ఇంతవరకు ఏర్పడిన ప్రకీర్ణ వాతావరణము నుండి ఒక స్పష్టత, ఒక సంతత నేర్చుకొనే ధోరణి పొడసూపు చున్నది. అరవయ్యోపడిలో తెనుగు కవితకు మంచి భవిష్యత్తు ఉన్నదని సాహిత్య విమర్శకులు ఆశపడటంలో

తప్పలేదు. తెనుగు తనము. తేట తనము. సూటి తనము రేపటి కవితకు లక్షణాలు. నిన్నటి కవిత లోని అహంకారం కాని నేటి కవితలోని అయోమయం కాని రేపటి కవిత్వంలో ఉండవు. కారణం నిన్నా యీ వేళ వ్రాసిన కవులు తాము చెప్పేది ఏమీలేక, గాలి పోగు చేసి కవితలల్లారు. రేపటి కవులు-తాము చెప్పేది ఏమైనాఉంటేనే కవిత చెప్తారు. ఆ కవితలోని ఉత్తివమత్కృతి అయినా మనల్ని ఉద్బోధింతుల్ని చేస్తుంది.

పురాణ మిత్యేవచ సాధుకావ్యమ్
నచాపి కావ్యమ్ నవమిత్య తద్యం ।

రామనామమనే తారక మంత్రం నా హృదయమంతా నిండి ఉంటే నేనెప్పుడు రోగంతో చనిపోను. ఈ నియమం నా ఒక్కడికే గాక అందరికీ వర్తిస్తుంది. ప్రతివానికి వాని పొరపాటు ఫలితం అనుభవించవలసి ఉంటుంది. నే ననుభవించిన దుఃఖము నేను చేసిన ఏదో పొరపాటు యొక్క పరిణామమే. అయినప్పటికిని కొన ఊపిరి ఉన్నంత వరకు రామనామ స్మరణ చేస్తూనే ఉండాలి. అది చిలకపలుకుల వలె కాదు. మనస్ఫూర్తిగా.

—గాంధీజి.

* * *

ఏ కార్యమునందును కష్టపడినంగాని ఫలము గలుగదు. ఎక్కువ ఫలముల ననుభవింపఁగోరు వారెక్కువ కష్టములను పడవలెను.

—కందుకూరి వీరేశలింగం.

* * *

మనిషికోమాట గొడ్డుకో దెబ్బ

— తెలుగు సామెత.

కధకుడి ఆంతరంగికం

— బుచ్చి బాబు

ఒకరికి ఏదో జరుగుతుంది. ఆ వ్యక్తి కలవర పడతాడు. ఆశ్చర్యపడతాడు. దాన్ని గురించి ఆలోచించి బాధపడతాడు; తనలో నిలుపుకోలేడు—సన్నిహితులకు చెప్పి వేస్తాడు. విన్నవారు పెదవి చప్పరించవొచ్చు. ఆశ్చర్యపడి సానుభూతి చూపవచ్చు. అది అందరికీ జరిగేదే నని నవ్వి పారెయ్యవొచ్చు. చెప్పివెయ్యడంతో తాత్కాలికంగా ఆ వ్యక్తి కొంత మనశ్శాంతి పొందినా. పదేపదే ఆ వెనకటి అనుభవం స్మృతిపధంలో తిరుగాడుతూ. తపనగా పరిణమించి మనో నిబ్బరాన్ని సడలించి, 'నేనింక క్షేమంగా ఉండలేనేమో' అనే వొక భయాన్ని కలగజేస్తుంది. ఎందుకు తనకీ బాధ ! అందరికీ జరిగేదే, అందరూ తనలాగ పట్టించుకుంటున్నారా ? ఆలోచనకి తెగింపు లేదు. అదంతా ఎంత చిత్రంగా జరిగింది ! తాను అట్లాంటి వాడా ? అతనిలో మంచితనం, చెడుగు. అతనికే ఆశ్చర్యం కలగ చేస్తాయి. కాలం జరిగినకొద్దీ. ఆ అనుభవానికి వొక ఆకృతి ఏర్పడుతుంది. తాను చదివి తెలుసుకున్న వాటికీ. ఇతరులు చెప్పగా విన్నవాటికీ. తన అనుభవానికీ. సామ్యాలు, సూత్రాలు వెదుకుతాడు. ఇదేదో తేల్చిపారెయ్యాలని. అది కాస్త వ్రాస్తాడు.

ఒక కథానిక తయారవుతుంది 'అమ్మయ్య' అని నిట్టూరుస్తాడు తపనతగ్గుతుంది. తానింక క్షేమంగా వుండగలనన్న ధైర్యం ఏర్పడుతుంది మళ్ళ నిత్యవ్యవహారాలలో పడిపోతాడు మళ్ళా అట్లాంటి అనుభవం అతనికి జరగక పోవొచ్చు, జరిగినా పట్టించుకోక పోవొచ్చు. ఆ వొక్క కధే; మళ్ళా కథ వ్రాయడు. అతను వ్రాసింది మంచి కథే కావొచ్చు: గొప్ప కధ అని కూడా కొందరు స్నేహితులు ప్రశంశించి ఇంక వ్రాయమని కోరవొచ్చు. కాని అతనింక వ్రాయడు. అతను కధకుడు కాడు. ఒక సంఘటన జరగగానే భౌతిక జగత్తులో తాను క్షేమంగా వుండడం కాంక్షించి నలుగురికీ చెప్పుకోవడం జరిగింది. ఆశించిన ఫలితం వెంటనే అతనికి లభ్యం కాలేదు. కొందరు నవ్విపారేశారు, కొందరు 'అల్లాగా పాపం !' అని సానుభూతి ప్రకటించారు- అంటే ఆ విన్నవారి అభిప్రాయాలు భిన్నంగా వుంటూ వొచ్చాయి. పైగా వారంతా తనని ఎరుగునున్నవారు. అతను చెప్పింది నమ్ముతున్నారా లేదా అన్న సంశయం వుంటూనే వుంది—అతను కోరిన మనోశాంతి దొరకలేదు. అందుకనే వ్రాసేశాడు. క్షేమంగా ఉన్నాడు. ఎవరిని ఉద్దేశించి వ్రాసినట్లు ? వ్యక్తిత్వం లేని పాఠకలోకాన్ని సంబోధిస్తూనా ? తనకితానే చెప్పుకోడమా ? ఎరుగున్న స్నేహితులు నమ్మిన సంగతులను పాఠకలోకం నమ్ముతుందనా ? ఊరికే విషయం వ్రాస్తే పాఠకలోకం పట్టించుకోదు. వారి కుతూహలాన్ని రెచ్చగొట్టి, చదివేటట్లా, నమ్మేటట్లూ వ్రాయాలి చమత్కారం కావాలి. లాలన, శైలి, ఉద్వేగము ఎన్నో కావాలి. అతనికివేవి తెలియవు; అతనిలో లేవేమో కూడా. అయినా, ఆ కధానిక తనకి తృప్తినిచ్చింది. మనశ్శాంతి నిచ్చింది. తననుండి తాను విముక్తుడయ్యాడు. మళ్లా కధలజోలికి పోడు. అంటే అతను కధకుడు కాదు.

ప్రతివ్యక్తి జీవితంలోనూ వొక మంచికధకి కావల్సిన 'అనుభవం', సంఘటన. వొస్తువు వుంటి తీరతాయి. వ్యక్తి సంస్కారాన్ని బట్టి, ఆ అనుభవంవొత్తిడి వైశాల్యం సర్ణీతమౌతాయి. వూడి పడొచ్చు రెంటిలే సమన్వయం కుదిరి నప్పుడు ఒకకధ వూడిపడొచ్చు గొప్పకధ కాకపోయినా. ఆ కధ మంచి కధ కావొచ్చు. కాని అది రచించిన వ్యక్తిని కధకడు అనలేము.

మరి ఎవరు కధకుడు ?

జీవితంలో తాను తెలుసుకున్న విషయాలను కుదించి. కథగా సమకూర్చడంలో తాను పొందిన అనుభూతిని కళగామార్చి ఇతరులలో పంచుకునేటందుకు కృషిచేసేవాడు కథకుడు. కుదించడం. సంక్షిప్తం చెయ్యడం ముఖ్యం; అది లేకుంటే అతను నవలారచయిత అవగలడు. నవలాకారుడికి కుదించడం. అవసరం లేదని కాదు. నవలకీ స్వరూపం. అంతం వుంటాయి, కథకీ మల్లేనే. నవలకారుడి అభిమాన పాత్రలు 'కాలం', 'స్థలం' అనేవి. ఈ రెంటి సమన్వయం సాధించిన పరిణామంతో నిమిత్తం వున్నవాడు నవలాకారుడు. అతని జగత్తు సముద్రం అయితే కథకుడి జగత్తు అందులో వొక కెరటం ఎక్కడో మధ్యలో ఎప్పుడో లేస్తుంది—కదుల్తుంది—చుట్టువున్న మరికొన్ని తుంపరలని, పిల్లకెరటాలని తనతో లాక్కుపోతుంది—వెళ్లినకొద్దీ ఆకృతి పెంచుకుంటుంది. దానికొక శిఖరం ఏర్పడుతుంది— మనం చూస్తూవుండగానే తుంపరలకిందవిడి, అవతారం చాలించుకుంటుంది. ఆ క్షణికమైన దృశ్యం, చూసేవారిలో వొక అనుభూతిగా నిలిచి పోతుంది. కెరటాన్ని లేవదీశేవాడు కథకుడు.

'తాను తెలుసుకున్నవాటిని కుదించి. కథగా సమ కూర్చడం' లక్ష్యంగా గలవాడు కథకుడన్నాను. తెలుసుకోడం రెండు మూడు విధాలుగా వుంటుంది. ఒక విషయాన్ని స్వానుభవం ద్వారా తెలుసుకోడం; ఇతరులకు జరిగిన వాటిని—విన్నవీ. చదివినవీ. చూసినవీ — పరోక్షంగా తెలుసుకోడం; మూడోది ఊహద్వారా. తెలుసుకోడం, మొదటి రెండు సాధ్యమైన తర్వాతగాని ఇది సాధ్యపడదు.

తెలుసుకోడం అంటే, బుద్ధి ద్వారా విజ్ఞాన సేకరణ అని కాదు. కొంత వరకూ అట్లాంటి విజ్ఞాన సేకరణ కథకుడికి అవసరం అయినప్పటికీ. ఆ సేకరణని ప్రేరేపించేది. సర్వేంద్రియాలూ ఏకమై మొత్తం వ్యక్తి మీద ఋజువు చేసుకున్న అనుభూతుల సారాంశమే. 'సారాంశం అనగానే' అందులో ఏదో లోటు, పల్చదనం వున్నట్లుగా తోస్తుంది. నిజమే. ఒక గొప్ప అనుభూతికి లోనైన వ్యక్తి. అసలు రచనకే పూనుకోడు. కాలం గడిచి అది ఆకృతి తెచ్చుకుని రక్తంలో కలిసి. ఎముకలకు పట్టి తనలో జీర్ణమైపోయి, మళ్లా తాను కోరినప్పుడు, ఆ మొదట పొందిన తీవ్రత, ఉద్వేగం. ఇంద్రియాలను రెచ్చగొట్టే ఉద్రేకము—ఇవన్నీ కోరగానే ఒక కెరటంగా పైకి లే.), శిఖరాన్ని తెచ్చుగుని తుంపరలగా విడిపోగల శక్తి స్వరూపాలు కలిగిన విషయమే కథకుడు తెలుసుకున్న విషయం అంటే.

అంతటిశక్తి. స్వరూపంగల అనుభూతి అందరికీ రోజూ దొరుకుతుందా? అది చాలా అసాధారణమైన అపూర్వమైన అనుభవంఅయి వుండాలి—అట్లాంటి అపూర్వమైన అనుభవందొరికిన కథకుడు- ఆ ఒక్క మంచి కథా వ్రాసి ఊరుకుంటాడు, అని మనం అనుకోవొచ్చు. దాన్ని అంత సులువుగా తోసెయ్యకూడదు. అపూర్వమైన కనుభవాన్ని అన్వేషించేవాడే కథకుడు అనడం లేదు నేను. మామూలుగా అందరికీ జరిగేవే అతనికీ జరుగుతాయి. వాటి సంఖ్య కూడా.-అతను మహా వ్యక్తి అవుతే తప్ప-అందరికీ సాధ్యపడేదే. కథకుడు పొంది, సృష్టించగల అనుభవం తీక్షణమైంది-అని మాత్రం అంటాను. అనుభవాన్ని, తీక్షణంగా అనుభవించగలడమే కాకుండా. తాను అనుభవిస్తున్నానా అనే జిజ్ఞాస కలిగి వుండడం, ఆ అనుభవానికి విలువ కట్టడానికి ఉబలాట పడటం—ఇది కూడా కథకుడి స్వభావమే.

విలువలు కట్టడం అంటే ఏమిటో చుద్దాం. తనకి జరిగిన అనుభవం. తనలో ఎట్లాంటి మార్పు తెచ్చింది-అని ప్రశ్నించుకుంటాడు. అతని మనస్తత్వం పైనా. దృక్పథం పైనా, శీలం పైనా. ప్రవర్తనపైనా దాని ప్రభావం ఎట్లాంటిది?

అందులో సౌందర్యం ఉందా? జ్ఞప్తికి తెచ్చుకోడంలో మానసిక వికాసం, ఆనందం ఉన్నాయా? ఇంద్రియాల ప్రేరణతో నిలిచిపోతుందా, లేక ఇంకా అంతరంగికాన్ని తరచి చూచే శక్తి. ఉన్నదా? అనుభవం యొక్క విలువ ఈ ప్రశ్నల సమాధానాల ననుసరించి ఉంటుంది.

అనుభవాలన్నీ అతనికే సంభవం కానక్కరలేదు. సజీవమైన ఇంద్రియాలపై ప్రతిదాన్ని పరిశీలించడం నేర్చుకున్న కథకుడు. ఇతరుల అనుభవాన్ని తనదిగా చేసుకోలడు. తనవి ఇతరులవిగా భావించగలగడం ఇతరులవి తనవి చేసుకోగలగడం-కథకుడి ప్రధాన నైజం ఇందుకు కావల్సింది సానుభూతి, మంచివారి పట్లా, చెడ్డవారి పట్లా—అందరిపట్లా సానుభూతి, మంచి చెడ్డలు ప్రతి

వ్యక్తిలోనూ కలిసే వుంటాయనీ, వాటిని అంత సులువుగా విడదీయలేమనీ, మనుషుల నైజం. చేష్టలని బట్టి నిర్ణయించడం అజ్ఞానమనీ కథకుడికి తెలుసు. పరిస్థితులను అనుసరించి, వొక్కొక్క లక్షణం. నైజం బాహ్య జగత్తులో వ్యక్తమవుతూంటుంది. మంచివి వ్యక్తమయ్యే పరిస్థితులను కల్పించడం, ఆదర్శ వ్యక్తులను సృష్టించడం అతని పని కాదు. "మనుషులు చిత్రంగా వుంటారు-వారిని చూసి జాలి పడాలి. తీర్పు చేసి శిక్షించకూడదు—వారట్లా వుండేందుకు ఎన్నో కారణాలున్నాయి. తలిదండ్రుల నుండి అతనికి సంక్రమించినవి. చిన్ననాటి స్నేహితులు, విద్య, అతనున్న సమాజం, ఆర్థిక అంతస్థు-పరిసరాలు-ఇట్లాంటి వెన్నో కారణాలుంటాయి. వాటిని మినహాయిస్తే అతనిలో మానవత్వం అంటే సకల మానవులకూ సమానమైన కొన్ని లక్షణాలు-వుంది. ఆ మానవత్వంతో నాకు నిమిత్తం ఉంది. దాన్ని తెలుసుకుని, చిత్రిస్తా" అనుకునేవారు కథకుడు, నవలాకారుడు. కథకుడు ఆ మానవత్వాన్ని, వొక సంఘటనలో, వొక వ్యక్తిలో, వొక సందర్భంలో వెదుకుతాడు. నవలాకారుడు, కొంత కాలంలో, కొందరి వ్యక్తులలో, కొన్ని సందర్భాలలో చూడగలుగుతాడు. ఒడ్డున విడిన కెరటం తుంపర చవిచూసి, సముద్రంలో ఉప్పదనం సాంద్రత తెలుసుకుంటాడు.

మనుషులంటే ఇష్టం కథకుడికి. వారిపింత ప్రవర్తనని హర్షిస్తాడు —త్రాసులో తూచి తూకం గల వారిని మాత్రం తనలో చూసుకోడు. అందరినీ తనలో చూసుకుంటాడు, అందులో ఆనందం పొందుతాడు. ఎవరు ఎప్పుడు ఎందుకు అతన్ని ప్రత్యేకంగా ఆకర్షిస్తారో తెలియదు— ఒక కోల చూపు, వేళ్ళు బిగించిన భంగిమ, పెర పడతలో వొంకర, జుట్టు రేగి నుదిటి మీదికి జారడం. నిద్ర నుండి లేచి ఆవులించడం. ముక్కు చీదుకోడం-ఏదన్నా కావొచ్చు. వారూ, అతనూ, జీవించి వుండటమే, అతనికి వింత.

అల్లాగే ప్రకృతి. మనుషులు మారతారు. ఎదుగుతారు. నీరసించి మరణిస్తారు. ప్రకృతిలో యీ మార్పు అంత స్పష్టంగా కనబడక పోయినా. దానికీ మనిషి పోకడకీ ఏదో సంబంధం. లంకే ఉన్నది-దాని స్వరూపం ఏమిటో తెలుసుకో కుతూహల పడేవాడు కథకుడు. వర్షం వెలిసాక మేకపిల్ల అరుపు. నీళ్ళల్లో ప్రతిబింబించిన మేఘం. గాలికి కదిలే పువ్వు, పాలి కాపు పాదంకింద ఎండు గడ్డి పూచ. సంధ్యలో ఇంటి చూరు. వెన్నెట్లో చెట్టునీడ,-ప్రకృతి మనిషితో పాటు సజీవమై వుంటుంది. ఆలయని చిత్రించాలి. అర్థ శూన్యంగా కన్పించే స్థితులు, గతులు, కదలికలు, సాగిపోవడాలు, జనన మరణాలు, జీవితం కోసం పెనగులాట, విరామం—ఈ నిరంతర జీవిత పరిణామంపైన కథకుడు వొక ఆకృతిని వదేసి, శైలిగాలంతో తన గుప్పెట్లోకి లాక్కుని, దాన్ని నిలిపి, చూసి, నవ్వుకుని, హల్లా చేస్తాడు — అది నవ్వు కావొచ్చు, కన్నీరవొచ్చు - ఆక్షణం అతను ప్రాపంచక శక్తులకు అతీతుడై, జీవితాన్ని లోంగదీసుకుని, స్పృశించి,- మళ్లా ఊపిరి తీసి, అందరిలాగే శూన్యంలో కలిసి పోతాడు. ఆస్పర్శ, ఆస్పందన పాఠకుడితో పంచుకుంటే కాని అతను నిలవలేడు. అదే అతని నైజం, అది అతని జీవితం చెకోవ్, గై డిమొపాసా, కాథెరెన్ మాన్స్‌ఫీల్డ్, సామర్‌సెట్‌మామ్, ఓహెన్రీ, హెచ్.ఇ. బేట్స్ మనవారిలో వెంకటచలం. కుటుంబరావు, ఇట్లాంటి కొందరు కథకులు.

సత్యాన్ని అన్వేషిస్తాడు కథకుడు. మనిషికి సమాజం, చరిత్ర, ముసుగులు తగులుస్తాయి. డబ్బు, మతం, కులం, కుటుంబ సంప్రదాయం, పరిసరాలు, విద్య, వృత్తి, సంఘ కట్టుబాట్లు-అన్నీ తలో ముసుగూ కప్పుతాయి. ఒక్కొక్కదాన్నే లాగి లోపలవున్న దృశ్యాన్ని చూడాలంటాడు కథకుడు. సిద్ధాంతాలు, మతాలు, రాజకీయాలు, శాస్త్రాలు—ఇవన్నీ తెలుసుకుంటాడు, కాని దేన్ని ఆమోదించి దాని ప్రచారానికి పూనుకోడు. సమాజ వ్యవస్థలో మార్పులు తేవాలనీ, దురాచారాలు మాపాలనీ, స్థూల ప్రపంచాన్ని ఉద్ధరించాలనీ పూనుకోడు కథకుడు. తన కథలవల్ల అది జరిగితే అదృష్టవంతుడే, కాని అది తాను ఆశించిన ఫలితం కాదు. తనకి జీవితం పట్ల వున్న దృక్పథం ఇతరులు అలవరుచుకోవాలన్న కాంక్ష రహస్యంగా వుంటుంది అతనిలో, ఆకాంక్షతో కథారచనకి పూనుకోడు. చివరికి అది జరుగుతుందని ఏదో నమ్మకం. ఇంత ఆశతో అతను ఏ వొక్క గొప్ప కథా వ్రాయకపోయినా, నిరాశ చెందడు. తాను వ్రాసిన కథలన్నీ చూస్తే—వాటిలో వొక క్రమం, పద్ధతి, పాటుపోట్లు పరి

ణామం. అల్లిక గోచరమవుతుంది. దాన్ని తిలకించి పొందిన ఆనందమే, అతను సాధించిన జీవిత సాఫల్యం. అందుకనే కథకుడు, తన కథలన్నీ చదవాలని కోరుతాడు. కాని పాఠకుడికి, కథకుడు విముక్తి పొందేదో లేదో అక్కర్లేదు. ఏదో వొక కథ నచ్చుతుంది అది గొప్ప కథ అని కూర్చుంటాడు. చెకోవ్, మామ్, గైడీమొపాసా వొందలాదిగా కథలు వ్రాసినా, ఏ ఒకటి రెండో మాత్రం ఉత్తమమైన వాటిగా విమర్శక లోకం విలువలు కడుతుంది. జనం మిగత కథలు చదవరు. ఇది కథకుడు ఎదుర్కోవలసిన విషాద పరిస్థితి. మంచి కథకుడి కథలన్నీ చదవాలి-అందులో ఏ వొక్కటీ గొప్ప కథ కాకపోయినా,-మొత్తం చదివిన తర్వాత, పాఠకుడిలో ఒక తృష్ణ, జిజ్ఞాస రేకెత్తుతాయి అట్లా జరిగితే ఆ కథకుడు తన జీవితం వృథా అనుకోడు.

కథకుడి ఆంతరంగికం చూశాము. మంచి కథకుడేమిటి? గొప్ప కథ వొకటీ కూడా వ్రాయని మంచి కథకుడుంటాడా? ఇదంతా గందరగోళంగా ఉందనిపించొచ్చు. మనం పేర్కొన్న మనస్తత్వం, లక్షణాలు, దృక్పథం-ఇవన్నీ కథకుడిలో వుండి కూడా అతను గొప్ప కథ వ్రాయకపోవడం అంత ఆశ్చర్యపడవలసిన సంగతి కాదు..

జన్మతహా కథకుడు కావడం వొకటి, రచనా విధానంలో ప్రతిభ, విశిష్టత, ప్రత్యేకత, నైపుణ్యం కలిగి వుండడం మరొకటి.

దీన్ని స్థూలంగా శైలి అందాము. ఈ శైలి శిక్షణవల్ల, నేర్చుకోవడంవల్ల, ప్రయత్న పూర్వకంగా లభ్యమయ్యేదా ? అదికూడా పుట్టుకలో అలవడేదా ? ఎవరూ ఇదమిద్ధం అని చెప్పలేరు, శైలి వ్యక్తి ఆంతర్యానికి సంబంధించినది—అయినా, శిక్షణ, కృషి వుంటేనేగాని రాణించదు. భాషలో ఆ రకం గారడీవుంది. ఆకారం లేనిదానికి వొక స్వరూపం కల్పిస్తుంది మాట. మళ్లా ఆమాటే రచయితకీ, పాఠకుడికీ మధ్య రాయల్లె. అర్థం చేసుకోడానికి అంతరాయమై కూర్చుంటుంది. కథ చెప్పగలగాలి, పాత్రల్ని సృష్టించ గలగాలి. సన్నివేశాలు కల్పించాలి, ఇంకా నిజాయితీ, ఉద్వేగమూ—ఇవన్నీవుంటె, ఎల్లా వ్రాసిందీ, ఎవ్వరికీ అక్కర్లేదు. ఇవన్నీ ప్రతి కథలోనూ. వ్యక్త మవుతాయా ? దేనిలో అన్నీ వ్యక్తమైతే. అది గొప్పకథవుతుంది. కొన్ని కథలలో కొన్ని లోపించవచ్చు. కథకుడి ఇబ్బందులు ఎట్లాంటివో చూద్దాం.

నిజంగా జరిగిన ఉదంతం, ఎంత దిగ్భ్రమ కలిగించేదైనా, దాన్ని కథకుడు స్వీకరించడు. నిజంగా జరిగింది తనకథకి ఆధారం కావొచ్చు. కథకుడు చూసినవీ, అనుభవించినవీ, హృదయంలో తెలుసుకున్నవీ, అతనిలో కలిసిపోయి, దృక్పథం ద్వారా మార్పులకుగురై, కొత్త స్వరూపంతో కొంతకాలానికి కథగా ఆకృతి తెచ్చుకుంటుంది, ఆ ఇతివృత్తానికి మొదట్లోవున్న స్వరూపమే పోయి కొత్త అవతారం కూడా రావొచ్చు పద్మరాజు 1949లో విజృంభించిన గాలివాన—తుఫాన్‌కు గురైనాడు. అతను కాపరంవున్న ఇల్లు కూలింది. అతని భార్యకి ప్రమాదకరమైన గాయాలు తగిలాయి ఆమె తేరుకునేందుకుచాలా కాలం పట్టింది. అతను చాలా బాధలు పడ్డాడు. ప్రపంచ కథానికల పోటిలో బహుమతి నందుకున్న 'గాలివాన' అనే కథానికగా ఆ అనుభవం ఏర్పాటు రూపొందింది అనుకుంటాను. ఉన్నదాన్ని స్వీకరించి, కొత్త స్వరూపం కల్పిస్తేనేగాని కథకుడు ఆనందం పొందడు.

పాత్రల్ని అల్లాగే సృష్టిస్తాడు. ఏ వ్యక్తి ఏ చేష్ట, ఏ మాట, ఏ చూపు, అతని కుతూహలాన్ని పురిగొల్పేదీ అతని వ్యక్తిత్వం పైన ఆధార పడుతుంది. రకరకాల మనుషులు జీవితంలో తటస్థపడినా, వారిని అల్లాగే రచనలలోకి దింపడు. ఒక్కమాటతో, వొక్కచూపులో వారిజీవిత విధానాన్ని అంతటినీ సమన్వయపరిచే మనస్తత్వం కథకుడిది. "అతను పదేపదే కళ్లు చిట్లించడంచూస్తే, అతనికి జీవితం పట్లగురి ఉన్నట్లు లేదు." అనడంతో మనకా పాత్ర అర్థమైంది. మనుషుల్ని పరిపూర్ణంగా, సమగ్రంగా చిత్రించడానికి పూనుకోడు కథకుడు. అట్లాంటి మనుషులు జీవితంలో విసుగు పుట్టిస్తారు. కళలోనూ అంతే. మనస్తత్వశాస్త్రం బాగా తెలుసుకొని, పాత్రలను పరామర్శించాలనుకోవడం వెర్రి. పూర్తిగా అర్థమైపోయిన పాత్రకళలో ఆకర్షించదు. కొంత 'మిస్టరీ', —అర్థంకాని, బహిర్గతం కాని 'గొడవ' వుండాలి పాత్రలో. కథకుడికీ అర్థంకాని పరిస్థి

తిలో—అద్భుతమైన విలువల్ని సాధించగలడు కథకుడు. వారిని గురించే వ్రాసేస్తేగాని వారి వైఖరి బైట పడదు. ఆ వైఖరిలో వొక భాగంతోనే కథకుడికి నిమిత్తం ఉంటుంది. మూడవది సన్నివేశాలు కల్పించడం. ఇది వొస్తువుని బట్టి వుంటుంది. ఆకలి దప్పులు, బాల్యం, యవ్వనం. వార్ధక్యం, సెక్స్, ఇల్లు, సంతానం, ఆరోగ్యం, వృత్తి వ్యాపకం, వినోద వికాసం, చివరలో ఆధ్యాత్మిక చింతన, కీర్తి. మృత్యువు—ఇవి మానవులందరిలోనూ కనబడే జీవిత విశేషాలు. ఒక్కొక్క కథకుడికి వొక్కొక్కటి అభిమాన వొస్తువుగా తోస్తుంది ప్రేమ, సెక్స్, వీటిల్లో సుఖవుగా ఫలితం దొరుకుతుంది కావున, చాలా మంది కథకులకు ఇది ప్రధాన వొస్తువుగా వుంటోంది. మిగతావన్నీ వీటిమీదనే ఆధార పడతాయి గావున, నైతిక భవనానికి ఇది పునాదంటున్నారు చాలా మంది దీని ద్వారా పాఠకుణ్ణి చటుక్కున లొంగదీసుకోవొచ్చు కథకుడి నైతిక ప్రవర్తనతో, మతంతో, రాజకీయాలతో, నమ్మకాలతో. పాఠకుడికి నిమిత్తం లేదు. ''సమాజంలో వున్నవారికంటె కూడా నీతిపరుడుగా మంచిగా వుండటానికి యత్నించడం వొక రకం దుర్నీతే'' అని వొక తత్వజ్ఞుడన్నట్లు, కథకుడు తనతరం వారికి అతీతమైన నైతిక జీవనాన్ని అలవరుచుకున్నా, ఇదంతా కథలో పాత్రలకి ఆపాదిస్తే పాఠకుడు ఊరుకోడు. ఏంత ప్రవర్తననీ నమ్మడానికి వీలుకానంతటి విచిత్ర వ్యక్తులనీ జీవితంలో హర్షించగలడేమో కాని. పాఠకుడు కథలో వొప్పుకోడు. దగా, మోసం, వీటిని పాఠకుడు ఇట్టే పసికట్టేస్తాడు కాబట్టి కళానుగుణంగా ఔచితినీ. సంభవంగా తోచే వాటినీ కూర్చేవాడు కథకుడు సౌందర్యాన్ని, శక్తిని కూడా సాధించేవాడు, ఉత్తమ కథకుడు. వీటి చిత్రణ ఆశయంగా పెట్టుకోడు కథకుడు. అవి అతనికి సిద్ధిస్తాయి 'నాకూ అవి కొంత దొరుకుతాయి' అన్న నమ్మకం పాఠకుడిలో కలిగిననాడు. కథకుడికి లొంగిపోయి. అతనితో, అంత ఎత్తుకి వెళ్ళి- అంతవాడై పోతాడు. ఒక్క పాఠకుడికి అట్లాగైతే తన జీవితం వృథా అనుకోడు కథకుడు

నిజాయితీ, ఉద్వేగమూ-ఈ రెండూ కథకుడి ఆయువుపట్లు ఒకటిగుండె, రెండోది నాడి. ఈ రెండూ ప్రతి రచయితకీ ఆయువు పట్లై, వొక్క కథకుడికి మాత్రమే కాదు.

''కథ-ఏదో ఐదారు పేజీలుంటుంది-అది అల్లడానికి నిజాయతీ కావాలా?'' అంటారేమోనని, దాన్ని ప్రత్యేకంగా కథకుడి విషయంలో పేర్కొంటున్నాను. ఏదున్నా ఏది లేకపోయినా, నిజాయితీ లేకుంటే మాత్రం అతను కథకుడు కాడు నిజాయితీ అంటే అతను నమ్మినదానికీ, రచనలో చూపిన దానికి పరిపూర్ణమైన పొత్తు కుదరడం అనుకుంటాను ఫేషన్ కోసం కొన్ని విషయాలను గురించి-అతనికి అందులో గురిలేక పోయినా-కథని కూర్చడు. అతను తన శరీరంపై ఋజువు చేసుకొన్న సత్యం, సమాజానికి రుచించదని తెలుసుకొన్నప్పుడు, ఆ సత్యాన్ని విసర్జించడు. థామస్ హార్డీ వ్రాసిన వొక నవల అవినీతి ప్రబోధిస్తోందని వొక విమర్శకుడన్నాడు. అందుకు హడలిపోయి. ''నేనింక ఎప్పుడూ వ్రాయను'' అని తీర్మానించుకున్నాడు హార్డీ. ఆ వొక్క విమర్శతో వొక గొప్ప నవలా కారుడు అస్తమించాడంటే. రచయితకి నిజాయితీ ఎంత అవసరమో తెలిసొస్తుంది. తీవ్రమైన నిరసనకి, విమర్శకీ తట్టుకున్న వెంకటచలం నిజాయితీగల కథకుడు.

రచన చేసేటప్పుడు, కథకుడు ప్రదర్శించేది ఉద్వేగం. నిత్య జీవితంలో వొక బాధకి, అనుభవానికి గురైనప్పుడు, ఉద్రేకానికి లొంగిపోయి, ఉద్వేగ స్థితిలో లీనమై జిజ్ఞాస, చైతన్యం గోల్పోతాడు, మిగతా మనుషులకి మల్లె, కథకుడు కూడా. కాని దాన్ని మళ్ళీ స్మరించగలడు కథకుడు. ఆ స్మరణప్పుడు, అంతటి ఉద్రేకం, ఉద్వేగం తిరిగి తెచ్చుకోగలవాడే కథకుడు. ఒక ఫ్రెంచి రచయిత, పాత్ర వ్యాధిని వర్ణిస్తూంటే, ఆ వ్యాధి లక్షణాలన్నీ అతనికి సంక్రమించినట్లు వింటాము మరో కథకుడు తన అవసాన ఘడియలలో తను కథలో సృష్టించిన, వొక డాక్టర్ పాత్రని పిలిపించమన్నాడట చికిత్సకి. ఉద్వేగం అట్లాంటిది. అది వర్ణించలేరు. అన్యాయం జరిగినప్పుడు కథకుడికి కోపం వొస్తుంది; మూర్ఖత్వం పట్ల అసహనం వుంటుంది. కొందరి వైఖరిని నిర్మూలం చెయ్యాలన్న 'కసి' వుంటుంది—వాటి అన్నింటి వెనక, స్రుతి లాగా. జాలి, సానుభూతి, ప్రేమ ఉంటాయి-ఇవన్నీ కలిసి అతని రక్తాన్ని వడిగా ప్రవహింప చేస్తాయి. నరాలకి కీ యిచ్చి బిగిస్తాయి-అదే అతను చేసే ఆఖరు కార్యం, చెప్పే చివరి మాట, అనిపించేటంతటి శక్తి, మనోప్రకర్ష అంతర్యాల పర్యవేక్షణ రేకెత్తుతాయి. వీటి సమ

స్వయమే. ఉద్రేకం. ఒక్క నిట్టూర్పుతో ఆ కధని సమాప్తం చేసి, ఇంక మరణానికి సిద్ధపడేవాడు గొప్ప కధకుడు. నీతి, న్యాయం, చట్టం, గొప్ప, పిన్న,-వీటి పరామర్శ, సంఘర్షణ, అంతటితో సమాప్తం. అవి లేవని కాదు. వాటిని ముంచెత్తి వేసే, మానవత్వం, కెరటాల తుంపరలో ఐక్యమై 'ప్రశాంతం' అనే వొడ్డున, వొళ్లు విరుచుకుని, పరమార్థ చింతనలో పవ్వళించటం నేర్చిన వ్యక్తి కధకుడు.

పక్షి గూడు కట్టాలనుకుంటుంది. దానికోసం కావల్సిన, ఆకు అలము, గడ్డి, పుల్ల,- ఎన్నెన్నో పోగు చేసుకొచ్చి గూడు కడుతుంది. అందులో గ్రుడ్డు పెడుతుంది అను క్షణమూ ఏదో సేకరిస్తూ, సోధిస్తూ, పోగుచేస్తూనే వుంటాడు కధకుడు ఆ కృషికి విరామం లేదు. బోలెడు పోగవుతాయి. అతనిలో ఏదో జరుగుతుంది— బాహ్య జగత్తు అనే గూడు లోకి పారిపోయి కూర్చుంటాడు. అతనూ గ్రుడ్డు పెడతాడు. పెద్ద గాలికి గూడు పడి గ్రుడ్డు పగులుతుంది. మళ్లా మరో కధ వ్రాస్తాడు. అంతె. అది అతని నైజం. తుఫానుకి ఆ చెట్టు కూలుతుంది. మరో చోటుకి పోతాడు. మనుష్యుల్ని కూలనిచెట్లగా భ్రమించి, వారి హృదయాలలోకి చొరబడి వారి ఆనందానికి కృషి చేసే, జీవి కధకుడు.

పిలవని పేరంటం పెట్టని భోజనం

* * *

పిల్ల కాకికేం తెలుసు ఉండేలు దెబ్బ?

* * *

ఎదు పుండు కాకికి నెప్పా?

* * *

దాసరి పాట్లు పెరుమాళ్ల కెరుక

— తెలుగు సాహిత్యం.

గుణపాఠము

— జి. జాషువ

పిట్టలమీద నాకుగల ప్రేముడి, నన్నొక చిట్టి దొంగగా
నెట్టిన చిత్రగాధ, జననీ, వినుపింతు తిరస్కరింపకూ
కొట్టి క్షమింపు మప్పటికి, కొంచెము చీకటిబడ్డ బైట కా
ల్పెట్టగ జంకునట్టి కడు పిన్నవయస్కుడ గ్రామరత్నమా

జనకుడు లేడుపీట, ననుజన్మడు నేనును కన్నతల్లి, భో
జనములు చేసి, యింటి మొగసాలశయించితి మంత నేదియో
తినుటకు దిండిలేని యొక దీన కుటుంబము మా గృహాంబు పం
చను తలదాచుకోదలచి సంజకడన్ జనుదెంచె దీనతన్

ఆ కుటుంబి కొడుకు నాకన్న కొంచెము
లేతవాడు, నోరులేనివాడు
సాకుచుండె నొక్క చక్కని కౌజును
ప్రాణసమత పంజరాననుంచి

పక్షిని జూచి నాకది యవశ్యము కావలెనంచు ఉమ్మరెం
డక్షులమీద రాచుకొని యంబకుజాలి జనింప మందమం
దాక్షరగద్గ దోక్తి వినయంబున గోము నటించివేడితిన్
వక్షము మీద వ్రాలి బహు భంగుల నేడ్చితి సన్నసన్నగన్.

చక్కగనన్నోదారిచి
మక్కువ దీర్పంగ ననుగుమాత మృదువుగా
"రొక్కమున కిత్తురా! మీ
పక్కిని మావా" నికంచు పాంథులనడిగెన్

విత్తమను మాటకించుక
మెత్తంబడి రధ్వగులును, మిధ్యాని ద్రా
యత్తుడయియుండి కథ యా
వత్తును వినిలేచి కొడుకు బావురుమనియెన్

కుదిరిన బేరమున్ జెదరగొట్టిన పాంధుల పిల్లవాని చం
ఫుదమనునంత యాగ్రహము ముమ్మరమై విధిలేక కోపపుం
బదనునణంచు కొంచు తలవాల్చితి పంజరమందు పక్షి కా
ల్గద లినయప్పుడెల్లగదలందొడగెన్ హృదయంబు చింతచే

ఆలోచించితి పక్షికోసర ముపాయాలర్ధ రాత్రంబుదా
కాలో, పాంధకుటుంబమున్ గమన దీర్ఘాయాస భారంబునన్
దూలెన్ గాఢ సుషుప్తి గర్భమున నిందుండంధుడై యస్త కు
త్కీలాగ్రంబున విశ్రమించె పెఱసెక్కెన్ జీకటుల్ గ్రమ్మరన్.

కూసె నడి జాము కోడి, దిగ్గోళకములు
ముమ్మరించిన చీకటి ముసుగు జొచ్చె
పేట, నిశ్శబ్దజలనిధి మాటు మణగె
నప్పటికి నాకు నొక యుపాయంబు తట్టె.

నిసుగును నిద్రబుచ్చి కడు నేర్పున మంచము డిగ్గుమాతకున్
బొసగని నేర్పునన్, వెనుకముందులు సూచుచు శయ్యడిగ్గి, మా
నసమున రైలుబండ్లు పయనంబొనరింప విహంగచౌర్యసా
హసమొనరించితిన్ దనివినందితి రెండవ కోడి కూతతో.

పిట్టను గూటితో నొక వివిక్తతలంబున దాచి యేమిలే
నట్టుల శయ్యపై నొరగి యెవ్వడికీడుతలంచి గుండియల్
దిట్టము జేసి కొంచు, కడతేర్చితినాటి నిశీథ శేషమున్
పిట్టలు గూసెనల్గడల వేకువయయ్యె హరిత్తటంబులన్.

నిద్దురమేల్కొని పాంధులు
ప్రొద్దెక్కెనదనుచు లేచిపోవుచు గుండెల్
గ్రుద్దుకొని వెదకసాగిరి
ముద్దు కవుజు కొఱకు నాల్గు మూలలు వగతో,

నేనున్ గొంచెము సానుభూతి లవముల్ నేత్రంబులంబూనిలో
నానందించుచు వారితోడన విహంగాన్వేష గావించితిన్
దీనుండై విలపించు బాలకుని యార్తిన్ జూచి మాయమ్మయున్
గానీ కాసిడినట్టి దృశ్యమిపుడున్ గండ్లన్ ప్రవర్తించెడిన్

వారు నిరాశ జేసుకొని పైనముగట్టుచు పక్షిపోక ని
ర్ధారణ చేయలేక బహుధాతలపోయుచునుండునంత, నా
నేరము బైటబెట్టుటకు నేర్చినదోయన కూయసాగె, చి
న్నారి విహంగమంబు సదనంబుననుండి కికాకికధ్వనిన్.

తెలవారినట్లు నేనున్
దెలవారిన మోముతోడ ధృతిసెడిభీతిన్
వల వల యేడ్చుచు నల్లన
నిలుచొచ్చితి పక్షిగొంచు నేగిరి పథికుల్.

తల్లి నన్ను బిలిచి దండించి వినిపించె
దొంగతనము వలని దొడ్డనేగి
తల్లి బోధకన్న దట్టంబుగా పక్షి
నేర్పి పోయె నాకు నీతి గీతి.

(నా బాల్యంలో ఒక ఘట్టం) - ('నా కథ' కావ్యం నుండి)

బ్రహ్మణ్యం, కులగోత్రేచ నామసౌన్దర్య జాతయ:

స్థూలదేహ గతా ఏతేహ్యాలిఙ్గస్య నవిద్యతే

(బ్రాహ్మణ్యం. కుల గోత్రాలు, పేరు, అందం. జాతి మున్నగునవి స్థూలదేహానికే కాని ఆత్మకు లేవు).

గ్రామ ప్రజల ఆదర్శ కృషి

అనంతపురం జిల్లా మడకసిర సమితి బ్లాకు. ఎర్రబొమ్మనహల్లి గ్రామ వాస్తవ్యులు ఆరు మైళ్ళ నిడివిగల రోడ్డును శ్రమదానంతో దాదాపు ఒక వారం రోజులలో, యీ షణ్మాత్రమయినా ప్రభుత్వ సహాయం లేకుండా నిర్మించారు. ఈ రోడ్డును 20-3-60 న అనంతపురం జిల్లా కలక్టరు ప్రారంభించారు. ఆయన గ్రామస్థుల అద్భుత కృషిని అభినందిస్తూ, సాంకేతిక సహాయం కాని తదితర సహాయంకాని ప్రభుత్వం చేయగల సర్వ సహాయం వారికి లభించగలదని హామీ యిచ్చారు.

ఎర్రబొమ్మనహల్లి మైసూరు సరిహద్దుకు ఒకటి ఒకటిన్నర మైళ్ళ దూరంలో గల ఒక చిన్న గ్రామం. ఇది మారుమూల ఉన్నందున దీనిని చేరడం చాలా కష్టం. ఇప్పుడు యిది రోడ్ల ద్వారా బ్లాకు ముఖ్య కార్యస్థానంతోనే కాక దాని శివార్లు కె. పాలయం, కొడిహల్లి, జిల్లేడుగుంట. పట్టికుంట. బుడియపాలయాలలో కూడా కలుపబడింది. శ్రమదానోద్యమంలో యీ గ్రామాలకు చెందిన వారు దాదాపు వెయ్యి మంది పాల్గొని రోడ్లనేకాక మురుగు కాల్వలను కూడా నిర్మించుకున్నారు. ఇందులో స్త్రీలు. పిల్లలు సైతం పాల్గొన్నారు. ఈ పని విలువ 6 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేయబడింది.

కె. పాలయం నుంచి కొడిహల్లికి రోడ్డు వేయడానికి మధ్యలో ఒక యింటి స్థలం అడ్డు వచ్చినది, అది కె. పాలయం వాస్తవ్యురాలు సుబ్బమ్మ అనే వితంతువుంది. "తోటి మానవులకు సేవ చేసినవారికి భగవంతుడు తోడ్పడుతాడు." అంటూ ఆమె తన యింటి స్థలాన్ని రోడ్డు నిర్మాణానికి యిచ్చివేసింది. ఆమె పేదదయినా యీ త్యాగానికి యెంత మాత్రం వెనుకాడలేదు. ఈ రోడ్డు నిర్మాణానికై పెక్కురు తమ పట్టా భూములను కూడా సంతోషంతో యిచ్చారు.

ఎర్రబొమ్మనహల్లి యిప్పుడు వివిధ అభివృద్ధి కార్యకలాపాలతో సందడిగా ఉంది. పెక్కు యితర ఆధునిక సౌకర్యాలతోపాటు దానికి ఒక పాఠశాల, ప్రసూతి కేంద్రం కమ్యూనిటీ రేడియో సెట్టు, మంచినీటి బావులు, ఒక సహకార సంఘం ఉన్నాయి ఈ సహకార సంఘం దాదాపు గ్రామస్థుల అవసరాలన్నిటిని తీరుస్తుంది.

గ్రామస్థుల సత్కృషికి ప్రశంసా చిహ్నంగా కె. పాలయం వర్గంలోని కొడిహల్లిలో ఒక ప్రాథమిక పాఠశాలను తెరచుటకు సమితి నిర్ణయించినదని యీ సందర్భంలో ఏర్పాటయిన గ్రామ నాయకుల శిక్షణా శిబిరంలో మాట్లాడుతూ సమితి అధ్యక్షులు శ్రీ వై. సి. తిమ్మారెడ్డి ప్రకటించారు. శ్రమదానోద్యమం విజయానికి కారణభూతులయిన శ్రీ వై. పి. రంగారెడ్డికి ఒక యినుప నాగలి ప్రత్యేక బహుమతిని కూడా ఆయన ప్రకటించారు. శ్రమదానంలో పాల్గొన్న దాదాపు 50 మందికి పారలు వగైరా శ్రమదాన పరికరాలు బహుమతులు యివ్వబడినవి.

తాము స్వయంగా రోడ్లు నిర్మించుకున్నారు కనుక తమ గ్రామానికి బస్సు సర్వీసును యేర్పాటు చేయమని యీ గ్రామస్థులు కోరారు.

—:0:—

ఆదిలాబాదు జిల్లా జలపాతాల నుంచి విద్యుచ్ఛక్తి

ఆదిలాబాదు జిల్లాలోని కుంటాల జలపాతం నుంచి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటానికై రెండు ఆనకట్టల నిర్మాణం తలపెట్టబడింది. ఇందువల్ల కడెం జలాశయానికి యెడతెగకుండా నీటి సరఫరా కూడ జరుగుతుంది. ఇక్కడ ఉత్పత్తి అయిన విద్యుత్తు నిర్మల్, బోత్, ఉట్నూరు, ఆదిలాబాదు, అసిఫాబాదు, కాగజ్‌నగరాలకు సరఫరా చేయబడుతుంది.

ఈ రెండు ఆనకట్టలలోను ఒకటి కడెం నదిపై కుంటాల జలపాతానికి పైన కుంటాల గ్రామం సమీపంలోనూ, రెండవది గుండివాగు (కడెం నది ఉపనది) పై అది నదిలో కలిసే ప్రదేశానికి వాదాపు 4 మైళ్ల యెగువనా నిర్మించబడతాయి. ఈ స్థలం ఆదిలాబాదు జిల్లాలో హైదరాబాదు-నాగపూరు రోడ్డుపై గల నెరగొండ గ్రామానికి 4 మైళ్ల అవల వున్నది.

కుంటాలవద్ద ప్రధాన జలపాతం 150 అ. ఇది కుంటాల గ్రామానికి మూడు మైళ్ల దిగువన ఉంది. ఇది ఇక్కడగల సోమన్న స్వామి పేర సోమగుండం జలపాతమని వ్యవహరించ బడుతుంది. కాబట్టి దీనికి సోమేశ్వరం ప్రాజెక్టు అని పేరు పెటాలని సంకల్పం.

ఈ ప్రాజెక్టు ఆమోంబాపతుపనులకు 180 లక్షలు కాగలవని అంచనా. ఇది నిరంతరాయంగా 3,380 కె.వా. శక్తిని, 60 శాతం లోడ్‌ఫాక్టర్ చొప్పున 5,630 కె.వా.ను ఉత్పత్తి చేస్తుంది.

ఈ పథకం వల్ల అదనపు ఖర్చు లేకుండా కడెం ప్రాజెక్టు క్రింద గల 6,500 యెకరాలకు తాబీ పంటకు నీరు కూడా లభిస్తుంది. కడెం జలాశయం వరదలను కూడా యిది నిరోధిస్తుంది. చౌకగా లభించే విద్యుచ్ఛక్తి చిన్న పరిశ్రమలను ప్రోత్సహించ గలదు.

ఇది తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో చేపట్టబడవచ్చు.

ఇదే జిల్లాలో గల పోచెరం జలపాతాన్ని గూడా విద్యుచ్ఛక్తికి వినియోగించాలని సంకల్పించబడింది.

గవామనేక వర్ణానాం క్షీరస్యాప్యేక వర్ణతా,

క్షీరవ త్పశ్యతే జ్ఞానం లింగినస్తు గవాం యథా.

(ఆవు ఏ రంగుదైనా పాలు తెల్లగా ఉన్నట్లే ప్రపంచంలో జీవులు ఏవి అయినా జ్ఞానం ఒక్కటే)

ఆంధ్ర వచన పరిణామము

— బొడ్డపాటి కుటుంబ రాయశర్మ

ఆంధ్ర దేశమున యావదాంధ్రులు మాటాడు భాషకు ఆంధ్రమని వ్యవహారము. దీనికి తెలుఁగు, తెనుఁగు నని కూడ నామాంతరములు. రాష్ట్రేతరాంధ్రులతోఁ గలిపి దీనిని మాటాడు వారి సంఖ్య సుమారు మూఁడు కోట్ల ముప్పది లక్షలు. ఆధునిక భారత దేశమున మన వ్యవహార బాహుళ్యమును బట్టి మనభాషకు రెండవ స్థానమున్నది. కవిత్రయాది మహా కవిధీరులకు నెలవగునాఁటి నుండి, నవ్య కవులకు నెలవగు నేఁటి వఱకు, సృష్టింపబడిన వివిధ విద్యా ప్రక్రియలు గల శాస్త్ర కళాపరమైన మహోదార విజ్ఞానము మనకుఁ గలదు. అనాదియు నిరవధియు నైన కాలము నందు విపులమైన యిట్టి మన యాంధ్ర భాషా ప్రపంచమెట్లు పరిణతి నొందినదియు, నిక ముందు నొందవలసినదియుఁ గూడ నించుక పరిశీలించుట యెంతయు నావశ్యకము.

ఒకవ్యక్తి తన మనోగతమైనభావము నొరులకు వెల్లడించునపుడు సర్వ సాధారణముగఁ బలికెడి వాక్యము నక్షర రూపములో వ్రాసినయెడల నప్పుడది వచనమగుచున్నది. విజ్ఞుల వాగ్వ్యాపారమే వచనరచనకు మూలాధారము. శబ్ద స్వరూపము, శబ్ద లక్షణము (Parsing), వాక్యలక్షణము (Analysis), వాక్య సంయోజనము (Syntax), ఉక్తి వైచిత్ర్యము జాత్యము మున్నగునవన్నియు వాగ్వ్యాపారమున కనుగుణముగ స్వతోరమణీయ భంగిలో నుండుటయే వచన రచనకు పరిపాటి. ఛందోబద్ధ వచనము వఱెఁగాక, సర్వులకు సుసాధ్యము, సువేద్యము, సుబోధ్యము, సుస్వాధ్యము నగుటచే వచనము పటు జాతీయములగు సమస్త రచనలయందును నిత్యోపయోగితఁ గలది; యపరిమిత ప్రయోజనమునుగూడ సాధించునది. సూటిగ హాటాహాటిగ గుండెల లోఁతులదాఁకి నట్లు నాటు కొలుపు నోటిమాటకు అక్షర రూప ప్రతికృతియని వచనమును నిర్వచింపఁగలము.

భావావేగము వలనఁ గల్గునది పద్యము, ఆ యుద్వేగమును బరిశీలించుటకుఁ దగినది వచనము. కావున నావేశము వలనఁ గలుగు దాని గుణాగుణ నిర్ణయమును వచనమాలోచనము వలనఁ జేయుచున్నది. ప్రధానముగనొకటి కారయిత్రి ప్రతిభా జనితము; రెండవది భావయిత్రి ప్రతిభా జనితము. ఇందుచే పద్యము పాదఁ జూపిన యెన్నాళ్ళకో గాని, వచనము తలచూపదు. ఆంధ్ర సాహిత్యములో నీ వచనరచనము తొల్లిఁటి నుండి యెట్లుండెనో, యది యొక సాహిత్య ప్రక్రియగా నెప్పుడెప్పు డేయే విధములఁ బరిణమించెనో, పరామర్శించుటయే ప్రకృతార్థము.

కావున దీని వికాసము నీ క్రింది దశావిశేషములుగ సౌకర్యార్థమై విభజించి యుగముల పేరిట వీనినను శీలింతము.

క్రీస్తు పూర్వ యుగము

ఆంధ్ర శాతవాహను లనఁబడెడి శాతకర్ణి రాజు లాంధ్ర దేశమును క్రీ. పూ. 234 మొదలుకొని క్రీ. శ. 207 వఱకుఁ బరిపాలించిరి. వారి శాసనములు, గ్రంథములు, దైనిక వ్యవహారమును గూడ, సంస్కృత ప్రాకృతాభిమానములనే ధ్రువపఱచుచున్నవి. అందుచే క్రీస్తునకుఁ బూర్వమగు నీయుగమునందుఁ దెలుగుఁ భాషయున్నచో, దానికి వచన రూపము నెచ్చటనేనియున్నచో, వాని స్వభావ స్వరూపము లెట్లుండెనో, వానిని నూహించుట దుస్సాధ్యము.

శాసన పూర్వయుగము (క్రీ. శ. 1–600)

కొన్ని యాధారములను బట్టి క్రీ. శ. ప్రథమ శతాబ్ది

నుండియుఁ దెనుగునకుఁ బూర్వరూపమైన యొకానొక భాష యుండఁదగుననవచ్చును. కాని యాభాష, శాసనముల రూపముఁ దాల్పలేదు. నాఁడంతయు సంస్కృత ప్రాకృతములకే ప్రాధాన్యము. శాసన యుగము నాఁటికి హఠాత్తుగఁ బుట్టియుండఁ జాలదుగాన నాంధ్రము, మనకుఁ దెలియఁ బడరాని యేదో యొక రూపమున మాత్రము ఉనికి నొంది యుండవలెను. అట్టి తెఁలుగు 'గాసట బీసట'* యని వర్ణింపఁబడెనో, 'కాసట బీసట** యని వర్ణింపఁబడెనో మనకు నేఁటికిఁగూడ బోధ పడకున్నది.

అది యానాఁటి కింషద్వ్యత్యాసము గల ద్రావిడ భాషలలో నొక్కటియై యుండునన్న వాదము నేఁడు సర్వేసర్వత్రాంగీకృతము. ఈ సిద్ధాంతాను గుణముగ నాఁటి యాంధ్రము ప్రాచీన తమిళ కర్ణాటాది భాషలతోఁ గించిత్తులరూప యోగ్యతఁ గల్గియుండవలెనని యూహింపఁ బడుచున్నది. ఆంధ్రమునకుఁ బూర్వరూపమునఁ దగు నీ భాషలో శాసనములు లేవు. ఏవేని సందిగ్ధములైనవి యొండు రెండున్నను నవి యీ రెండవ యుగము తుది భాగము నాఁటివి; సుమారు మూఁడవ యుగము తొల్లిఁట నున్నవన్నమాట.

శాసనయుగము (క్రీ. శ. 600–1000)

ఈ యుగమునందుఁ దెలుఁగునకు శాసనస్థమగుట కధికారము లభించె ననియు, నానాఁటికి దానికి రాజాదరణ మబ్బినదనియుఁ జెప్పనొప్పును. ఈ భాష వాదరించిన గౌరవము తూర్పు చాళుక్య వంశరాజులకుఁ దక్కినది అందును సత్యాశ్రయ శ్రీ పులకేశి ప్రతిగ యిఁదు మూలమునఁ జిరస్థాయిఁగన్నది.

ఇప్పటికి మనకు లభించిన తెనుగు శాసనములలో నతి ప్రాచీనము లనఁదగినవి, క్రీ. శ. యాఱవ శతాబ్దివి. అది మొదలుగా నన్నయ కాలము వఱకుఁగల శాసనముల నాధారము జేసికొని తెలుఁగు భాషా స్వరూపమును, వచన రచనా విధానమును నిరూపింప వీలున్నని, ఈ శాసన గత వాక్యములను బట్టి క్రీ శ. ఆఱవ యేడవ శతాబ్దులలోఁ దెలుగు వచన మింకను తమిళ కన్నడ భాషలనుండి బాగుగ విడిపడలేదని గోచరింపఁ గలదు.

అనగాఁ బ్రాఙ్నన్నయ యుగమునందలి యాంధ్ర భాషలో వచన ప్రకారము కేవలము ప్రాథమిక దశలో నున్నదని పించును. ఐనను భావమును గ్రహించుటకుఁ గావలసిన ప్రక్రియ యానాఁటి వచనములలో లేకపోలేదు. క్రీ. శ. 9వ శతాబ్ది నాఁటికి వాక్యముల ఘటన తీర్చినట్లుండి. ప్రస్ఫోటనము కాఁజొచ్చెను. దీర్ఘ వచనములతోఁ తెనుఁగు భాష వేవేగ స్వతంత్ర మార్గమునఁ బురోగమించినది తెలుఁగు నేలలో నలుచెఱుగులఁ గనఁబడిన నన్నయ నాఁటి కించుక పూర్వపు శాసనములఁ బరిశీలించి నట్టి కీ॥ శే॥ జయంతి రామయ్య పంతులు కీ॥ శే॥ గిడుగు రామమూర్తి పంతులు మున్నగు పరిశోధకులు పలువురు. తెలుఁగు భాష యానాఁ డెచ్చటఁ జూచిన నేక రూప ధారిణియై యున్నదని శ్లాఘించిరి. ఆ శాసనముల భాషకు, నాంధ్ర మహాభారత భాషకును వ్యత్యాసము లేదని కూడ వారు పక్కాణించిరి.

చంపూయుగము (క్రీ.శ. 1000 రమారమి 1862)

కాని ప్రాఙ్నన్నయ కాలము నాఁటి శాసనములు వచన శైలిలో నుండగా, నన్నయ భారతములోని వచనము పద్య కావ్య శైలిలో నున్నది. అనఁగా నన్నయ భారత వచనము కేవల వచనము గాక గద్యస్థాయి నందుకొనెను. దీనికి హేతువులున్నవి. ఇప్పటికి సంస్కృతము నందే గాక, కొన్ని దేశ భాషలలో సైతము చంపూ పద్ధతి "హృద్య రచన'' మను పేరిటఁ బ్రసిద్ధి కెక్కినది. గద్య పద్యమయమైన యీ చంపూ విధానము నన్నయ భారతాను వాదమునకుఁ జాల ననుకూలించెను. అందుచే నతడు ఛందోబద్ధము కాని పద్యరీతిలో నడచు వచనమగు గద్యను చేఁబట్టినాఁడు. ఛందోమయి కాకపోవుట యొక్కటే లక్షణము గాని, కడమ లక్షణము లన్నియు గద్య కృతికిని, పద్య కృతికిని సర్వ సాధారణము గాఁజొచ్చెను. ఇట్టి గద్యమును గూడ నన్న

* ఆంధ్ర మహాభారతము. (వావిళ్ళ)
** ఒక ప్రాచీన కవి.

యాదులు 'వ' వచనమని వ్యవహరించుట వలననే యనంతామాత్యుడు తన ఛందోదర్పణమున 'గద్యమది దాఁదెనుఁగు కృతుల వచన మనఁగ దీపించుఁగడున్''- అని యన్వయించినాఁడు.

ఇట్లు పద్య విద్యతోఁబాటు గద్య విద్యకును నన్నయాద్యుఁడుఁ కాగా, నానాటికి వచన మనఁబడు దానికిని గద్య మనఁబడు దానికిని నగాధమగు భేద మేర్పడజొచ్చెను. నన్నయ కథారంభమున గద్య; వృత్తాంత సంగ్రహమప్పుడు గద్య; కథా శరీర సంకోచ మప్పుడు గద్య; సంభాషణ, వాదోపవాదము, నుపదేశము, నుపన్యాసము, వర్ణన మున్నగు సందర్భములలో గద్య; యాశ్వాసారంభమున నాశ్వాసాంతమునను గూడ గద్య; యిట్లు నానాప్రకారముల రసవంతమగు గద్యమును వ్రాసి చంపూకావ్యములో దానికిఁ బద్యముతో సమానమైన గౌరవ ప్రతిపత్తులు గల్పించినాఁడు. అప్పటితో చంపువు సార్థకమైనది.

తొలుత 'నిర్వచన' దీక్షఁ గొన్న తిక్కనార్యుడు గూడ భారత రచనము నాఁటికి, జిగి బిగువులుగల యలఁతి యలఁతి పదువులతోడి గద్యము వైపునకే మ్రొగ్గెను. కాని యతని గద్య, సహజ సుందరమగు నుడికారమును గోల్పోవక పోవుటచే హృదయాహ్లాదకరము.

ఎఱ్ఱన గద్య ప్రౌఢము, వర్ణనాత్మకము; అందొకచో సంస్కృత పదముల పాలు మిక్కుటము; వేఱొకచోఁ దెనుఁగు పదముల పాలు హెక్కుటము నృసింహ పురాణములోని 'స్తంభోద్భవ వచన' మనునితని విచిత్ర రచన ముత్కళికాప్రాయము "వృత్తగంధి, చూర్ణగంధి" మున్నగు నట్టి గద్య రీతులకెల్ల నన్నయయే శ్రీకారము చుట్టినాఁడు.

నాచన సోమనాథుని గద్య లుద్ధతములైనవి; ప్రౌఢ సంస్కృత భూయిష్ఠములు. నత్యుద్ధతార్థ సందర్భము గల పద్యముల వలెనే ప్రాముఖ్యముగ నాదభటీ వృత్తిలో సాగునవి; నానాలంకార శోభితములు; సుదీర్ఘములును.

శ్రీనాథునివి సోమునివాని యంతటి ప్రౌఢములు గావు; నాతి దీర్ఘములు ఒక్కొకప్పు డాధ్యాత్మికాది విషయబోధలో కడు కుఱుచలు కూడ.

పోతన దుర్గ్రాహ్యమైన యాధ్యాత్మికాది విద్యాబోధన వేళలలోఁ గూడ దీర్ఘ గద్యముల రచించును

ఇఁక ప్రబంధ యుగ గద్యములు పద్యమునే సులభమనిపించినవి.

'వచనములు, విన్నపములు' ననుపేర క్రీ.శ. 15. 16వ శతాబ్దులలోఁ గొన్ని స్తోత్రములు భక్తులచేఁ గూర్పఁబడినవి. ఇవి రాగతాళ యుక్తముగఁ బాడుటకు ననుకూలములైన పాటల వంటివి.

చంపువులతోను స్తోత్రములలోను, వచనమును పేరిట గద్యమిట్లొక వైపున విజృంభించు చుండఁగా, గావ్యేతరములైన ఛందో వ్యాకరణాది పద్య కృతులయందు 'వివరణము, తెలివిడి, యవతారిక' యన్నగు పేళ్ళతో వచనము మన వచన నిర్వచనానుసారముగ నింకొక వైపున వ్యావహారిక భాషలో విజృంభించుచునే యున్నది. బాల సరస్వతీయము మొదలుకొని, క్రీ. శ. 1860 వఱకు ముద్రితములైన గ్రంథముల యథామాతృకములైన తాళ పత్రముల నుదాహరించుచు, కీ॥ శే॥ గిడుగు రామమూర్తి పంతులుగారు పై యంశమును బెక్కుమారులు స్పష్టీకరించిరి. అప్పకవీయము పీఠిక (వావిళ్ళ-1924)లో నీ విషయమంతయు సువిదితము. శాస్త్ర గ్రంథములను, వచనములను వ్రాయునపుడు వ్యావహారికము నందు వ్రాయుటయే సంప్రదాయమని వారు స్థిరీకరించినారు నేఁటి గ్రంథ పరిష్కర్తలట్టి వానిని గ్రాంథికాంధము లోనికి బరివర్తించిరని శ్రీ గిడుగు సీతాపతి గారును సహస్రాధిక ప్రమాణములతో నిర్ధరించిరి.

గద్య స్థాయి నందుకొనని వచనము చాళుక్యుల కాలమునఁగాని, కాకతీయుల కాలమునఁగాని, యెట్లుండెనో యాకళించుకొనుటకుఁ దిరిగి శాసనములే యాధార భూతములు. వ్యావహారికమైన వచనములో వ్రాయఁబడిన పై కాలపు గ్రంథము లేవియు నుపలభ్యములు కావు. మనకుఁ దెలిసినంతలో నిప్పటి వఱకు లభించిన వానియందు బహు ప్రాచీనమైన వచన గ్రంథము, పదునైదవ శతాబ్ది పూర్వార్థము దనఁదగు "ఏకామ్ర నాథుని ప్రతాప చరిత్ర". కాకతీయుల కాలము నాటి చారిత్రక గ్రంథమిది. ఇందలి వచన రచనము సమకాలీన వచన శాసనముల యందలి వ్యావహారిక భాషతో సంవదించుచుండుట గమనార్హము. బాల

శరస్వతి కాలము నుండియు, నీ వ్యావహారిక భాషా వినియోగ సంప్రదాయమే సార్వత్రికమై ఛందో వ్యాకరణాలంకారాది గ్రంథముల యందవలంబింపఁబడెను.

అంతేగాదు "రాయవాచకము" (క్రీ శ. 16వ శతాబ్ది), 'కర్నాట రాజవృత్తాంతము' (రాక్షసి-తంగడి-లేక-తలికోట యుద్ధానంత వృత్తాంత చిత్రణము), "తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర" మొదలైన పెక్కు చారిత్రక గ్రంథములు గూడ నాఁటి వచన రచనా స్వరూప నిర్ణాయకములగుచున్నవి. తెలుఁగులో విస్తారముగు తత్త్వశాస్త్ర, ధర్మశాస్త్ర జ్యోతిష, సిద్ధాంత, వైద్య, భూగోళ, భరత శాస్త్రాదిక గ్రంథ జాలము వ్యావహారిక వచనమునఁగలదు. ఇందుకు హేతువులు శ్రవణ శ్రావణ, పఠన పాఠన సౌలభ్యములే యని కొందఱవాదము. వ్యావహారికమునకు సరిగా నా సౌలభ్యములే లేవనియు, నట్టి గ్రంథములు శాశ్వతముగ నిలువఁ జాలవనియుఁ దద్వ్యతిరేక పక్షమువారి వాదము. ఇందలి యదార్థా యదార్థములు నిర్ణయించుట యెంతకష్టమో యిచట యిచ్చుట నంత యప్రస్తుతము.

ఆంధ్ర దేశమునందాంగ్లేయ విద్య ప్రారంభమగుటతో నాధునిక కథా వాఙ్మయము గూడ నవతరించినది. *క్రీ.శ. 1811 లో నింగ్లీషు నందుఁ బ్రకటితమైన "చార్ దర్వేషు" కథలను, లోక సంగ్రహార్థము విశాఖ పట్టణ వాసి కీ॥శే॥ గోదే నారాయణ గజపతినాయనిగారు, ఎఱ్ఱమిల్లి మల్లికార్జునుఁడనెడి బ్రాహ్మణునిచే వ్యావహారిక వచనములోనికి నాంధ్రీకరింపఁజేసిరి.** దేశీయ భాషా చమత్కారము బోధపడి, సులభముగ నుండునని "జాతీయ రసము"తో నీ తెనుఁగు సేఁతకుఁ బూనుకొని నట్లా గ్రంథ పీఠికలో తత్కర్త తన యాశయము వివరించినాఁడు.

క్రీ.శ. 1874 లో "హంస వింశతి" కథలు, జూన్ 1879 లో 'విక్రమార్కుని కథలు', సెప్టెంబర్ 1874 లో 'పంచతంత్రము'ను కీ.శే. రావిపాటి గురుమూర్తిశాస్త్రిగారు వ్రాసినారు. అట్లే "కాంభోజ రాజు కథలు", మర్యాద రామన్న కథలు, తాతాచార్యుల కథలు, పరమానంద శిష్య కథ (11-1-1875) తెనాలి రామకృష్ణుని కథలు (30-10-1878) 'శుకసప్తతి కథలు' (15-7-1879) బేతాళ పంచవింశతి', (సెప్టెంబరు 1880) 'పలుకని పద్మాక్షి' కథలు, మున్నైనవి యెన్నో గ్రంథము లెన్నెన్ని పర్యాయములో ముద్రితములై కథా సాహిత్య సంవృద్ధికిఁ దోడ్పడినవి.

క్రీ.శ. 1820 లో చెన్నపట్టణము నందు 'ఉపయుక్త గ్రంథకరణ దేశా భాష సభ' యొకటి యేర్పడినది. అది పాఠ్యములుగా నిర్ణయించిన బహు గ్రంథములను, కీ॥శే॥ పుదూరి సీతారామశాస్త్రిగారి 'పెద్దబాలశిక్ష' యు, 'మహాపురుషుల జీవితములు', 'ఇంగ్లాండు దేశచరిత్ర,' 'భూగోళము,' మున్నగు నెన్నియో బడిపిల్లల పుస్తకములను, "వైయాకరణము రామానుజాచార్యుల" వారితోఁగలిసి చిన్నయసూరిగారు పరిష్కరించిన యాంధ్రభారతములోని యాది

* (A) కొక్కొండ వేంకట రత్నము—విగ్రహ తంత్రము—ఫిబ్రవరి 1872.

(B) విక్రమార్క చరిత్ర—శ్రీభారతీయ నిలయం ప్రెస్—Published by టి. రాఘవులు నాయుఁడు—పుటలు 84—ప్రథమ ముద్రణము—1-10-1872,—వెల 0-1-6- A re-print of Vikrama Tales. Written in readable Telugu, by a writer, whose name is not exactly known.

(C) రేచుక్క పగటి చుక్క కథ-గురుమూర్తి పంతులు-జూన్ 1873-పుటలు 44-నాల్గవ ఆవృత్తి వెల 0-2-0 A prose book on the strange adventures of a father and son, who lived by highway robbery.

** పుటలు 136- చతుర్థా వృత్తి-వెల ఆఱణాలు-జూన్ 1887 - శైవ సిద్ధాంత ప్రెస్. మదరాసు- Printer. A Muttaiah - A Telugu version of the Mussalman Tale of four fakirs.

పర్వము నందలి పద్యములకు వచన వివరణమును గూడ, వ్యావహారిక భాష యందే గలవు.

ఇందుచే రమారమి యెనిమిది శతాబ్దులు గల యీ యుగములో నాంధ్ర భాషయందు గద్యమును వచనమును గూడ కుడి యెడమలుగ యథోచితములై వెలసిన వన వచ్చును. ఒకదానిది నన్నయ సంప్రదాయము. వేరొక దానిది శాసనముల సంప్రదాయము.

చిన్నయ–కందుకూరి యుగము

క్రీ.శ. 1862–1910

పరిస్థితు లిట్లుండగా, నాధుని కాంధ్ర వాఙ్మయ వికాసమునకుఁదోడ్పడిన సి.పి. బ్రౌన్ దొరతో సాటి వాఁడైన నన్నయసూరి గ్రాంధికమగు గద్యము దెస నించుక మొగ్గు చూపినాడు. ఇందుకు హేతువులు లేకపోలేదు. క్రీ. శ. 1854 లో విశ్వవిద్యాలయముల చట్టము నామోదించుచు గ్రమముగ నాఁటి ప్రభుత్వము, కలకత్తా బొంబాయిలతోఁ బాటు మదరాసు నందుఁగూడ నొక విశ్వవిద్యాలయమును నెలకొల్పెను. చిన్నయసూరి యా ప్రభుత్వ కళాశాలలోఁ బ్రధాన పండితుఁడు. దీనికిఁదోఁడాయన 'యుప యుక్త గ్రంథకరణ దేశ భాషా సభ' కధ్యక్షుడు. ఇట్టి వనేక యోగ్యతలను బట్టి మద్రాసులో నాయనకుఁ బలుకుబడి.

నాఁడు పర ప్రభుత్వ పరిపాలన మందుఁ గళాశాలా తరగతులలో నాంధ్ర భాషా ప్రమాణము తరుగఁజొచ్చినది. సూరి స్వయముగ వాడుక వచనములో నితః పూర్వము గ్రంథ రచన సాగించిన వాఁడే: కాని, యుద్యోగ ధర్మము విద్యా ప్రమాణముల రక్షణము, మున్నగు కారణము లాయనచే 'సీతి చంద్రిక'ను గ్రాంధిక గద్యములో వ్రాయించినవి. దీనికిఁదోడు తమిళ పరిసరములలో నతని పుట్టుక; చెన్నపట్టణమున విద్యాభ్యాసము, నుద్యోగమును; మదరాసు తెలుగు నందు బంధుమిత్ర వర్గముతో నిత్యవ్యవహారము. ఇట్లు జాతీయమైన తెలుఁగు నుడికారమునకు దూరస్థుడగుటచే నాతనికి గ్రాంధిక గద్యరచనమే సులభతరమనిపించియు నుండవచ్చుననుట మూఁడవ కారణము. ఈ నూతన రచనా విధానము నెడ వ్యతిరేక భావము వ్యక్త పరచిన వారి సంఖ్య కంటె, నానుకూల్యము వ్యక్తపరచిన పండితుల సంఖ్యయే యధికమగుట వాల్గవ హేతువు.

అభిమానుల యభినందన పరంపరలచేఁ బ్రోత్సాహము నొంది తన పలుకుబడి చెల్లుబడి యగుచుండఁగా, చిన్నయ క్రొత్త పుంతఁ ద్రొక్కినాఁడు. ఆదారినే పలువురు నడచిరి. ఈ పనిని చిన్నయ సులభముగ సాధింపలేదు. గిట్టినవారటు నన్నయ తరువాత, నిటు చిన్నయయే యనిరి. గిట్టని వారిలో నతని పేరు చిన్న యసూరియని పదచ్ఛేదము చేసిన వారు కొందరు, "చిత్" అని సంస్కృత ధోరణిలో విపరీతార్థ కల్పనము చేసినవారు మరి కొందరు ఏమైన నేమి?- చిన్నయ దానాఁడొక యెదురీఁత. అతని యభిరుచి యట్టిది. దానిలోఁ దప్పేమున్నది? కాని లోకము గతానుగతికము. చిన్నయ పెట్టిన యొరవడియే యెల్లరు దిద్దుకొనిరి.

పోనిమ్ము: ఆ గ్రాంధిక గద్యమైనను దక్షిణాంధ్ర వాఙ్మయములోని వచన శాఖ నెలకొల్పిన సరళ రచన గాదు. ఇది జటిలము. దీనితో వ్యావహారిక వచనరచనము కొంత కుంటు వడినది. నోటి మాటకుఁ జేతివ్రాతకు నుండ వలసిన దగ్గర సంబంధము విచ్ఛిన్నమై పోయినది. భాషకు జీవకళను సమకూర్చు నుడికారము సొంపు సన్నగిల్లెను పెక్కు భాషా యుద్ధములు గూడ రేగినవి అటు జయంతి వారు; ఇటు గిడుగువారు. ఒక్కరని యేమి? ఊరూరనీ వివాదములే! చిన్నయసూరి రేకము రామానుజసూరి, కరాలపాటి రంగయ్య, నిశ్చింత తేవప్పెరుమాళ్ళయ్య ప్రభృతి దాక్షిణాత్యాంధ్ర పండితుఁలొట్టు పెట్టుకొన్నట్లు, వ్యావహారిక వచనముపై కత్తి గట్టిరి. తమరివే గాక, పూర్వులవియు వ్యావహారిక రచనలుంటే దొరికినచో, వానికి గ్రాంధికీకరణము చేసి ప్రకటింపఁ గల కీలకమైన యుద్యోగ స్థానములను సంయుక్త మదరాసు రాష్ట్ర ప్రభుత్వ మందప్పుడు వారాక్రమించి యుండిరి.

రావిపాటి గురుమూర్తి శాస్త్రి మొదలైన వారనేకులు తమ వ్యావహారిక కృతులను బునర్ముద్రణములో గ్రాంధికములుగా నచ్చొత్తించిరి. కందుకూరివీరేశలింగము పంతులు వంటి సంఘ సంస్కర్తలును గ్రాంధికమునే చేఁబట్టిరి. పాశ్చాత్య ప్రభుత్వ ప్రభావము వలనఁ గల్గిన విజ్ఞాన లేశ

మేదేని యున్నచో! నా కొలఁది పాటియు సూటిగ జన బాహుళ్యమున కందుబాటులోనికి రాకుండ నీ గ్రాంథిక భాషా కాఠిన్యము వచ్చి పడినదని యా దినములలో గగ్గోలు పుట్టినది.

ఇట్లు వ్యావహారికవాదము, సుమారు నలుబది యేండ్లు సంఘముతోఁ బోరాడె ననవచ్చును. అది కొంతగ ఫలించినది. క్రమక్రమముగ వ్యవహారికము, గ్రాంథికముతోఁ బాటు సమానస్థానమును సంపాదించు కొన్నది.

నవ్యయుగము (క్రీ. శ. 1910–60)

చిన్నయము, కందుకూరి వారును గూడ నవ్యతనే కోరిరి. కాని, వారి నవ్యత, ప్రామాణిక గద్యము నాధారముగఁ జేసికొన్నది. గిడగు వారును, గురుజాడ వారును గోరినట్టి నవ్యత, వ్యావహారిక వచనము నాధారముగాఁ జేసికొన్నది. మొదటి పక్షము వారు, తమ నవ్యతకు భాషా నిర్దోషత్వమును జీవాతువందురు. రెండవ పక్షము వారు, తమ నవ్యతకు సజీవత్వమును జీవ గఱ్ఱయందురు. గిడుగు రామమూర్తి పంతులుగారును, వారి పుత్త్రులు డా॥ సీతాపతిగారును, ప్రతిష్ఠించిన పతాకమునకు క్రీ. శ. 1910 ప్రాంతములో గురుజాడ అప్పరావు పంతులుగారు ఎందనోత్పపము సల్పి, దాని యశోవ్యాప్తికి దీక్షాకంకణులైరి.

భారత స్వాతంత్ర్యోద్యమము, నాంధ్రోద్యమ మున్నగు రాజకీయ పరిస్థితుల వలనను, మద్యపాన నిషేధము హరిజనోద్ధరణాది సాంఘిక సంస్కరణముల వలనను, ప్రజలలో వార్తలకై యొక తహతహయు నూత్న చైతన్యము నేర్పడినవి. వారి పత్త్రికలు వెలసినవి జిజ్ఞాసువుల కవి తృష్ణఁ దీర్పలేదు. పిమ్మట దిన పత్రికాదులు గూడ నెల కొన్నవి. వానితోఁ బాటు కథా సాహిత్యమును బెరుగఁ జొచ్చెను.

ఇంతలో స్వతంత్ర భారతావతరణము జరిగినది. చెంగు చెంగున నురక లెత్తుచు నవ్య సాహిత్యములో వ్యావహారిక వచనము ముందుకు దుముకఁ జొచ్చినది ప్రత్యేకముగఁ గథా వాఙ్మయములోనిది పొంగులెత్తెను. ఇది బలువు కాదు; సాహిత్యమున కువాఁపువంటిది. ఈ రచన నాల్గువాళ్లు మన్నదు–అను వారునున్నారు. ఆ నిర్ణయము కాలమే చేయఁగలదు.

క్రమముగఁ బ్రత్యేకాంధ్ర రాష్ట్రము, "నాంధ్ర ప్రదేశ"ము గూడ నేర్పడినవి. కేవలము పత్రికలలోనే గాక, నవల, నాటిక, కథానికాది వివిధ సాహిత్య ప్రక్రియలలో, నాకాశవాణి మున్నగుఁ బ్రభుత్వ శాఖలలో, నీ నూత్నోత్సాహము వ్యావహారిక వచన రచనా రూపమునఁ బరవళ్ళు దొక్కుచున్నది.

అనఁగాఁ బ్రామాణికమైన వచనము నీరసించినదనిగాదు. కొన్నికొన్ని పత్రికలేగాక కొంచఱు కొందఱు కథావాఙ్మయ నిర్మాతలు గూడ దీని నారాధించు చున్నారు. రెండు పద్ధతులును సమప్రాధాన్యముతోఁ గొనసాగుచునే యున్నవి.

ఇంత పఱకుఁ బెక్కు మంది రచయితలు ప్రామాణికమైన గద్యను, వ్యవహారికమైన వచనమును గూడ నెవరి ధ్యేయములను బట్టి వారు యథోచితముగ నవలంబించు చున్నారు. ఆయా రచనా ప్రక్రియల కవి యౌచితీ పరిపోషకములై సమాన ప్రతిపత్తితో సాగుచున్నవి. వేలాది నాటకములు, నవలలు, కథా సంకలనములును, పత్రికలు, నాకాశవాణి మున్నగునవియు, నీ గద్యవచన స్వరూపముల రెంటిని నేఁడు యథోచితముగ నాదరించుటఁ జూచు చున్నాము. ఈ ప్రామాణిక వ్యవహారిక గద్యవచనముల నడుమ నిట్టి త్రొక్కిళ్ళు సర్వభాషల యందును, సమస్త దేశములయందు నున్నవి.

భావి యుగము

కావున నీ వివాదములు నేఁడు తేలునవి కావు. మనము వీనితో పని పెట్టుకొనను గూడదు. ఇవి క్రమక్రమముగ క్షీణించు విధాన మొకటి యున్నది. దాని వలన మన భాషకును పండిత పామరులకును గూడ మహోపకారము జరుగును. ఈ గ్రాంథికమైన గద్యకును, వ్యావహారికమైన వచనమునకును- సాధ్యమైనంత సాన్నిహిత్యమును సమకూర్చుటయే యా విధానము. అనఁగా, వాడుక భాషకు దగ్గఱగనుండు ప్రామాణిక భాషను వచన గ్రంథముల

లోనైన నుపయోగించుట. ఇరు పక్షముల వారు నీ యుత్తమ మార్గము నవలంబింపవలెను.

కొంతకొంత కాలమునకివి రెండును మఱల దూర దూర మగుట భాషా తత్త్వాభిజ్ఞులకు విదితమే ! మఱల నాయా సంఘ పురుషులేయే సవరణలనుజేసియైన,నీరెంటికిని సామీప్యమును సాధింప వలెను. అప్పుడవి రెండును సారూప్యముల వలె గోచరింపఁగలవు ప్రామాణిక గద్యము, వ్యావహారిక వచనమునకు దగ్గఱ యైనపుడే, యట్లు గోచరించుట యనునది, సిద్ధించును. నోటి మాటకుఁ జేతి వ్రాత యక్షర రూప ప్రతిబింబమని మనము ప్రారంభమున నిర్వచించిన నిర్వచనమున కిది సార్థక్యమును గూర్చుట యన్నమాట. ఈ మధ్యమ మార్గము శుభోదర్కము.

వరకృప భృత్యులందు నిజవర్గము నందనుకూల వృత్తిగా
పురుషులయందు శాఠ్యము సుబుద్ధుల యందనురక్తి దాల్మి స
ద్గురువుల యందు గౌరవము కోవిదులందు నయంబు రాజులం
దరిజనులందు శౌర్యము మృగాక్షుల యందు బ్రగల్భ భావమీ
వరుస గళా ప్రవీణులగు వారల యందు వశించు లోకముల్.

* * *

స్వల్పాపి దీపకణికా బహుళం నాశయేత్తమః
స్వల్పోపి బోధావ్య జ్ఞానం బహుళం నాశయేత్తథా

(దీపం యెంత చిన్నదైనా అంధకారాన్ని పోగొట్టినట్లే గురుబోధ యెంత స్వల్పమైనా అజ్ఞానాన్ని పారదోలుతుంది)

జిల్లాల వార్తలు

ఆదిలాబాదు

ప్రజల విరాళంతో గ్రంథాలయం:- చిన్నూరు పంచాయతీ సమితి బ్లాకు కొత్తపల్లి గ్రామంలో యిటీవల ప్రజల విరాళంతో ఒక లైబ్రరీ హాలు నిర్మించ బడింది. ఈ గ్రామంలో రెండు వేల మంది ప్రజలు ఉన్నారు.

లోకసహాయక సేనా శిబిరం :- 1960 ఏప్రిల్ మొదటి వారంలో నిర్మల్‌లో లోక సహాయక సేనా శిబిరం నడిచింది. తెలంగాణాలో నడిచిన యీ రకం శిబిరాలలో యిది 21 వ ది.

పెంట యెరువు తయారీలో ప్రథమ బహుమతి:- 1959 లో పెంట యెరువు తయారీలో ఉత్తమ కృషి చేసిన బ్లాకుకి కేటాయించబడిన నూరు రూపాయల ప్రథమ బహుమతి ఆదిలాబాదు పంచాయతీ సమితికి లభించినట్లు ప్రకటించబడింది. ఈ రొఖ్ఖం బహుమతిని వ్యవసాయ శాఖ యిచ్చింది.

పోచెర గ్రామానికి విద్యుచ్ఛక్తి :- ఆదిలాబాదు బ్లాకు పోచెర గ్రామానికి 1960 మార్చి ఆఖరు వారంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడింది

ధర్మశాల :- 1960 మార్చి రెండవ పక్షంలో మంచిర్యాలలో ఒక ధర్మశాల ప్రారంభించబడింది. ఇది 40 వేల రూపాయల ఖర్చుతో నిర్మించబడింది. ఈ సొమ్మునంతనూ చిన్నూరు తాలూకాకు చెందిన శ్రీ రాజారాం విరాళంగా యిచ్చారు.

స్థానికాభి వృద్ధి పనులు :- ఆదిలాబాదు జిల్లా పరిషత్తు తోషం గ్రామంలో పంచాయతీ ఘర్ నిర్మాణానికి వెయ్యి రూపాయలను, పాఠశాలా భవనాల నిర్మాణానికి 8,775 రూ. లను మంజూరు చేసింది (23-3-60న) ఈ పరిషత్తు లక్ష 39 వేలు ఖర్చు కాగల స్థానికాభివృద్ధి పనులను కూడా ఆమోదించింది.

గ్రామ సహాయకుల శిక్షణ :- ముథోల్ పంచాయతీ సమితి అధ్యక్షుడు మార్చి 24న దెహగాన్‌లో గ్రామ సహాయకుల శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు.

కమ్యూనిటీ హాలు :- ముథోల్ పంచాయతీ సమితిలోని పల్సి గ్రామం హరిజనులు ఒక కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని చేపట్టారు. ఇందుకు 2వేల 500 వందల రూపాయలు మంజూరు చేయబడినవి.

అనంతపురం

ఒక రోజులో 3,400 రూ. లు :- గోరంట్ల బ్లాకులో 1960 మార్చి 31న జాతీయ పొదుపు విషయంలో జరిగిన గట్టి కృషి ఫలితంగా ఒకే ఒక రోజున 3 వేల 4 వందల రూపాయలు వసూలయినవి

చిత్తూరు

వెలంజేరి మేలా :- పల్లిపట్టు పంచాయతీ సమితి అధ్వర్యాన. 1960 మార్చి 15, 16, 17 తేదీలలో వెలంజేరి గ్రామంలో ఏటా జరిగే మేలా, వస్తు ప్రదర్శనలు జరుపబడినవి.

గుంటూరు

ఈక్విలైజేషన్ ఫండ్ :- ఈక్విలైజేషన్ ఫండ్‌కి ప్రభుత్వం లక్ష 58 వేల రూపాయలను మంజూరు చేసింది. ఇది కొత్త బావుల నిర్మాణానికి పాతవాటి మరమ్మతుకి, కొత్త చెరువుల నిర్మాణానికి వినియోగించబడుతుంది.

ప్రసూతి, శిశు రక్షణ కేంద్రం :- శాసన సభ్యులు శ్రీ పుతుంబాక శ్రీరాములు 23-3-60 న ఏమాని పంచాయతీ సమితి బ్లాకు వల్లభపురంలోని ప్రసూతి, శిశు సంరక్షక కేంద్రాన్ని ప్రారంభించారు.

గీత నృత్య గోష్ఠి :- 1960 మార్చి నెలలో జరిగిన గీత నృత్య గోష్ఠిలో గుంటూరులోని పట్టాభిపురం హైస్కూలు

విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. పిడుగు రాళ్ల లోని జిల్లా పరిషత్ హైస్కూలుకి ద్వితీయ బహుమతి లభించింది.

ఖమ్మం

ప్లానింగ్ స్టడీ సర్కిల్ :- ఖమ్మంలో ప్లానింగ్ స్టడీ సర్కిల్—జాతీయ పొదుపు సలహా సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. దీని అధ్యక్షులు శ్రీ ఆర్. భువన సుందర రెడ్డి. ఉపాధ్యక్షులు: శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ ఊటుకూరు రంగారావు గారలు. కార్యదర్శి: శ్రీ బి. రామచంద్ర రావు.

ప్రజల విరాళం పదివేలు :- పినపాకలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికై బూర్గంపాడు బ్లాకు ప్రజలు పదివేల రూపాయలు విరాళమిచ్చారు.

30 వేల మందికి టీకాలు :- బూర్గంపాడు బ్లాకులో కలరా నిరోధానికై యింతవరకు దాదాపు 30 వేల మందికి టీకాలు వేయబడినవి.

మహబూబునగరం

మూడు వందల క్రొత్త బావులు :- మహబూబునగరం జిల్లాలో జరిగే సంవత్సరం స్థానికాభివృద్ధి పనుల క్రింద 300 క్రొత్త బావులు నిర్మించబడతాయి.

గ్రామానికి విద్యుచ్ఛక్తి :- మహబూబునగరం తాలూకా కోటకద్ర గ్రామానికి 1960 ఏప్రిల్ నెలలో విద్యుచ్ఛక్తి సరఫరా ఆరంభమయింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం :- వీపన గుండ్లలో క్రొత్తగా నిర్మింపబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 14-4-60 న ప్రణాళికలు, సమాచార శాఖా మంత్రి ప్రారంభించారు.

తక్కావీలకు 73 వేలు :- మహబూబు నగరం జిల్లా పరిషత్తుయొక్క పన్ను విధింపు, పెట్టుబడులకు సంబంధించిన స్థాయి సంఘం ఎడ్లు, ఆయిల్ ఇంజన్లు వగైరా కొనుగోలుకి, బావుల మరమ్మతుకి తక్కావీ అప్పులు యివ్వటానికై 73వేల రూపాయలను మంజూరు చేసింది. (1960 ఏప్రిల్ మొదటి వారంలో)

నల్గొండ

ముఖ్య సౌకర్యాలు :- నల్గొండ జిల్లా పరిషత్తుకి ఈక్వి లైజేషన్ ఫండు క్రింద ప్రభుత్వం 89 వేల రూపాయలను మంజూరు చేసినది. ఈ సొమ్ము ప్రజలకు ముఖ్య సౌకర్యాలనైనా సమకూర్చలేని గ్రామ పంచాయతీల సహాయానికై వినియోగించబడుతుంది. ఈ సొమ్ముతో పెక్కు గ్రామాలలో మంచి నీటి బావులను త్రవ్వాలని సంకల్పించబడింది.

చేతిపనుల శిక్షణా కేంద్రం :- నల్గొండలో ఒక గ్రామ చేతిపనుల శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయబడింది. ఇక్కడ వివిధ పంచాయతీ సమితుల నుంచి తీసుకొన్న చేతి పని వారికి వడ్రంగం, చర్మకార పరిశ్రమ, నేత మున్నగు పనులలో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇది ఆధునిక పద్ధతులలో తడవకు 60 మంది శిక్షణకు అవకాశం కల్పిస్తుంది.

నల్గొండలో :- ప్రణాళికా ప్రచార కార్యక్రమం క్రింద 1960 ఏప్రిల్ మొదటి వారంలో నల్గొండ బేసిక్ ట్రైనింగ్ స్కూలులో ఒక ఫిల్ము ప్రదర్శనోత్సవం ఏర్పాటు చేయబడినది. సమాజాభివృద్ధి, వ్యవసాయం, విద్యలకు మామూలు విషయాలకు సంబంధిన ఫిల్ములు చూపబడినవి.

శ్రమదానంతో పంటకాలువలు :- నల్గొండ బ్లాకులో 1960 ఏప్రిల్ ప్రారంభం నాటికి శ్రమదానంతో దాదాపు పది మైళ్ల నిడివిగల పంట కాలువలు—ఖర్చు 15 వేలు—త్రవ్వ బడినవి.

చిన్న మొత్తాల పొదుపు:- 1959-60 లో నల్గొండ జిల్లాలో చిన్న మొత్తాల పొదుపు వసూళ్ల క్రింద 15 లక్షల రూపాయలు సేకరించ బడినవి.

చిన్న మొత్తాల పొదుపు వసూళ్లను హెచ్చించటానికై 1960 మార్చి ఆఖరు వారంలో సూర్యాపేటలో ఒక సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ సంవత్సరంలో సూర్యాపేట తాలూకాలో వసూలయిన సొమ్ము లక్ష రూపాయలను మించింది.

చౌటుప్పల్ బ్లాకు మేలా :- చౌటుప్పల్ పంచాయతీ సమితి బ్లాకు మేలా గుండ్రంపల్లిలో ఏర్పాటు చేయబడింది. అది 1960 మార్చి 24లో ఆఖరయింది. అప్పుడు,

యీ మేళా సందర్భంలో ఏర్పాటయిన వివిధ పోటీలలో నెగ్గిన వారికి చిన్న పరిశ్రమలు, ఎక్సైజు శాఖా మంత్రి బహుమతులు పంచిపెట్టారు.

దాత :- నక్రేకల్ పంచాయతీ సమితి బ్లాకు మంగలపల్లి గ్రామ వాస్తవ్యుడు శ్రీ వి. వెంకటరావు మూడు వేల రూపాయల విలువగల భూమిని 40 హరిజన కుటుంబాలకు విరాళమిచ్చారు. ఇక్కడ గృహాలు నిర్మించ బడుతున్నవి.

అగ్ని మాపకదళ కేంద్రం :- 1960 ఏప్రిల్ మొదటి వారంలో సూర్యాపేటలో ఒక అగ్ని మాపకదళ కేంద్రం ప్రారంభించబడింది.

పాఠశాలా భవనం :- నారాయణపురం పంచాయతీ సమితి బ్లాకు గుజ్జలో 31-3-60 న ఒక పాఠశాలా భవనం తెరువ బడింది.

శ్రీకాకుళం

పొదుపు ఉద్యమం :- తీవ్ర చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం సందర్భంలో 26-3-60 న ఒక సాంస్కృతిక ప్రదర్శన జరిగింది.

విశాఖపట్నం

గ్రామాధికారుల సంఘం :- 1960 ఏప్రిల్ 4 న ఎలమంచిలిలో ఉప ముఖ్య మంత్రి గ్రామాధికారుల సంఘాన్ని ప్రారంభించారు. గ్రామాధికారులు పరిపాలనా వ్యవస్థకు పునాది వంటివారని మంత్రిగారు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

శిక్షణాశిబిరం :- ఉప ముఖ్యమంత్రి సమితి సభ్యులకై అనకాపల్లిలో 4-4-60 న శిక్షణా శిబిరాన్ని ప్రారంభిచారు. మొదటి జట్టులో 45 మందికి శిక్షణ యివ్వబడింది. రెండవ జట్టులో 43 మంది ఉన్నారు.

సహకార సంఘానికి కొత్త భవనాలు :- కోట ఉరట్లలో సుమారు 21 వేల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన సహకార సంఘం కొత్త భవనాలు 5-4-60 న తెరువబడినవి.

పాడి పరిశ్రమ కేంద్రం భవనాలు :- హనుమంతవాకలో ప్రభుత్వ పాడి పరిశ్రమ కేంద్రం కొత్త భవనాలకు 18-3-60 న మత్స్య సంపద, పశుపోషణ శాఖా మంత్రి శంఖు స్థాపన చేశారు.

వరంగల్లు

ప్రాంతీయ వైద్య కళాశాల :- 16-3-60 న ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు వరంగల్లు వైద్య కళాశాలను దర్శించారు.

పశ్చిమ గోదావరి

చిన్న మొత్తాల పొదుపు :- 21-3-60 న కలక్టరు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సాంస్కృతిక (బెనిఫిట్) ప్రదర్శనల కమిటీ ఒకటి ఏర్పాటు చేయబడింది. బెనిఫిట్ ప్రదర్శన ద్వారా 5 లక్షల రూపాయలను సేకరించాలని ఆ సమావేశంలో నిర్ణయించ బడింది.

నోరుంటే తల కాస్తుంది.

— తెలుగు సామెత.

పాఠకుల లేఖలు

సలహాలు

విద్యార్థులకు, యువకులకు ప్రత్యేక శీర్షిక లేని లోటు కనిపిస్తున్నది. సాధ్యమైనంత త్వరలో ఈ లోటును పూర్తి చేసెదరని, విద్యార్థులకు ప్రజాశికా దృష్టి నలవర్చెదరని ఆశిస్తున్నాను.

వై. ఎస్. నరసింహారావు,
రాజమహేంద్రవరం.

[విద్యార్థుల రచనలు గూడా అప్పుడప్పుడు వేస్తూనే వున్నాం. ప్రత్యేక శీర్షిక విషయం యోచించాలి—సం]

ఫొటోలు

మీ పత్రికలో పిల్లల శీర్షిక, వనితావాణి శీర్షికకూడా వుండిన బాగుండునేమో। రాష్ట్రమందలి అభివృద్ధి కార్యక్రమాల ఫొటోలు ప్రచురించవలయునని,చక్కని ప్రకృతి దృశ్యముల ఫొటోలకు ప్రాధాన్యమీయవలయునని మా మనవి.

కా. శశి—స్నేహితురాండ్రు,
మద్దికెర (కర్నూలు జిల్లా)

[ఫొటోలు యిలాంటివే వేయాలని ఆశయం. కాని సంఖ్య చాలా మితంగా ఉంటుంది—సం.]

ప్రశ్నావళి

ఈ పత్రికలోని ప్రశ్నావళిని అభివృద్ధిపరచి సామెతలను పద్యములను తగ్గిస్తే పత్రిక స్వరూపంలోను విషయాలలోను అద్భుతంగా ఉంటుందని పాఠకుల కోరిక.

కె. ఆర్. లింగం,
మీరాఖాన్‌పేట.

విజ్ఞప్తులు

'ప్రజల విజ్ఞప్తులు' అను నూతన శీర్షిక నొకదానిని వెలువరించినచో దాని ద్వారా ప్రజలు వివిధ అధికార్లకు తమ విజ్ఞాపనలు అందజేసుకొని, కార్యములు సక్రమముగా నిర్వహించుటకు గాను అధికార్ల దృష్టికి తెచ్చుటకు అవకాశ ముండునని నా ఉద్దేశము.

మునగవలస రంగారావు పట్నాయక్
వేణమ్మపేట (శ్రీకాకుళం జిల్లా)

[విజ్ఞప్తులుపంపితే తగిన అధికార్లకు వెంటనే పంప బడతవి. వాటిని ప్రకటించటంలో ప్రయోజనం లేదు-సం.]

దిన పత్రిక?!

ఇంత చవకగా, ఇంత అమూల్యమైన అంశాలతో ప్రతి నెల వెలువడే ఆంధ్ర ప్రదేశ్ పత్రిక, ఇక ముందు మాస పత్రిక రూపంలోనే కాకుండా, దిన పత్రికగా స్థాపించి ప్రభుత్వము వారు చేయుచున్న అభివృద్ధి కార్యక్రమములను ఏరోజు కారోజు ముక్కోటి ఆంధ్ర ప్రజానీకానికే కాకుండా భారతదేశములోని 40 కోట్ల ప్రజానీకమునకు అందించిన ఈ నూతన విధానమునకు పాఠకలోకము హృదయపూర్వకముగా స్వాగతమివ్వగలదని ఆశించుచున్నాము.

హరి సత్యనారాయణ
యెఱ్ఱుపాలెం (మధిర తాలూకా)

[దిన పత్రికల స్థాపని పూర్తిగా ప్రైవేటు రంగముదే నందీ—సం.]

నిదర్శనము

"తెలుగు సాహిత్యమునందలి గొప్పతనము చాటుటకీ పత్రిక ఒక నిదర్శనము."

మైసూరు కుసుమాంబ,
తాడేపల్లిగూడెం.

రచయితలు

జి. జాషువ—విఖ్యాత కవి; మద్రాసు ఆకాశవాణి కేంద్రంలో ప్రొడ్యూసర్.

సి. నారాయణరెడ్డి—విఖ్యాత కవి; హైదరాబాదులోని సైజాంకాలేజిలో తెలుగు లెక్చరర్‌గా ఉన్నారు.

దాశరథి—విఖ్యాత కవి; ఆకాశవాణి, హైదరాబాదు కేంద్రంలో ఉద్యోగం.

బుచ్చిబాబు—విఖ్యాత నవలా రచయిత; హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో పని.

అడపా రామకృష్ణారావు—ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్లోపన్యాసకులు.

డాక్టరు బి. రామరాజు—ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు రీడరుగా ఉన్నారు.

శ్రీవాత్సవ—ఆకాశవాణి, విజయవాడ.

వ్యాస శ్రీమతి—(పి. వి. వి. సత్యవతి, ఆలమూరు, తూర్పు గోదావరి జిల్లా).

ముని మాణిక్యం నరసింహారావు—మొన్ననే షష్ఠి పూర్తి జరుపుకున్నారు. ఆకాశవాణి, హైదరాబాదు కేంద్రంలో పని.

డాక్టరు దివాకర్ల వేంకటావధాని — ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు రీడరుగా పని చేస్తున్నారు.

త్రిపురనేని గోపీచంద్—విఖ్యాత కథా రచయిత; ఆకాశవాణి, హైదరాబాదు కేంద్రంలో ప్రొడ్యూసర్.

ప్రణవశ్రీ—ఆంధ్ర సాహితీ ప్రచారసభ, 24 పరగణాల జిల్లా, పశ్చిమ బెంగాల్.

సంపత్కుమార—రామన్నపేట, వరంగల్ జిల్లా.

వై. శివరామకృష్ణ — సింగుపాలెం, రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లా.

విశ్వనాథ కవి—ఆంధ్ర సాహితీ ప్రచార సభ, 24-పరగణాల జిల్లా, పశ్చిమ బెంగాల్.

బోయిభీమన్న—నవ్య సాహితీ సమితి అధ్యక్షులు, హైదరాబాదు.

పోతుకూచి సాంబశివరావు—నవ్య సాహితీ సమితి కార్యదర్శి, హైదరాబాదు.

బొడ్డుపాటి కుటుంబరాయశర్మ—రిసర్చి స్కాలర్, హైదరాబాదు.

జంధ్యాల వేంకటేశ్వర శాస్త్రి—కోటికేసవరం, రాజమహేంద్రవరం తాలూకా.

చామర్తి కనకయ్య—తెలుగు శాఖ, గవర్న్మెంటు ఆర్ట్సు కాలేజి, రాజమహేంద్రవరం.

పెరటి చెట్టు మందుకు రాదు.

* * *

గడప దాటి కాశీ యెంత దూరమన్నాడు.

— తెలుగు సామెతలు.

"ఆంధ్ర ప్రదేశ్" ప్రకటన రేట్లు

'ఆంధ్రప్రదేశ్' పత్రికలో ఈ దిగువ రేట్లప్రకారం ప్రకటనలు స్వీకరించబడగలవు.

వివరాలు	మూడు భాషల పత్రికలకు			ఒక భాష పత్రికకు		
	పూర్తి పేజీ రూ	సగం పేజీ రూ	పావు పేజీ రూ	పూర్తి పేజీ రూ	సగం పేజీ రూ	పావు పేజీ రూ
లోపలి పేజీ	200	125	75	100	55	30
వెనుకవైపు కవరు పేజీ	350	—	—	150	—	—
2, 3 కవరు పేజీలు	250	—	—	125	—	—

ఒక సంవత్సరం కొరకు స్థలమును కంట్రాక్టు తీసుకొన్నవారికి 20 శాతి రిబేటు ఇవ్వబడుతుంది.

షరతులు

1. సాంకేతిక వివరాలు: $10\frac{3}{4} \times 8\frac{1}{2}$" డెమ్మీ.
2. ముందరి టైటిల్ పేజీపై ప్రకటనలు వేయబడవు.
3. పావు పేజీకంటే తక్కువ ప్రకటనలు స్వీకరించబడవు.
4. ప్రకటించవలసిన విషయము, అది వేయబడవలసిన స్థలము మొదలగు వివరాలూ, దానికయే మొత్తమూ ప్రతినెల 8 వ తేదీలోపుగా ఈ కార్యాలయానికి చేరినట్లయితే, ఆ ప్రకటన మరుసటి నెల పత్రికలో ప్రచురింపబడుతుంది. ప్రకటనకయ్యే మొత్తమును మనియార్డరు ద్వారాగాని, లేక క్రాస్‌చేయబడని డిమాండు డ్రాఫ్ట్‌ద్వారాగాని పంపవలెను. డిమాండుడ్రాఫ్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధముల శాఖ డైరెక్టర్, హైద్రాబాదు-దక్కన్ పేరిట వ్రాయబడవలెను.
5. ప్రకటన నిమిత్తమై పంపబడు బ్లాకుల విషయంలో తగు జాగ్రత్త వహింపబడుతుంది. అయితే మిషను మీద బ్లాకులు గనుక పగిలిపోయినట్లయితే అందుకు ఈ శాఖ బాధ్యతవహించదు.
6. ప్రకటన ఎంతస్థలంలో ఏవైనం ప్రకారం వేయవలసిందీ, ఒక భాష పత్రికలో వేయవలెనా, లేక మూడు భాషల పత్రికలలో వేయవలెనా అనే వివరాలను స్పష్టంగా తెలియపరచాలి. ఉత్తర ప్రత్యుత్తరాలను, పైకమును ఈ దిగువ చిరునామాకు పంపవలెను.

డైరెక్టర్,
సమాచార, పౌరసంబంధముల శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
హైద్రాబాదు దక్కన్—1.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

వైశాల్యం	....	1,06,041 చదరపు మైళ్ళు
జనసంఖ్య	....	3,12,60,133
పురుషులు	....	1,57,42,912
స్త్రీలు	....	1,55,17,221
సగటు వర్షపాతం	....	35.65 "
అరణ్య ప్రదేశం	....	1,40,26,000 ఎకరాలు
జిల్లాలు	....	20
తాలూకాలు	....	183
రెవిన్యూ సర్కిళ్ళు	....	1,000
పట్టణాలు	....	293
గ్రామాలు	....	26,450
పంటలక్రింది ప్రదేశం	....	2,93,81,000 ఎకరాలు
కౌళ్ళ సంఖ్య	....	42,42,655
1958-59 లో నీటి పారుదలను పొందిన ప్రదేశం	...	68 లక్షల ఎకరాలు
1958-59 లో వుత్పత్తి అయిన ఆహారధాన్యాలు	...	61.56 లక్షల టన్నులు
పాల వుత్పత్తి	....	15.5 లక్షల గాలన్లు
రైలు మార్గాలు	....	2,902 మైళ్ళు
జాతీయ రహదార్లు	....	1,409 „
రాష్ట్ర రహదార్లు	....	2,072 „
జిల్లా పెద్ద రోడ్లు	....	2,527 „
జిల్లా ఇతర రోడ్లు	....	3,458 „
పాఠశాలలు	....	28,000
కళాశాలలు	....	64
వృత్తి విద్యా కళాశాలలు	....	31
ద్వితీయ పంచ వర్ష ప్రణాళిక ప్రమాణం		రూ. 175.37 కోట్లు

1960—61 బడ్జెటు:

ఆదాయం	....	రూ. 82.18 కోట్లు
వ్యయం	....	„ 81.98 „
పెట్టుబడి ఖర్చు	...	„ 32.44 „

